


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 53, పేజీలు : 12 వెల : 6.50


సంక్షేమం, సామాజిక న్యాయం, సాధికారత - జగనన్న ప్రభుత్వంలో మహిళలే మహారాణులు..
మాతృమూర్తులకు బిడ్డగా, ఆడపడుచులకు అన్నగా.. వేసే ప్రతి అడుగులోను, చేసే ప్రతి ఆలోచనలోనూ మహిళా పక్షపాతమే..

## వరుసగా మూడవ ఏడాది..






ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
**శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి**

గత ప్రభుత్వం రుణాలు కట్టొద్దు పొదుపు సంఘాల తరపున మేమే చెల్లిస్తామని 2014లో హామీ ఇచ్చి ఎగ్గొట్టిన కారణంగా..

.. రాష్ట్రవ్యాప్తంగా చితికిపోయిన దాదాపు 7.98 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని సుమారు 78.94 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఊరటనిస్తూ.. 4 వాయిదాల్లో అదే అక్కచెల్లెమ్మలకు 2019 ఎన్నికల నాటికి SLBC తుది జాబితా ప్రకారం ఉన్న రూ. 25,571 కోట్ల రుణాన్ని తామే చెల్లిస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, ఇప్పటికే 2 విడతల్లో రూ. 12,758 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించిన జగనన్న ప్రభుత్వం..

నేడు అందిస్తున్న రూ. 6,419.89 కోట్లతో కలిపి “ వైఎస్సార్ ఆసరా” క్రింద ఇప్పటివరకు మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 19,178 కోట్లు

**ఇప్పుడు మూడవ విడతగా రూ. 6,419.89 కోట్ల ఆర్థిక సాయాన్ని నేటి నుండి ఏప్రిల్ 5 వరకు 10 రోజుల పాటు పండగ వాతావరణంలో 7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి ఏలూరు జిల్లా దెందులూరులో నేడు శ్రీకారం చుట్టనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..**

గత ప్రభుత్వం ఒక వైపు రుణాలు మాఫీ చేస్తామని చేయకపోగా, అక్టోబర్ 2016 నుండి సున్నా వడ్డీ పథకాన్ని సైతం ఎగ్గొట్టి రద్దు చేయడంతో అప్పులు తడిసి మోపెడయ్యాయి. సుమారు రూ. 3,036 కోట్ల వడ్డీని అక్కచెల్లెమ్మలే బ్యాంకులకు అపరాధ వడ్డీతో సహా చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడింది. తద్వారా “ఎ” గ్రేడ్ లో ఉన్న సంఘాలు కూడా “సి”, “డి” గ్రేడ్ ల్లోకి పడిపోయాయి.. NPAలు 18.36 శాతానికి చేరాయి..

జగనన్న ప్రభుత్వంలో “వైఎస్సార్ ఆసరా”, “వైఎస్సార్ సున్నావడ్డీ”ల ద్వారా లబ్ధి పొందిన అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాలు తిరిగి క్రియాశీలకంగా మారడంతో నిరర్థక ఆస్తులు (NPA) కూడా అప్పట్లో ఉన్న18.36 శాతం నుండి 0.45 శాతానికి తగ్గాయి.. 99.55 శాతం రికవరీతో అక్కచెల్లెమ్మల ముఖాల్లో మళ్లీ చిరునవ్వులు విరబూసాయి..




## అమ్మ కడుపులోని బిడ్డ నుండి...
## ఆప్యాయంగా ఆశీర్వదించే అవ్వల వరకు..
## అక్కచెల్లెమ్మలకు అన్ని దశల్లోనూ
## అండగా నిలచి ఆదుకొంటున్న జగనన్న ప్రభుత్వం..

- గర్భవతులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కొరకు "వైఎస్సార్ సంపూర్ణ పోషణ" ద్వారా సంపూర్ణ పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం పంపిణీ..
- మనబడి "నాడు - నేడు" ద్వారా కౌమార బాలికల ఆత్మగౌరవం నిలబెట్టేలా పాఠశాలల్లో ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు రూపురేఖలు మారిన ప్రభుత్వ బడులు..
- "స్వేచ్ఛ" పథకం ద్వారా కిశోర బాలికలకు ఉచితంగా శానిటరీ నాప్ కిన్స్ పంపిణీ..
- మహిళల భద్రత కోసం దిశయాప్, దిశ పోలీస్ స్టేషన్‌లు, గ్రామ/వార్డు సచివాలయాలలో మహిళా పోలీసులు..
- పేద తల్లిదండ్రులు తమ పిల్లలను కనీసం 10వ తరగతి వరకు చదివించి, వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించేలా ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల ఆడపిల్లలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు", ముస్లిం మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు "వైఎస్సార్ షాదీ తోఫా" ద్వారా ఆర్థిక సాయం..
- అక్కచెల్లెమ్మలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా అక్కచెల్లెమ్మల పేరు మీదే ఇళ్లపట్టాలు, ఇళ్ల రిజిస్ట్రేషన్లు.. ఇప్పటికే 30.76 లక్షల ఇళ్ల స్థలాల పంపిణీ. 22 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం.. తద్వారా ప్రతి అక్కచెల్లెమ్మకు రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు లబ్ధి..
- 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు పిల్లలను బడికి పంపే పేద తల్లులకు " జగనన్న అమ్మఒడి " ద్వారా ఏటా రూ.15,000 ఆర్థిక సాయం..
- ఆర్థికాభివృద్ధి, సాధికారతే లక్ష్యంగా " వైఎస్సార్ ఆసరా".. గత ప్రభుత్వం మాఫీ చేస్తానని ఎగ్గొట్టిన దాదాపు రూ. 25 వేల కోట్ల రుణ బకాయిలను నాలుగు వాయిదాల్లో చెల్లిస్తూ పొదుపు సంఘాల్లోని అక్కచెల్లెమ్మలను అప్పుల ఊబి నుండి బయటకు తీసుకొచ్చి, తమ కాళ్ల మీద తాము నిలబడేలా చేయూత అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..
- అక్కచెల్లెమ్మల రుణాలపై వడ్డీ భారాన్ని జగనన్న ప్రభుత్వమే భరిస్తూ "వైఎస్సార్ సున్నావడ్డీ " పథకం..
- 45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద అక్కచెల్లెమ్మలకు ఏటా రూ.18,750 చొప్పున నాలుగేళ్ళలో అదే అక్కచెల్లెమ్మలకు రూ. 75,000 అందిస్తూ వారికి జీవనోపాధి అవకాశాలు కూడా కల్పించి వారి కాళ్ళపై వారు నిలబడేలా "వైఎస్సార్ చేయూత" ద్వారా తోడ్పాటు..
- 45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల్లోని పేద అక్కచెల్లెమ్మలకు 5 ఏళ్ళపాటు ఏటా రూ.15,000 చొప్పున రూ. 75,000 ఆర్థిక సాయం అందించే "వైఎస్సార్ కాపు నేస్తం"..
- "వైఎస్సార్ ఈబీసీ నేస్తం" ద్వారా 45 నుండి 60 ఏళ్లలోపు ఉన్న రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమ లతో పాటు ఇతర ఓసీ వర్గాలకు చెందిన పేద అక్కచెల్లెమ్మలకు (ఈబీసీ) 3 ఏళ్లపాటు ఏటా రూ. 15,000 చొప్పున రూ. 45,000 అందజేత..
- వితంతువులు, ఒంటరి మహిళలు, 60 ఏళ్లు పైబడిన అవ్వలకు "వైఎస్సార్ పెన్షన్ కానుక" అందిస్తున్నాం.. దేశంలో ఎక్కడా లేని విధంగా తోడుగా నిలబడుతూ..
- ఇవి కాక జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన ఆర్థిక సాయం తల్లుల ఖాతాల్లో జమ చేయడం ద్వారా వారి బిడ్డల ఉజ్వల భవితకు భరోసా కల్పిస్తున్న జగనన్న ప్రభుత్వం..
- బెల్టు షాపుల రద్దు ద్వారా అక్కచెల్లెమ్మల కుటుంబాల్లో సుఖశాంతులు..

**ఇది జగనన్న ప్రభుత్వం.. మహిళా పక్షపాత ప్రభుత్వం...**

అక్కచెల్లెమ్మలు వారి కాళ్ళ మీద వారు నిలబడేటట్టుగా చేసి, వారి జీవనోపాధి మెరుగుపడేలా.. అమూల్, హిందూస్తాన్ యూనిలివర్, ఐ.టి.సి., పి & జి, అల్లానా, అజియో రిలయన్స్, గ్రామీణ వికాస కేంద్రం, టేనేజర్, కాల్‌గుడి, జియాన్, నినె, ఇర్మా, ఆయేకార్ట్, మహేంద్ర & ఖేతి వంటి వ్యాపార దిగ్గజాలతో, బ్యాంకులతో ఒప్పందాలు చేసుకొని వారికి చక్కటి వ్యాపార మార్గాలు చూపించడంతో పాటు ఆసరా, చేయూత, సున్నా వడ్డీ వంటి పథకాలతో సుస్థిరమైన ఆర్థికాభివృద్ధికి బాటలు వేసిన జగనన్న ప్రభుత్వం..

కార్పొరేట్ సంస్థలు, బ్యాంకులతో అనుసంధానం చేసి జగనన్న ప్రభుత్వం అందించిన సహకారంతో ఇప్పటి వరకు 9,86,616 మంది అక్కచెల్లెమ్మలు కిరాణా దుకాణాలు, ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకల పెంపకం, వస్త్ర వ్యాపారం తదితర వ్యాపారాలు చేపట్టి నెలకు రూ. 7,000 నుండి రూ.10,000ల వరకు అదనపు ఆదాయం పొందుతున్నారు..
అమూల్ తో ఒప్పందం కారణంగా మార్కెట్‌లో పోటీ పెరిగి లీటర్ పాలపై రూ. 5 నుండి రూ.15 వరకు అదనపు ఆదాయం...

## అక్కచెల్లెమ్మలకు ఉద్యోగ, రాజకీయ సాధికారత

- వాలంటీర్ ఉద్యోగాలు 2.65 లక్షల మందికి ఇస్తే వీరిలో 1.33 లక్షల మంది మహిళలే.. 1.34 లక్షల గ్రామ/వార్డు సచివాలయాల ఉద్యోగాల్లో సైతం 51 శాతం మహిళలకే..
- రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులు, కాంట్రాక్టుల్లో ఏకంగా చట్టం చేసి మరీ 50 శాతం మహిళలకే కేటాయింపు.. నామినేటెడ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్లు గా 51 శాతం మహిళలకే.. డైరెక్టర్, మార్కెట్ యార్డు కమిటీ చైర్‌పర్సన్, రాజకీయ నియామకాల్లో 50% పైగా పదవులు అక్కచెల్లెమ్మలకే..
- శాసన మండలిలో తొలిసారిగా డిప్యూటీ చైర్‌పర్సన్‌గా మహిళకు అవకాశం.. కేబినెట్ లో ఉప ముఖ్యమంత్రిగా, హోం మంత్రిగా ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన మహిళలకు అవకాశం..
- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, వార్డు మెంబర్, మున్సిపల్ చైర్‌పర్సన్, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ పదవుల్లో 50-60% పైగా మహిళలకే..

### వివిధ పథకాల ద్వారా అక్కచెల్లెమ్మలకు గత 45 నెలల్లో మన జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి...

| పథకం పేరు | మహిళా లబ్ధిదారులు | లబ్ధి మొత్తం (రూ. కోట్లలో) |
|---|---|---|
| **DBT (Direct Benefit Transfer)** | | |
| జగనన్న అమ్మ ఒడి | 44,48,865 | 19,674.34 |
| వైఎస్సార్ కాపు నేస్తం | 3,56,143 | 1,518.03 |
| వైఎస్సార్ చేయూత | 26,39,703 | 14,129.12 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ (SHG) | 1,02,16,410 | 3,615.28 |
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 33,689 | 225.95 |
| వైఎస్సార్ ఆసరా | 78,94,169 | 19,178.17 |
| వైఎస్సార్ పెన్షన్ కానుక | 41,77,406 | 40,094.15 |
| వైఎస్సార్ రైతు భరోసా | 22,00,177 | 11,366.08 |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 6,68,348 | 1,030.80 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు | 7,38,760 | 183.46 |
| రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 5,55,500 | 477.95 |
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 2,398 | 8.45 |
| జగనన్న వసతి దీవెన | 22,57,094 | 3,363.05 |
| జగనన్న విద్యా దీవెన | 26,98,728 | 9,947.84 |
| వైఎస్సార్ వాహన మిత్ర | 30,736 | 87.97 |
| వైఎస్సార్ లా నేస్తం | 1,529 | 12.74 |
| MSME | 14,174 | 1,272.72 |
| అర్చకులు/ఇమామ్‌లు/మౌజమ్‌లు/పాస్టర్లు | 3,865 | 1.89 |
| జగనన్న చేదోడు (రజకులు, టైలర్లు, నాయీ బ్రాహ్మణులు) | 1,84,665 | 390.37 |
| వైఎస్సార్ బీమా | 68,172 | 1,026.66 |
| వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 9,23,331 | 503.33 |
| వైఎస్సార్ EBC నేస్తం | 3,93,537 | 595.86 |
| వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 10,41,191 | 3,361.30 |
| నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు | 21,31,564 | 9,151.79 |
| వైఎస్సార్ కళ్యాణమస్తు/షాదీ తోఫా | 4,536 | 38.18 |
| **DBT మొత్తం** | **4,36,84,690** | **1,41,255.48** |
| **Non - DBT** | | |
| జగనన్న తోడు | 11,79,137 | 1,902.09 |
| జగనన్న గోరు ముద్ద | 21,63,391 | 1,795.00 |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ | 17,67,200 | 2,992.08 |
| వైఎస్సార్ - జగనన్న ఇళ్ల పట్టాలు | 30,76,018 | 75,670.05 |
| 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు | 3,48,554 | 460.85 |
| జగనన్న విద్యా కానుక | 25,12,423 | 1,255.21 |
| **Non - DBT మొత్తం** | **1,10,46,723** | **84,075.28** |
| **మొత్తం (DBT + Non - DBT)** | **5,47,31,413** | **2,25,330.76** |

అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు వివిధ పథకాల ద్వారా అక్కచెల్లెమ్మలకు మన జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి అక్షరాల రూ. **2,25,330.76** కోట్లు..

శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి | వైఎస్సార్ ఆసరా - పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు బాసట | శ్రీ. బూడి ముత్యాలనాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 25 మార్చి, 2023 నాడు ఉదయం 11 గంటలకు ఏలూరు జిల్లా, దెందులూరులో "వైఎస్సార్ ఆసరా" మూడవ విడత ఆర్థిక సాయాన్ని అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు.. అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



శుక్రవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముకు అభివాదం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు నామా నాగేశ్వరరావు తదితరులు

# అనర్హత వేటు

ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా పరిగణించబడతారు. ప్రజాప్రతినిధులు దోషులుగా తేలినవెంటనే అనర్హులుగా పరిగణించాలని 2013లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుమేరకే లోక్‌సభ సచివాలయం నోటిఫికేషన్ జారీచేసినట్లు తెలుస్తోంది. కేరళలోని వాయనాడ్ పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి ఎన్నికైన రాహుల్‌గాంధీ ఆర్టికల్ 102(1)(4)లోని నిబంధనలక్రకారం దోషిగా తేలిన తేదీనుంచి అనర్హుడైనట్లు లోక్‌సభ ప్రకటించింది. అయితే లోక్‌సభ సచివాలయానికి అధికారాలు లేవని, ఒక ఎంపిపై అనర్హత వేటు రాష్ట్రపతి ఎన్నికల కమిషన్‌తో సంప్రదించిన తర్వాతనే వేయాల్సి ఉంటుందని పార్టీ సీనియర్లు పేర్కొంటున్నారు. లోక్‌సభ సెక్రెటరియేట్ నోటిఫికేషన్‌పై కాంగ్రెస్ పార్టీ ట్వీట్‌చేసింది. రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. ఆయన మీకోసం, ఈ దేశం కోసం వీధులనుంచి పార్లమెంట్‌వరకూ నిరంతరపోరాటంచేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు సాధ్యమైన ప్రతి ప్రయత్నంచేస్తున్నారని, ఎన్ని కుట్రలు జరిగినా సరే ఎట్టిపరిస్థితులోనూనుసరే ఈ పోరాటం కొనసాగిస్తూనే ఉంటారని, న్యాయపరంగా ముందుకువెళతారని, పోరాటంకొనసాగుతుందని ట్వీట్‌చేసింది. ఈ ట్వీట్‌కు జతచేసిన లోక్‌సభలో రాహుల్‌ప్రదర్శించిన మోడీతో అదానీ ఉన్న ఓ చిత్రాన్ని జతచేసింది. ఇదిలా ఉంటే శుక్రవారం ఉదయం పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన పార్టీ ఎంపీల సమావేశానికి రాహుల్ హాజరయ్యారు. ఆ తర్వాత లోక్‌సభ ప్రారంభం కాగానే ఆ సమావేశంలో పాల్గొన్నారు. అయితే అదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంపై జెపిసి దర్యాప్తుకోసం మళ్లీ విపక్షాలు పట్టు బట్టడం, ఆపై అధికారపక్ష సభ్యులు రాహుల్ లండన్‌లోచేసిన వ్యాఖ్యలపై క్షమాపణలుచెప్పాలని పట్టుబట్టిన క్రమంలో సభను స్పీకర్ వాయిదా వేసారు. దీంతో రాహుల్‌కూడా సభనుంచి నిష్క్రమించారు. తదనంతరం లోక్‌సభసచివాలయంనుంచి ఆయన్ను అనర్హుడిగాప్రకటిస్తూ నోటిఫికేషన్‌ను విడుదలచేసారు. రాహుల్‌పై అనర్హత వేటు నేపథ్యంలో దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. అత్యవసర సమావేశం నిర్వహించింది. వేటుపై అప్పీలుకు న్యాయకోవిదులతో సంప్రదింపులు జరుపుతోంది. పార్టీసీనియర్లతోపాటు అనేక ఇతర విపక్ష నేతలు సైతం అనర్హత వేటు అప్రజాస్వామికమని వ్యక్తంచేసారు.

## ఎలాంటి మూల్యం చెల్లించడానికైనా సిద్ధమే: రాహుల్

**న్యూఢిల్లీ, మార్చి 24:** పార్లమెంటు సభ్యుడిగా రాహుల్‌పై అనర్హత వేటు పడిన తర్వాత ఎఐసిసి మాజీ అధ్యక్షుడు స్పందిస్తూ ఎలాంటి పోరాటానికైనా తాను సిద్ధమేనని అన్నారు. భారత ప్రజల కోసమే తాను పోరాడుతున్నానని, ఇందుకు ఎలాంటి మూల్యం చెల్లించేందుకైనా తాను సిద్ధమే నని రాహుల్‌చేసిన ట్వీట్ వైరల్ అయింది. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కేరళలోనివాయనాడ్ స్థానాన్ని కూడా ఖాళీ అయినట్లు ప్రకటించింది. ఎన్నికల సంఘం ఇపుడు ఈస్థానం కోసం ప్రత్యేక ఎన్నికను నిర్వహించేందుకు సిద్ధం అవు తోంది. అంతే కాకుండా రాహుల్ నెలరోజులలోపు ఆయనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను కూడా ఖాళీచేయాల్సి ఉంటుంది. బిజెపి ఈ చర్య న్యాయబద్ధమైనదేనని ఒక స్వతంత్ర కోర్టు తీర్పు చెప్పిందని, ఒబిసి కులాలన్నింటినీ రాహుల్ కించపరిచారని బిజెపి వాదించింది. రాహుల్‌పై లోక్‌సభ వేటుపట్ల అన్ని విపక్ష పార్టీలు తీవ్రస్థాయిలో స్పందించాయి. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. ఇదంతా నియంతృత్వచర్యలకు నిదర్శనమని అన్నారు. అయితే రాహుల్‌గాంధీ టీమ్ దిగువకోర్టునిర్ణయాన్ని హైకోర్టులో సవాల్‌చేయనున్నది. అయితే రానున్న ఎనిమిదేళ్లపాటు రాహుల్ గాంధీ ఎన్నికల్లో పోటీచేయడానికి అర్హతను కోల్పోయారు.

# 77% పెరిగిన అంతర్గత రుణాలు

ఉన్నాయి. 2021-22 ఆర్థికసంవత్సరంలో రెవెన్యూ ఖర్చులు 4.25శాతం మేర పెరిగాయి. మొత్తంగా రూ.26,380కోట్లు ఖర్చు చేయని నిధులు మురిగిపోయాయి. నిధులు ఖర్చుపెట్టకుండా రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు తగ్గించి చూపేలా ప్రయత్నం జరిగింది. సామాజిక ఆర్థికాభివృద్ధి పథకాల కోసం రుణాలపై ఆధారపడకుండా అదనపు రెవెన్యూవనరుల కోసం ప్రయత్నించాలి. ఆస్తుల కల్పన-ఆర్థికాభివృద్ధి కోసం మూలధన వ్యయాన్ని గణనీయంగా పెంచాలి. ఆశించిన ప్రయోజనాలు పొందేందుకు నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయాలి. హామీలు ఇచ్చే ముందు సంస్థల రుణాల తీర్చే సామర్థ్యాన్ని లెక్కించాల్సి ఉంది. ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు లేకుండానే రూ.2812కోట్లు ఖర్చు చేసారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎఫ్ఎంఎస్ ద్వారా ఆర్థిక కోడ్‌కు విరుద్ధమైన లావాదేవీలు అనుమతించింది. ఆర్థిక సంఘం గ్రాంట్లను పంచాయతీల విద్యుత్తు బకాయిల పేరుతో రూ.1351 కోట్లు మినహాయించారు. స్థానిక సంస్థలకు చెందిన నిధుల్లో ఆర్థిక శాఖ కోత విధించటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉంది. జీపీఎఫ్ ఖాతాల నుంచి రూ.413 కోట్ల డీఏ బకాయిలను డెబిట్ చేసారు. ఖజానా నియంత్రణను ఉల్లంఘించి సీఎఫ్ఎంఎస్ బ్యాక్ ఎండ్ ద్వారా ప్రత్యేక బిల్లులు, సర్దుబాట్లు నిర్వహించాల్సి ఉంది. రాష్ట్రంలో 17 ప్రభుత్వరంగసంస్థలు, రూ.3,387 కోట్ల నష్టాన్ని చవి చూసాయి. ఏపీ డిస్కంలు గణనీయమైన నష్టాలను నమోదు చేసాయి. డిస్కమ్‌లకు, నీటి పారుదల ప్రాజెక్టులకు చెల్లించాల్సి బకాయిలు మరో రూ.17,804 కోట్లుగా ఉంది. వీటిని బడ్జెట్‌లో చూపక పోవడంతో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పనా నిధులపై శాసనసభ నియంత్రణ కోల్పోయేందుకు కారణమైంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఏపీ 18.47శాతం జీఎస్‌డీపీ వృద్ధి రేటు నమోదు చేసింది. 2021లో ఏపీ ఎఫ్ఆర్‌బీఎం చట్టాన్ని సవరించింది. తద్వారా ఆర్థిక రుణపరిమితి పెంచుకున్న ప్రయత్నం జరిగిందని కాగ్ రిపోర్టు పేర్కొంది. రూ.688 కోట్ల రెవెన్యూ వ్యయాన్ని మూలధన వ్యయమని తప్పుగా వర్గీకరించారు. నవరత్నాల్లో భాగంగా వైఎస్ఆర్ గృహావసతి పథకాన్ని మూలధన వ్యయంగా ప్రభుత్వం చూపింది. లబ్దిదారులకు ఇచ్చే ఇళ్ళ స్థలాలు ఇళ్ళను రెవెన్యూ వ్యయంగా చూపాల్సి ఉంది. బడ్జెట్‌లో చూపని అదనపు రుణాలు పరిమితం కంటే అధికంగా ఉన్నాయని తెలిపింది.

# వైఎస్సార్సీకి షాక్ ఇచ్చిన 'ఎమ్మెల్సీ'లు

కీలకపాత్ర పోషించారు. మొత్తం 97 వార్డుల్లో పర్యటించి , బహిరంగ వేదికల్లోనే ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకెఉని అనంతరం జివిఎంసి అధికారులను సమన్వయపరిచి కేవలం రోజుల వ్యవధిలోనే సమస్యలు పరిష్కరించి ప్రజల్లో మరింత విశ్వాసం పెంచారు.. అంతేకాదు వార్డుల వారీగే, ముఖ్యనా యకులతో సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశం చేశారు. దీంతో తెదేపాకు కంచుకోటగా పేరొందిన జివిఎంసిని తొలిసారిగా వైకాపా కైవసం చేసుకుని ఇటు పార్టీ నేతల్లోనూ, అటు కార్యకర్తల్లోనూ కొత్త జోష్ నింపారు.. ప్రతి గడపలోనూ అడుగుపెడుతూ, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ విశాఖ రూపురేఖలు మార్చేందుకు ఏమి చేయబోతున్నామనే విషయాన్ని వివరించి విజయం వైపు నడిపించారు. అనంతరం జరిగిన పరిణామాల్లో విజయ సాయిరెడ్డిని పార్టీ అనుబంధ సంఘాల రాష్ట్ర అధ్యక్షునిగా నియమించి కీలక బాధ్యతలను అప్పించారు.. ఆయన స్థానంలో పార్టీ అధిష్ఠానం శ్రీకాకుళం బాధ్యతలను బొత్స సత్యనారాయణకు, విశాఖ, విజయనగరం జిల్లాల కోఆర్డినేటర్ బాధ్యతలను తితిదే ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి పార్టీ అధిష్ఠానం అప్పగించింది.. అయితే విజయసాయిరెడ్డి ఇన్‌చార్జిగా ఉన్న సమయంలో నిత్యం ప్రజల్లో కన్పిస్తూ , మరోవైపు ప్రజాదర్బార్ నిర్వహిస్తూ ప్రజల సమస్యలు పరిష్కరటించటంతో ఊపుమీదున్న కేడర్‌లో జోష్ అనంతరం జరిగిన పరిణామాలతో క్రమంగా తగ్గుతూ వచ్చింది.. మరోవైపు సమన్వయం కూడ లోపిస్తుందనే వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి.. ఇపుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వ్యతిరేక ఫలితం పార్టీలో మరింత నిరుత్సాహం కల్గించింది.. ఈ క్రమంలో విజయసాయిరెడ్డికి తిరిగి ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తే, పార్టీలో మునుపటి జోష్ కన్పిస్తుందని అంటున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ అధినాయకత్వం ఈ దిశగా ఆలోచిస్తే ఉత్తరాంధ్రలో మరోమారు వైకాపా జెండా రెపరెపలాడుతుందని అంతేకాకుండా ఈ ప్రాంతం మరలా పార్టీకి కంచుకోటగా రూపుది ద్దుకోనుందని అం టున్నారు. ఇదిలా ఉండగా ఇదే వాదనను బలపరుస్తూ పార్టీ కార్యకర్తలు, అభిమానులు సామాజిక మాధ్యమాల్లో పెడుతున్న పోస్టులు ఇపుడు వైరలై కూర్చున్నాయి..





శుక్రవారం వారణాసిలో 'వన్ వరల్డ్ టిబి సమ్మిట్'లో పాల్గొన్న ప్రధాని మోడీ, సిఎం ఆదిత్యనాథ్ తదితరులు

# మూడంచెల పోరాటం

తెలిపారు. ఇదిలా ఉంటే న్యాయపరమైన కసరత్తులుకూడా చేస్తున్నట్లు సీనియర్ న్యాయవాది కూడా అయిన అభిషేక్‌సింఘ్వి తెలిపారు. ఉన్నతన్యాయస్థానంలో రాహుల్ శిక్షను సవాల్‌చేస్తామని ఆయన పేర్కొంటూ ప్రస్తుత ప్రభుత్వంలో నియంతృత్వవైఖరి కొనసాగుతోందని, అందువల్లనే అప్రజాస్వామికంగా అనర్హత వేటు వేసారని ఆయన పేర్కొన్నారు. కాగా సమావేశంలో సీనియర్ నాయకులు కెసి వేణుగోపాల్, రాజీవ్‌శుక్లా, తారిక్ అన్వర్, సీనియర్ నాయకులు ఆనంద్‌శర్మ, అంబికాసోని, ముకుల్ వాస్నిక్; సల్మాన్‌కుర్షిద్, పవన్‌కుమార్ బన్సాల్ తదితరులు కూడా ఈ అత్యవసర సమావేశంలోపాల్గొన్నారు. తీర్పు వెలువడిన రోజునుంచే రాహుల్ అనర్హతకు లోనయినట్లు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. దీనిపై రాహుల్‌కూడా స్పందించి భారత ప్రజల వాణివినిపించేందుకే నాపోరాటం అని ఎలాంటి మూల్యం చెల్లించేందుకు అయినా తాను సిద్ధమేనని తెలిపారు. అయితే వాస్తవానికి సూరత్‌కోర్టు తీర్పుపై గుజరాత్ జిల్లాకోర్టులో అప్పీలుచేయాల్సి ఉంటుంది. తీర్పు ఇచ్చిన కోర్టు ప్రధానిమోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లో ఉన్న సంగతి తెలిసిందే. అనేకమందిప్రాతీయ పార్టీలనాయకులుసైతం లోక్‌సభలో అనర్హతవేటు హడావిడిగా వేయడాన్ని తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. బిజెపి ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని వ్యతిరేకిస్తున్నందువల్లనే ఈ చర్యలు తీసుకున్నారని పలువురు విపక్షనాయకులుసైతం ఆరోపించారు. రాహుల్‌కేసుపై అప్పీలుకోసం పార్టీ సీనియర్లు ఇప్పటికే రాజ్యాంగనిపుణులు, సీనియర్ న్యాయవాదులు, న్యాయకోవిదులను సంప్రదిస్తున్నారు. ఈలోపు పార్టీకూడా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోను నిరసన ప్రదర్శనలకు సిద్ధం అయింది. పార్టీ స్టీరింగ్‌కమిటీ సభ్యులు, సిఎల్‌పి నాయకులు, ఇతరులతో సమావేశంకూడా నిర్ణయించింది. ప్రతిపక్షనపార్టీల నాయకులు కొందరు విజయ్‌చౌక్‌కు ర్యాలీ తీసి నిరసన తెలిపారు.

## ప్రజాస్వామ్య చరిత్రలో ఇది చీకటి రోజు: తెలంగాణ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి24:** రాహుల్‌గాంధీపై అనర్హత వేటుపై బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పందించారు. రాహుల్‌పై అనర్హత వేటు భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని, రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం నరేంద్రమోడీ దురంహంకారానికి, నియంతృత్వానికి పరాకాష్టని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధ సంస్థలను దుర్వి‌ని యోగం చేయడమే కాకుండా అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంట్‌ను సైతం తమ హేయమైన చర్యల కోసం మోడీ ప్రభుత్వం వినియోగించుకోవడం గర్హనీయమని తెలిపారు. ఇటువంటి చర్యల వల్ల ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు చేటుకాలం దాపురిం చిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీపై లోక్‌సభకు రాకుండా అనర్హత వేటు వేయడంతో మోడీ పాలన ఎమర్జెన్సీని మించి పోతుందని సిఎం కెసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులను వేధిం చడం పరిపాటిగా మారిపోయిందని, నేరస్తులు, దగాకో రుల కోసం ప్రతిపక్ష నాయకు లపై అనర్హత వేటు వేసి మోడీ పతనాన్ని కొనితెచ్చు కుంటున్నారు. పార్టీల మధ్య వుండే వైరుధ్యా లకు ఇది సందర్భం కాదు అని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం కోసం బిజెపి ప్రభుత్వం చేస్తున్న దుశ్చర్యలను ప్రజాస్వామ్యవాదులందరూ ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు.

**మంత్రి కెటిఆర్ ట్వీట్:** అంతకు ముందు ఈ విషయంపై మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ట్విట్టర్ వేదికగా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

# ప్రజాప్రయోజనాలకే ప్రాధాన్యం

నేటి కంటే రేపు బాగున్నప్పుడే అభివృద్ధి అన్నారు. డిబిటి ద్వారా రూ.1,97,473 కోట్లు లబ్దిదారులకు అందించామన్నారు. గడప, గడపుకు వెళ్లి మేం చేసిన మంచిని చెప్తున్నామన్నారు ఇంకా చేయాల్సి న, కావాల్సి నవి అడుగుతున్నామన్నారు. రాష్ట్రంలో జిల్లాల పెంపుతో సేవలు మరింత చేరువయ్యాయన్నారు. సచివాలయాల్లో దాదాపు 600 సేవలను అందుతున్నాయన్నారు. ప్రతి 50 ఇళ్ళకు ఒక వాలంటీర్ సేవలందిస్తున్నా రన్నారు. 15004 గ్రామ/వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసామన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల్లో 1.34లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. ప్రతి ఇంటికి 2.60లక్షల మంది వాలంటీర్లు మంచి చేస్తున్నారన్నారు. రైతన్నలకు అండగా గ్రామ స్థాయిలో రైతు భరోసా కేంద్రాలు తీసుకుని వచ్చిన ఘనత మనదన్నారు. దేశంలో తొలిసారిగా 10,778 ఆర్బీకెలు ఏర్పాటు చేసామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు 98.8శాతం విజయాలను అందించారన్నారు. చంద్రబాబు కడుపు మంట, కుళ్ళుతో సంక్షేమ పథకాలను అపహస్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. రైతన్నలను చేయిపట్టుకుని నడిపించే వ్యవస్థ గ్రామ స్థాయిలో ఉందన్నారు. వైఎస్ఆర్ జలకళ కింద 18లక్షల మందికిపైగా రైతులకు లబ్ది చేకూరిందన్నారు. రూ.2,340 కోట్ల ఆర్థిక వ్యయంతో నాలుగు సంవత్సరాల వ్యవధిలో రెండు లక్షల ఉచిత బోరు బావులను వేయడానికి ప్రణాళిక రూపొందించబడిందని వెల్లడించారు. 2022-2 ఆర్థిక సంవత్సరంలో రూ.188,84 కోట్లు వ్యయంతో ఇప్పటి వరకు 6,931 బోరు బావులను తవ్వడం జరిగిందన్నారు, తద్వారా 9,629 మంది లబ్దిదారు ప్రయోజనం పొందారని వివరించారు. పోలవరం, పూలసుబ్బయ్య, వెలిగొండ ప్రాజెక్టు, రాయలసీమ కరువు నియంత్రణ ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టులు పురోభివృద్ధిలో ఉన్నాయని గవర్నర్ తెలిపారు. జలయజ్ఞం కింద తలపెట్టిన నీటి పారుదల ప్రాజెక్టులలో 14 ప్రాజక్టులు పూర్తయినట్లు తెలిపారు. రెండు ప్రాజెక్టులు పాక్షికంగా పూర్తయ్యాయ న్నారు. రాబోయే నాలుగు ఏళ్ళలో దశలవారిగా ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కార్యచరణ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. పోలవరం నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. ప్రధాన డ్యాం పనులతో పాటు, కాలవల పనులు జరుగుతున్నట్లు వివరించారు, రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఇప్పటి వరకు అమ్మఒడి కింద రూ.19,617 కోట్లు మొత్తాన్ని వ్యయం చేసిందని తెలిపారు. అమ్మఒడి కింద తల్లులకు ఇస్తున్న రూ.15000లో రూ.1000 పాఠశాల నిర్వహణకు రూ.1000 టాయిలెట్ నిర్వహణకు తీసుకుంటున్నట్లు తెలిపారు. జీఎస్‌డీపీలో దేశం లోనే అగ్రగామి రాష్ట్రంగా ఉన్నామన్నారు. పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం విద్యను అందిస్తున్నా మన్నారు. డిబిటీ ద్వారా నేరుగా లబ్దిదారులకే నగదు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో యువత ప్రపంచ స్థాయిలో పోటీపడేలా విద్యారంగంలో మార్పులు తెస్తామన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో కనీసం రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులోఒక్కటి కచ్చితంగా మహిళా కళాశాలగా ఉంటుందన్నారు. విద్యా దీవెన ద్వారా 24,75లక్షల మంది లబ్దిదారులకు రూ.9,249 కోట్లు చెల్లించామన్నారు. హాస్టల్, మెస్ చార్జీల కోసం రూ.20వేలు చెల్లిస్తున్నామన్నారు. ఈ పథకం కింద 18.77 లక్షల మంది విద్యార్థులకు రూ.3,366 కోట్లు పంపిణీ చేసామన్నారు. కడపలో డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు చేస్తామన్నారు. కురుపాంలో గిరిజన ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేసామన్నారు. విజయనగరంలో జెఎన్టీయు-గురజాడ. ఒంగోలులో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఏర్పాటుచేసామన్నారు. కర్నూలులో క్లస్టర్ యూనివర్సిటీ, ఉన్నత విద్య కోసం 14 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. వైద్యశాఖ ద్వారా 1.4కోట్ల హెల్త్‌కార్డులు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ చేసామన్నారు, వారం రెండు రోజుల వైద్యులు ఇంటికి సమీపంలోని విలేజీ క్లినిక్‌కు వస్తారన్నారు. పీహెచ్‌సీలో కచ్చితంగా ఇద్దరు డాక్టర్లు ఉంటారన్నారు. వైఎస్సార్ జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్ళు ఇస్తామన్నారు. మహిళల పేరిట 30.65లక్షల ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ చేస్తామన్నారు. వైఎస్సార్ నేతన్న నేస్తం కింద నేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు, 81,783 మంది నేత కార్మికులకు రూ.788.5 కోట్ల పంపిణీ, రూ.971 కోట్లతో ఆరోగ్య ఆసరా పథకం అమలు, జగనన్న చేదోడు ద్వారా 3,36లక్షల మందికి రూ.927,49కోట్లు పంపిణీ చేసామన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, నామినేషన్ పనుల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, మహిళలు భద్రత కోసం దిశ యాప్ ప్రారంభించామన్నారు. ఆపదలో ఉన్న మహిళల వద్దకు నిమిషాల్లో పోలీసులు అక్కడికి వస్తారన్నారు. రాష్ట్రంలో 56 కొత్త బీసీ కార్పొరేషనులు ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు 4 డిప్యూటీ సీఎం పదవి ఇచ్చామన్నారు, ఎస్సీల కోసం మూడు, ఎస్టీల కోసం ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసామన్నారు. చంద్రబాబు హయంలో అమరావతి నిర్మాణాల్లో భారీగా అవినీతి జరిగిందన్నారు. మొదటిసారిగా ఐటి సోదాలు షాపూర్‌జీ పల్లోంజి ప్రతినిధి మనోజ్ అనే వ్యక్తి మీద జరిగాయి. నవంబర్ 2019 జరిగాయి. అక్కడి నుంచి ఐటి శాఖకు సమాచారం దొరికిందన్నారు. ఆ తరువాతే చంద్రబాబు పీఏ శ్రీనివాస్‌పై ఐటీ దాడులు చేసిందన్నారు. పీఏ శ్రీనివాస్, చంద్రబాబు మనోజ్‌వాసుదేవ్‌తో డీల్‌పై చర్చించారన్నారు. బోగస్ కంపెనీలతో నిధులు మళ్ళించారన్నారు. ఎల్‌అండ్‌టీ నుంచి డబ్బులు ఇప్పించేందుకు మనోజ్ ప్రయత్నించాడన్నారు. మనోజ్ దుబాయ్‌లో సీబీఎన్‌కు రూ.15.14కోట్లు చెల్లించినట్లు తెలుస్తుందన్నారు. ఓ పత్రికాధిపతి కొడుకు వియ్యంకుడు రఘు కుడా దీంట్లో భాగస్వామి అని సీఎం జగన్ తెలిపారు. సీఎం జగన్‌కు ముందు ఈ చర్చను ఐటిశాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రారంభించి పలు విషయాలు వెల్లడిం చారు. ద్రవ్య వినిమయ బిల్లుపై ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం సభను స్పీకరు తమ్మినేని నిరవధికంగా వాయిదా వేసారు.

# దేవుడు అసలైన స్క్రిప్ట్‌రాశాడు..

బాణాసంచా కాలి గాయపడిన వారికి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యులతో మాట్లాడి, వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరామని చెప్పారు. మనకోసం వచ్చినవారికి అలా జరగడం నిజంగా చాలా బాధగా ఉందని చంద్రబాబు అన్నారు.

**వచ్చే ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలోని 10స్థానాలు టిడిపి గెలుస్తుంది: కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి**

తెలుగుదేశం కుటుంబంలో నన్ను భాగస్వామిని చేసిన చంద్రబాబుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం చాలా అవసరం, అందరి సలహాలు, సూచనలు తీసుకున్నాకే టిడిపిలో చేరానన్నారు. నెల్లూరు జిల్లాలోని 10అసెంబ్లీ స్థానాలను వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:24/03/23

DAY - SINGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 964562
2nd Prize Rs.7000/- 49323
3rd Prize Rs.3500/-
02993 27539 32306 37595 51778
54098 68211 74343 77831 95165
4th Prize Rs.200/-
0524 3085 3969 5805 7987 8401 8451
9125 9446 9451
5th Prize Rs.100/-
0650 1187 1985 2588 3360 3535 3792
5443 7435 8984
6th Prize Rs.50/-
0007 2051 3500 5113 6167 7619 8633
0095 2185 3582 5251 6200 7751 8804
0413 2203 3695 5376 6544 7915 8806
0519 2275 3851 5404 6551 7931 9203
0763 2355 4149 5419 6703 8031 9354
1037 2508 4190 5469 6727 8069 9470
1060 2540 4206 5567 6737 8102 9563
1126 2698 4298 5676 6759 8123 9673
1307 2751 4327 5723 6762 8132 9822
1318 2835 4353 5753 7014 8185 9991
1551 2840 4641 5879 7015 8225
1588 3077 4763 5881 7023 8352
1677 3107 4874 5999 7236 8364
1890 3292 4973 6111 7407 8393
1955 3437 4983 6130 7410 8414

DAY - KUIL SERIES Dr No:179
1st Prize Rs.100000/- 329241
2nd Prize Rs.7000/- 69733
3rd Prize Rs.3500/-
07131 13008 13584 22607 34009
34302 53385 59208 76454 95424
4th Prize Rs.200/-
0411 1885 3713 4648 5122 6494 8161
9223 9250 9601
5th Prize Rs.100/-
1335 3230 3563 3820 5073 5935 6888
8907 8955 9899
6th Prize Rs.50/-
0208 1263 3656 5028 6007 7837 8663
0264 1749 3720 5034 6070 7852 8669
0271 1771 3890 5061 6219 7856 9051
0282 1810 4073 5190 6356 7894 9285
0314 1949 4158 5257 6526 8052 9348
0338 2029 4196 5372 6583 8087 9760
0406 2198 4243 5419 6665 8152 9795
0434 2424 4543 5645 6666 8177 9838
0556 2497 4596 5661 6736 8224 9981
0578 2938 4597 5701 6822 8272 9996
0772 3141 4664 5725 6867 8340
0941 3189 4713 5783 7327 8389
0997 3201 4963 5820 7426 8441
1094 3210 4975 5830 7623 8514
1211 3449 4998 5895 7734 8629

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:24/03/23

DAY - ROSA SERIES Dr No:179
1st Prize Rs.100000/- 532189
2nd Prize Rs.7000/- 25503
3rd Prize Rs.3500/-
18693 19957 34573 45749 63414
76001 80648 83913 88944 92268
4th Prize Rs.200/-
1305 2665 2739 4941 5121 6150 8691
8865 9228 9458
5th Prize Rs.100/-
0278 0584 1077 1451 4387 5157 6668
6683 7438 8815
6th Prize Rs.50/-
0016 2329 3448 4819 6048 7336 9179
0147 2648 3460 4859 6054 7437 9224
0338 2649 3463 4923 6102 7485 9226
0388 2733 3712 4938 6309 7552 9354
0419 2741 3734 4995 6431 7830 9574
0420 2829 3784 5230 6610 7961 9602
0616 2841 3878 5493 6732 8069 9715
1105 2960 4088 5541 6747 8195 9818
1179 3059 4099 5611 6857 8203 9830
1287 3086 4133 5629 6866 8386 9956
1721 3251 4196 5779 6959 8552
1794 3296 4347 5862 7004 8573
1972 3387 4679 5900 7090 8704
2072 3395 4732 5911 7124 8862
2090 3421 4747 6021 7277 9032

DAY - DEAR SERIES Dr No:179
1st Prize Rs.100000/- 625624
2nd Prize Rs.7000/- 37174
3rd Prize Rs.3500/-
09717 27042 30536 42382 48068
56796 70868 83314 83991 89796
4th Prize Rs.200/-
0253 0592 1061 1271 1416 1792 2598
4358 4496 5083
5th Prize Rs.100/-
0678 3024 3265 3510 4037 4331 4902
6597 8318 9354
6th Prize Rs.50/-
0026 1875 2676 3889 5279 6865 8355
0029 1914 2708 4067 5302 6866 8519
0092 1926 2728 4125 5478 6968 8529
0119 1965 2733 4145 5792 6986 8679
0239 2160 2789 4274 5799 7031 8722
0264 2211 2804 4313 5952 7075 8837
0295 2296 2975 4570 6000 7541 8888
0625 2316 3204 4600 6045 7569 8971
0702 2379 3261 4607 6063 7815 9740
0823 2394 3357 4702 6066 7824 9875
1312 2474 3425 4763 6252 7846
1362 2489 3492 4813 6263 7937
1487 2542 3517 5038 6502 7982
1615 2620 3567 5132 6527 8056
1765 2656 3844 5252 6535 8064

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:24/03/23

DAY - THANGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 423173
2nd Prize Rs.7000/- 63724
3rd Prize Rs.3500/-
12896 20071 31442 32802 45840
55841 61342 63307 72085 72414
4th Prize Rs.200/-
1020 1171 1867 3800 4025 5517 7117
7959 9055 9459
5th Prize Rs.100/-
1120 2974 3305 3522 5526 8028 8305
9027 9111 9825
6th Prize Rs.50/-
0140 1891 3252 4872 6011 7570 8939
0246 1926 3262 4920 6048 7585 8966
0258 2333 3366 4947 6145 7611 9139
0334 2336 3444 5072 6197 7786 9161
0364 2364 3511 5121 6222 7787 9252
0431 2434 3535 5130 6444 7842 9255
0453 2494 3907 5258 6793 7901 9426
0746 2509 3955 5417 6990 7994 9589
0824 2527 3956 5460 7039 8094 9821
0946 2765 3961 5496 7098 8249 9921
1105 2973 4028 5570 7252 8283
1191 3169 4309 5607 7262 8447
1411 3171 4316 5608 7326 8477
1607 3174 4589 5755 7364 8603
1869 3175 4753 5767 7463 8816

DAY - VAIRAM SERIES Dr No:38
1st Prize Rs.50000/- 272437
2nd Prize Rs.7000/- 21083
3rd Prize Rs.3500/-
11311 11702 12719 15313 15616
23730 30547 50847 53704 67501
4th Prize Rs.200/-
1094 2105 2533 4058 5666 5958 6333
7909 8677 9718
5th Prize Rs.100/-
3940 4143 4296 4491 4492 4952 6485
9455 9468 9775
6th Prize Rs.50/-
0128 1714 3701 4854 5836 6998 8541
0416 1891 3791 4870 5864 7099 8681
0557 1938 3929 4895 5973 7181 8735
0584 2261 4018 5054 5979 7189 8739
0666 2390 4020 5264 6008 7277 8817
0715 2406 4067 5298 6022 7452 9533
0782 2539 4080 5301 6462 7479 9546
0861 2687 4256 5443 6463 7633 9548
0912 2859 4279 5522 6552 7729 9629
0922 3046 4304 5542 6561 7808 9932
0942 3087 4433 5549 6668 7813
1066 3279 4600 5638 6671 7851
1375 3414 4641 5651 6804 8239
1406 3470 4809 5785 6815 8469
1631 3664 4828 5805 6901 8537

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:24/03/23

DAY - NALLANERAM SERIES Dr No:179
1st Prize Rs.50000/- 267235
2nd Prize Rs.7000/- 74252
3rd Prize Rs.3500/-
05651 06446 17478 30588 39702
62364 79756 80018 81623 98487
4th Prize Rs.200/-
0872 1004 1306 1811 3187 3432 4047
4756 5537 6664
5th Prize Rs.100/-
2201 2767 3043 4096 5037 5300 8341
8446 8671 9194
6th Prize Rs.50/-
0263 2207 3204 4429 5716 7399 8601
0271 2215 3211 4484 5947 7709 8645
0347 2358 3214 4517 6009 8017 8888
0473 2401 3357 4527 6015 8046 8905
0800 2436 3404 4692 6047 8081 9182
0880 2468 3437 4708 6077 8251 9241
0942 2574 3737 4790 6188 8268 9555
1043 2599 3747 4886 6354 8294 9728
1131 2818 3860 5075 6648 8296 9783
1224 2844 3975 5141 6691 8325 9787
1323 2885 4040 5331 6815 8363
1372 2894 4137 5478 6877 8372
1724 2937 4281 5481 6912 8412
1916 3131 4327 5576 7119 8534
2050 3140 4379 5682 7363 8546

DAY - MANI SERIES Dr No:38
1st Prize Rs.50000/- 882169
2nd Prize Rs.7000/- 48873
3rd Prize Rs.3500/-
02130 03281 04083 21664 22132
41442 43175 49861 64088 81961
4th Prize Rs.200/-
1025 2253 3867 4154 4366 5350 6355
7579 9187 9619
5th Prize Rs.100/-
0710 1462 1889 2006 2212 2671 2842
4358 5130 9318
6th Prize Rs.50/-
0066 1562 3073 3923 5587 7485 8982
0094 1897 3077 3932 5789 7543 8996
0257 1970 3091 4174 5927 7572 9061
0267 2015 3112 4180 5948 7600 9165
0347 2196 3159 4495 6236 7664 9350
0518 2307 3409 4701 6391 7870 9399
0546 2382 3424 4719 6455 8009 9492
0906 2437 3525 4866 6478 8080 9502
1215 2442 3585 4918 6645 8334 9608
1217 2463 3604 4973 6743 8430 9927
1324 2551 3613 5013 7128 8485
1357 2698 3734 5075 7157 8603
1428 2783 3743 5125 7270 8632
1458 2957 3783 5161 7430 8678
1512 3047 3810 5496 7472 8875

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:24/03/23

DAY - KUMARAN SERIES Dr No:179
1st Prize Rs.50000/- 353967
2nd Prize Rs.7000/- 76587
3rd Prize Rs.3500/-
07059 10072 19739 21033 23297
41552 46518 47787 87472 97372
4th Prize Rs.200/-
1237 2285 2637 3935 4664 4954 6671
7434 8257 8579
5th Prize Rs.100/-
3706 4091 4196 4822 5572 6055 6220
9211 9556 9581
6th Prize Rs.50/-
0034 1485 3603 5665 6465 7692 9122
0207 1788 3669 5790 6516 7808 9217
0247 2092 3810 5800 6517 7942 9319
0480 2169 3971 5842 6670 8016 9419
0738 2185 4026 5864 6831 8046 9521
0760 2394 4330 5903 6876 8298 9624
0818 2463 4464 6115 7011 8312 9784
0943 2634 4724 6141 7177 8313 9846
1054 2955 4864 6153 7188 8401 9849
1071 3015 4872 6272 7386 8511 9875
1270 3030 5171 6307 7500 8630
1284 3225 5471 6347 7544 8717
1289 3449 5538 6365 7553 8831
1324 3450 5594 6377 7644 8888
1365 3544 5603 6457 7678 9091

DAY - VISHNU SERIES Dr No:179
1st Prize Rs.50000/- 432351
2nd Prize Rs.7000/- 27594
3rd Prize Rs.3500/-
03951 28427 43134 43768 44647
54769 60248 63596 88633 96395
4th Prize Rs.200/-
0969 1357 1470 2218 7434 7507 8348
8523 8626 9902
5th Prize Rs.100/-
0593 1399 1483 3640 4681 6134 6298
6504 6777 9498
6th Prize Rs.50/-
0256 1379 3103 4495 6219 8007 9052
0260 1556 3168 4536 6322 8034 9075
0313 1629 3212 4626 6486 8065 9107
0327 1674 3226 4630 6807 8109 9128
0361 1978 3406 4826 6853 8176 9147
0478 2184 3411 4831 6960 8219 9312
0488 2283 3482 4929 6994 8307 9490
0749 2289 3819 5034 7075 8566 9510
0757 2316 3845 5064 7145 8645 9574
0824 2519 4016 5283 7184 8678 9775
0910 2561 4019 5324 7270 8705
1148 2565 4044 5430 7337 8919
1150 2700 4123 5844 7918 8927
1165 2939 4175 5926 7921 8932
1187 3061 4353 6203 7985 8945

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:24/03/23

SWARNALAXMI SERIES Dr No:179
1st Prize Rs.50000/- 173948
2nd Prize Rs.7000/- 37589
3rd Prize Rs.3500/-
13232 29702 31689 42355 53795
68421 75239 83506 89453 96311
4th Prize Rs.200/-
2126 3718 3940 4614 4681 6108 6717
8461 8899 9032
5th Prize Rs.100/-
0119 1086 3206 4839 6449 6688 7068
7322 8053 8299
6th Prize Rs.50/-
0108 1376 3820 4571 5847 7329 9018
0123 1451 3872 4607 5915 7400 9095
0398 1507 3968 4720 5929 7407 9105
0404 1553 3978 4909 6137 7692 9179
0442 1824 4008 5018 6171 7760 9187
0485 1951 4013 5121 6315 7839 9321
0566 2038 4057 5128 6382 7895 9516
0778 2619 4061 5134 6431 7961 9631
0807 2797 4076 5135 6678 8154 9711
0895 2829 4097 5145 6866 8301 9891
0966 2860 4137 5325 6996 8332
0981 3153 4308 5420 7015 8383
1051 3174 4395 5686 7147 8507
1328 3369 4407 5804 7223 8903
1372 3807 4499 5827 7249 9014

DAY - LION SERIES Dr No:38
1st Prize Rs.50000/- 237258
2nd Prize Rs.7000/- 14769
3rd Prize Rs.3500/-
19307 28950 35896 52791 58326
63422 63524 72542 89464 95358
4th Prize Rs.200/-
0010 4153 4612 5672 7273 7850 8119
8632 9698 9745
5th Prize Rs.100/-
2699 2701 3008 3882 4664 5226 5474
9042 9270 9383
6th Prize Rs.50/-
0124 1375 2874 4176 6168 8051 9190
0131 1874 2901 4334 6300 8136 9219
0174 1878 2952 4379 6346 8230 9431
0198 1888 2981 4484 6420 8307 9510
0471 1925 3140 4500 6660 8310 9654
0482 1979 3285 4649 6832 8379 9696
0749 2117 3366 4916 6911 8447 9743
0923 2148 3510 4922 7051 8463 9768
1016 2255 3605 4966 7104 8493 9864
1025 2442 3750 5106 7185 8506 9937
1049 2489 3825 5145 7285 8559
1050 2497 3836 5267 7359 8695
1132 2501 3837 5331 7437 8807
1133 2730 3860 5512 7497 8972
1319 2795 4161 5634 7769 9052

## వారం - వర్జ్యం

**25-3-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కారి ఉత్తరాభాద్ర
చవితి సా.06-51; భరణి మ.03-46
వర్జ్యం తె.04-03 ల 05-41
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** వివాదాలకు దూరంగా వుండడం శ్రేయస్కరం.

**కర్కాటకం:** రుణాలు తీరుస్తారు. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. రుణాలు తీరుస్తారు.

**కన్య:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం చెప్పదగిన సూచన.

**తుల:** స్త్రీల వల్ల సమస్యలు వచ్చే సూచన లున్నాయి. వివాదాల జోలికి వెళ్లకండి.

**వృశ్చికం:** బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. శుభకార్యాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**మకరం:** వ్యాపారులు అధిక రుణాలు చేయాల్సి వస్తుంది. చర్చలు వాయిదా.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. శుభ వార్తలు వింటారు.

**మీనం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 53, పేజీలు : 12 వెల : 6.50


రేపు 'షార్'నుంచి బాహుబలి రాకెట్ ప్రయోగం

రూ. 45 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌కు ఆమోదం

9లో

## ఎంపిగా రాహుల్ గాంధీపై

# అనర్హత వేటు

## లోక్‌సభ సెక్రటేరియట్ ప్రకటన



పరువు నష్టం కేసులో ముందురోజు రెండేళ్ల జైలు శిక్ష విధించిన సూరత్ కోర్టు

దానిపై చర్య తీసుకున్న లోక్‌సభ

కేరళలోని వాయనాడ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాహుల్

ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రగా అభివర్ణించిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ, మార్చి 24:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు, వాయనాడు ఎంపి రాహుల్ గాంధీపై అనర్హతవేటు పడింది. గుజరాత్‌లోని సూరత్‌కోర్టు ఆయనకు రెండేళ్లపాటు జైలుశిక్ష జరిమానా విధిస్తూ ముందురోజు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో రాహుల్‌పై లోక్‌సభ సచివాలయం కార్యదర్శి ఉత్పల్‌కుమార్‌సింగ్ అనర్హత వేటు వేస్తూ నోటిఫికేషన్ జారీచేసారు. క్రిమినల్ పరువునష్టం కేసులో సూరత్‌కోర్టు ఇచ్చిన తీర్పు కాపీని పరిశీలించిన అనంతరం ఈనిర్ణయం తీసుకున్నట్లు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. దొంగలందరికీ మోడీ అనే ఇంటిపేరే ఎందుకు ఉంటుందో అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ వ్యాఖ్యానించారని గుజరాత్‌లోని బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్‌మోడీ సూరత్ కోర్టులో దాఖలుచేసిన పరువునష్టంకేసులో కోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 30రోజులపాటు శిక్షను సస్పెండ్‌చేసిన కోర్టు అప్పీలుకుకూడా అవకాశం కల్పించింది. ఈలోపే లోక్‌సభ సచివాలయం కార్యదర్శి ఈ ఉత్తర్వులు జారీచేయడం పార్టీకి పెద్ద షాక్ తగిలింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత వెలువరించిన ఈతీర్పుపై ఇపుడు అప్పీలుచేయాల్సి ఉంటుంది. అయితే ఈలోపే వెనువెంటనే అనర్హత వేటు వర్తిస్తుందన్న ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్లను అనుసరించి లోక్‌సభ సచివాలయం ఉత్తర్వులు జారీచేసింది. జైలు శిక్షాకాలంతోపాటు మరో ఆరేళ్లపాటు అంటే ఇపుడు ఎనిమిదేళ్లపాటు ≫2



### మాది ప్రజాస్వామ్యంకోసం రక్తం ధారపోసిన కుటుంబం: ప్రియాంక

**న్యూఢిల్లీ, మార్చి 24:** వాయనాడు ఎంపి లోక్‌సభ సభ్యుడు రాహుల్‌గాంధీపై అనర్హత వేటువేస్తూ లోక్‌సభ సచివాలయం తీసుకున్న నిర్ణయంపై ఆయన సోదరి కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. దేశ ప్రజాస్వామ్యం కోసం తమ కుటుంబం రక్తాన్ని ధారబోసిందని, అలాంటి ప్రజాస్వామ్యాన్ని నేడు మోడీ సర్కారు అణిచివేస్తోందని మోడీ ఒకనియంతలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మోడీజీ అమరవీరుడైన ఓ ప్రధాని కుమారుడిని దేశద్రోహి అంటూ మీవాళ్లు విమర్శించారు. రాహుల్‌లాంటి నిజమైన దేశభక్తుడు ఈ కుంభకోణాలగురించి ప్రశ్నించారు. తరతరాలుగా నిజం కోసం పోరాడుతోంది. అదే రక్తం మా నరనరాల్లోప్రవహిస్తోందని ఆమె పేర్కొన్నారు.

# మూడంచెల పోరాటం

### ఎఐసిసి అత్యవసర సమావేశంలో నిర్ణయం

**న్యూఢిల్లీ,మార్చి 24:** సూరత్‌కోర్టు విధించిన రెండేళ్ల జైలుశిక్ష తీర్పుతో అనర్హత వేటుకు గురయిన రాహుల్‌గాంధీ భవిష్యత్తు కార్యాచరణ కోసం ఎఐసిసి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీతోపాటు కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం, ఇతర సీనియర్లు పాల్గొన్నారు. రాహుల్ అనర్హతవేటు అప్రజాస్వామికమని ఒపక్క విపక్షాలు సైతం రాహుల్‌కు మద్దతుగా నిలిచాయి. పార్టీ నిర్వహించిన అత్యవసర సమావేశంలో జాతీయ స్థాయిలో ఒక ఉద్యమంగా నిరసనలు తెలపాలని కాంగ్రెస్ అగ్రనేతల సమావేశం నిర్ణయించింది. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా మూడంచెల ఉద్యమం నిర్వహిస్తామని, ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని కాంగ్రెస్ నేతలు అభిషేక్‌మనుసింఘ్వి, జైరామ్‌రమేష్‌లు తెలిపారు. పార్టీపరంగానే కాకుండా భావసారూప్యతకలిగిన, కలిసి వచ్చే ప్రతిపక్ష పార్టీలన్నింటినీ కలుపుకుని ఉద్యమం నిర్వహించాలని నిర్ణయించారు. అంతేకాకుండా ఇందుకోసం ముగ్గురు సీనియర్లతో కమిటీని కూడా ఏర్పాటుచేయనున్నారు. భవిష్యత్ కార్యాచరణ వివరాలను మరో రెండురోజుల్లో వెల్లడిస్తామని జైరామ్ రమేష్ ≫2



ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి

## నలుగురు ఎమ్మెల్యేలపై

# వైఎస్సార్సీ వేటు

### ఆనం రామనారాయణ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి సస్పెన్షన్

### క్రాస్ ఓటింగ్ వల్లనే వారిపై చర్య: సజ్జల

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్‌ఓటింగ్ పాల్పడ్డారన్న కారణంగా అనుహ్యంగా నలుగురు ఎమ్మెల్యేలపై అధికార వైకాంగ్రెస్‌పార్టీ క్రమశిక్షణ చర్యలకు దిగింది. ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఉండవల్లి శ్రీదేవిలను పార్టీ నుంచి వైకాంగ్రెస్‌పార్టీ సస్పెండ్ చేసింది. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఈ విషయాన్ని శుక్రవారం సాయంత్రం మీడియాకు వెల్లడించారు.ఈ మేరకు వైకాంగ్రెస్‌పార్టీ క్రమశిక్షణ కమిటీనిర్ణయం తీసుకుందని చెప్పారు.పార్టీ అధ్యక్షులు, సీఎం జగన్‌తో చర్చించిన తరువాతనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఒక్కో ఎమ్మెల్యేకు రూ.10నుంచి రూ.15కోట్లు ఇచ్చి చంద్రబాబు కొనుగోలు చేపారని బలమైన సమాచారం తమ దగ్గరుందన్నారు.ఇలాంటి కొనుగోలు వ్యవహారాలు ఏ పార్టీకైనా నష్టమేనన్నారు.రోగకారణాన్ని తక్షణం గుర్తించి ఇలాంటి వాటిని తొందరగా తొలిగించుకోవాలన్నారు. అందుకే మా పార్టీ అధ్యక్షుడు సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నారన్నారు. విశ్వాసం లేనప్పుడు పార్టీలో ఉంచడం అనవసరమన్నారు. అందుకే వారితో అవసరంలేదని తొలిగించామన్నారు. పార్టీ విప్‌ను ఉల్లంఘించి ఆ నలుగురు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారని పార్టీ నమ్మింది కాబట్టే వారిని సస్పెండ్ చేసామన్నారు.కేవలం అసంతృప్తి వల్ల బయటకు వెళ్లి పోక ప్రలోభాలకు గురి చేస్తేనే వారు క్రాస్ ఓటింగ్ చేసారన్నారు.

చంద్రబాబుకు నైతిక విలువలు ఎక్కడున్నాయన్నారు. ఆయన గతంలో తమ పార్టీ ఎంఎల్ఏలను కొనుగోలు చేసిన పరిస్థితి గమనించే ప్రజలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారన్నారు. సస్పెండ్ అయిన శాసనసభ్యులు తమ పదవులకు రాజీనామా చేస్తారని చెప్పలేమన్నారు. వారి పనితీరు బాగోలేదనందునే సీఎం జగన్ మార్చుకోమన్నారన్నారు. డబ్బుతో పాటు వచ్చే ఎన్నికల్లో సీటు ఇస్తామని టీడీపీ వారిని ప్రలోభ పెట్టిందన్నారు. ఎప్పటికప్పుడు సీఎం శాసనసభ్యుల, మంత్రుల పనితీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారన్నారు.పార్టీ నుంచి గెలిచి, తమకు ఎదో గొప్పతనం ఉందని, ఆ పదవి రాలేదని భ్రమలో పడటం వారి అవివేకమన్నారు. తెలుగుదేశం నుంచి వచ్చిన వాళ్లు మాపై అభిమానంతో వచ్చారన్నారు. తెలుగుదేశం నుంచి బయటకు రావడానికి పార్టీలో అసంతృప్తే కారణం అన్నారు.

## 11మంది టిడిపి సభ్యులు

# మళ్లీ సస్పెన్షన్

### అసెంబ్లీలో రభసరభస

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో శుక్రవారం 11 మంది టీడీపీ సభ్యులు సస్పెండయ్యారు. ఏపీ శాసనసభా బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన రోజు దగ్గరనుంచి శాసనసభనుంచి టీడీపీ సభ్యులు సస్పెండ్ అవుతున్నారు. ఈ పరిస్థితుల నడుమ స్పీకరు కొత్త రూలింగ్ తీసుకుని వచ్చారు. స్పీకరు పోడియం చుట్టూ రెడ్ లైన్ ఏర్పాటు చేసారు. ఈ లైన్‌దాటిన సభ్యులు ఆటోమెటిక్‌గా సస్పెండ్ అవుతారు. నేడు జీవో నెంబర్ 1పై వాయిదా తీర్మానాన్ని కోరుతూ రెడ్‌లైన్ ఇవతలే నిలబడి ఆందోళన చేసారు.టీడీపీ సభ్యుల ఆందోళన మధ్య ప్రశ్నోత్తరాల కార్యక్రమం ముగిసింది.సభలో ఇతరంశాలపై చర్చకు వస్తున్నప్పుడు టీడీపీ సభ్యులు జీవోనెంబరు1పై వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని పట్టుబట్టారు.రెడ్‌లైన్ దాటి వారు పోడియంకు హద్దు చేస్తూ వేసిన రెడ్‌లైన్‌ను దాటారు. దాంతో వారు ఆటోమెటిక్ సస్పెండయినట్లు స్పీకర్ తమ్మినేని సీతారామ్ స్పష్టం చేసారు.వారు రెడ్‌లైన్ దాటడంతో పాటు పోడియం మీదకు రావడాన్ని స్పీకరు తమ్మినేని సీతారామ్ తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. వెలగపూడి రామకృష్ణ, బెందాళం అశోక్, గద్దె రామ్మోహన రావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి,నిమ్మకాయల, ఏలూరు సాంబశివరావు, చిన రాజప్ప, డోలస్వామి, మంతెన రామరాజులను సభ నుంచి సస్పెండ్ చేసారు.

# ప్రజాప్రయోజనాలకే ప్రాధాన్యం

### వ్యవస్థలో పారదర్శకత తెచ్చాం

### క్యాలెండర్‌ను అనుసరించి సంక్షేమ పథకాలు అమలు: సిఎం జగన్

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ ఒక నిర్దిష్టమైన విధానంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.అమరావతిలో చంద్రబాబు హయంలో జరిగిన, నిర్మాణాల్లో భారీ అవినీతి జరిగిందన్నారు. చంద్రబాబు హయంలో జరిగిన అవినీతి,ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చల్లో సీఎం జగన్ మాట్లాడుతూ రాజకీయమే కీలకమని తమ ప్రభుత్వం భావించలేదన్నారు.రాజకీయాలకతీతంగా అందరికి సంక్షేమం అందాలని ప్రభుత్వం ఆశించిందన్నారు, ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నేర వేర్చేందుకు ప్రతి బడ్జెట్‌లో నిధులు కేటాయించామన్నారు.అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లును ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రూపొందించి ప్రవేశపెట్టారు.అక్కచెలె ్లమ్మలు,రైతన్నలు, గ్రామ స్వరాజ్యం కోసం నిర్దే శించిన బడ్జెట్ తమదన్నారు.రాష్ట్రంలో సంక్షేమం అందని పేద కుటుంబాలు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.సుమారు 32లక్షల మందికి ఉచితంగా నివేశన స్థలాలు,వారికి రెండు దశలో ఇళ్ళ నిర్మాణం చేస్తున్నామన్నారు. ఏ నెల్లో ఏ సంక్షేమ కార్యక్రమం నిర్వహిస్తామో అవి ముం దుగానే వెల్ఫేర్ క్యాలెండరు ద్వారా వెల్లడిస్తామ న్నారు.వైఎస్సా ర్ ఆసరా కార్యక్రమం రేపటన్నుంచి మొదలవుతుందన్నారు.ఏప్రిల్ 5 వరకు వైఎస్సా ర్ ఆసరా కార్యక్రమం జరుగుతుందన్నారు.మేలో వైఎస్సా ర్ భరోపా,రైతు కిసాన్ కార్యక్రమం జరుగుతాయన్నారు.అదే నెలల్లో వైఎస్సా ర్ విద్యాదీవెన, కల్యాణలక్ష్మి, మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ ఇస్తామ న్నారు. జూన్‌లో జగనన్న అమ ఒడి కార్యక్రమం జరుగుతుందన్నారు.వ్యవస్థలో పారదర్శకత తీసు కుని వచ్చే విధంగా నాలుగేళ్ల పాలన సాగింద న్నారు.దళిత క్రైస్తవులను ఎస్సీలు.బోయ/వాల్మీకి కులాలను ఎస్టీలు గుర్తించే విషయంలో తీర్మానం చేసామన్నారు.దీనిపై నియమించిన కమిషన్ రాయ లసీమ తదితరప్రాంతాల్లో పర్యటించి ఇచ్చిన నివే దిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నా మన్నారు. ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలు 98.5 శాతం అమలు చేసామన్నారు.కులం, మతం, ప్రాం తం, పార్టీని చూడకుండా పథకాలు అమలు చేశామ న్నారు. విలువలు,విశ్వసనీయతే పునాదులుగా పని చేస్తున్నామ న్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామన్నారు.ఇది తాను మనస్ఫూర్తిగా చెప్పగలుగుతున్నానన్నారు. లంచాలకు ,అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్దిదారులకు మేలు జరుగుతుందన్నారు. నిన్నటి కంటే నేడు, ≫2



శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం జగన్

# వైఎస్సార్సీకి షాక్ ఇచ్చిన 'ఎమ్మెల్సీ'లు

### నిరుత్సాహంలో పార్టీ కేడర్, సమన్వయ లోపమంటూ వ్యాఖ్యలు!

### అధికారంలోకి వచ్చాక తొలిసారి వ్యతిరేక ఫలితం!

### రానున్న సార్వత్రిక 'సమరం'లో విజయానికి అధిష్ఠానం దృష్టి సారించాలని కేడర్ వినతి!

**అమరావతి, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు అధికార పార్టీ నేతలకు ఏమాత్రం మింగుడు పడటం లేదు. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో ఈ పరిస్థితి విపరీతంగా ఉందని అంటున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో ఏ మాత్రం పోటీ ఇవ్వలేనిస్థితిలో ఉందని భావిస్తున్న తెలుగుదేశం పార్టీకి పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయం కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. తూర్పు, ఉత్తర రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో పోలిస్తే ఉత్తరాంధ్ర టిడిపి అభ్యర్థి అధికార పార్టీ అభ్యర్థిపై భారీ ఆధిక్యంతో గెలుపొందడం ఉత్తరాంధ్ర వైకాపా నేతలను ఆత్మరక్షణలో పడేసింది. గతంలో తెదేపాకు కంచుకోటగా ఉన్న ఉత్తరాంధ్ర సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తన చరిష్మాతో వైకాపాకు కంచుకోటగా మార్చారు. దీంతో ఉత్తరాంధ్రలో తెదేపాకు నామమాత్రం ప్రాతినిధ్యం మాత్రమే దక్కింది. అయితే సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత విశ్వాసపాత్రుడు, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించటం కూడ పార్టీ విజయాల్లో కీలక అంశంగా నిలిచింది. ఆయన రాజకీయ చతురత, సమన్వయ సామర్థ్యం పార్టీ నాయకులు, కార్యకర్తలతో జిల్లాల వారీగా , ప్రాంతాల వారీగా,నియోజకవర్గాల వారీగా నిత్యం సమావేశాలు, ప్రజల్లో తరచూ కన్పించటం వంటి కార్యక్రమాలతో పార్టీని ఏకతాటిపై నడిపించగలిగారు. కాగా, ఇదే స్ట్రాటజీతో అనంతరం జరిగిన ఎంపిటిసి, జడ్పీటిసి, సర్పంచ్ ఎన్నికల్లోనూ పార్టీ అనూహ్యంగా విజయ దుందుభి మోగించింది. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే అంశాన్ని తెదేపా తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటి ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి విజయసాయిరెడ్డి విశాఖపట్నం ఆర్టీసీకాంప్లెక్స్ నుంచి స్టీల్‌ప్లాంట్ వరకు భారీ ఎత్తున పాదయాత్ర చేపట్టి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి వైకాపా ఏమేరకు మద్దతు ఇస్తున్నదీ అనే అంశాని ఇటు ప్రజలకు, అటు ఉద్యోగ సంఘాలకు, పోరాట కమిటీలకు తెలిపారు.ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నేతలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డితోసమావేశ పరచటం, కేంద్రంలో పెద్దలకు కల్పించటంతో పాటు, వైకాపా ఎంపీల బృందం ప్రధాన మంత్రికి, ఇతర పెద్దలకు వినతిపత్రాలు అందించటం వంటి చర్యలు ప్రజల్లో,ఉద్యోగ సంఘాల్లో గట్టి నమ్మకాన్ని అపుడుకల్గించాయి..దీంతో వైకాపాపై ఆరోపణాస్త్రాలు చేసే తెదేపా యత్నంఒకింత బెడిసికొట్టింది.

**నాడు గడప గడపలో అడుగుపెట్టి.. జీవిఎంసి ఒడిసిపట్టి:** విశాఖ రాజధానిగా ప్రకటించిన వేళ అందుకు జివిఎంసి ఎన్నికలు రెఫరెండంగా భావించిపార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తల సమన్వయంతో విజయసాయి రెడ్డి ≫2

## దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై సుప్రీంకోర్టుకు 14 విపక్ష పార్టీలు

9లో


# 77% పెరిగిన అంతర్గత రుణాలు

### 17 ప్రభుత్వరంగ సంస్థలకు రూ. 3,387కోట్ల నష్టం

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక వెల్లడైంది.ఈ నివేదికను శుక్రవారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టారు.నివేదికలోని అంశాలను గమనించినప్పుడు 2021-22 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం అప్పులు 3,72,503 కోట్లుగా ఉన్నాయని కాగ్ వెల్లడించింది.ఇందులో 90శాతం మేర రుణాలు,13.9శాతం వడ్డీతో తీసుకున్నవేనని వివరించింది.2018 నుంచి 2022 వరకు అంతర్గత రుణాలు 77.54శాతం మేర పెరిగాయి.గడిచిన అయిదేళ్ళలో తలసరి రుణం 61 శాతం మేర పెరిగింది. బడ్జేటేతర రుణాలు కుడా కలిపితే తలసరి రుణం భారం 61శాతం మేర పెరిగింది.బడ్జేటేతర రుణాలు కుడా కలిపితే తలసరి రుణభారం 92,797గా నమోదైంది. వచ్చే ఏడేళ్ళలోగా రాష్ట్ర ప్రభుత్వం రూ.1,29,817 కోట్లు రుణాలన్ని తీర్చాలని కాగ్ తన నివేదికలో వెల్లడించింది. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా వచ్చిన రూ.6,35కోట్లు గ్రాంట్ మురిగి పోయింది. గత ఏడాదిత పోలిస్తే చెల్లించాల్సిన రుణాలు రూ.24,257 మే పెరిగాయి. రూ. 1,18,393 నిధులను ప్రవేశ పెట్టలేదని కాగ్ వెల్ల డించింది.ఇవి బడ్జేటేతర రుణాలుగా పేర్కొంది. 2021-22 ఆర్థిక స్థితిగతులపై కాగ్ నివేదిక విడుదల చేసింది. ఎఫ్ఆర్‌బీఎం చట్టం నిర్దేశించిన పరిమితి కంటే ఆఫ్ బడ్జెట్ రుణాలు 9.85శాతం ఎక్కువగా ≫2

# దేవుడు అసలైన స్క్రిప్ట్ రాశాడు..

### ఎమ్మెల్సీ ఎన్నికలపై చంద్రబాబు



**మంగళగిరి, మార్చి 24, ప్రభాతవార్త :** 23ఓట్లతో 23వ తేదీన, 2023లో టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవడం అసలైన స్క్రిప్ట్ దేవుడు తిరగ రాశాడని చంద్రబాబు పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా వైసీపీనేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, అతని అనుచరులు శుక్రవారం మంగళగిరి తెదేపా కేంద్ర కార్యాలయంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి,అతని అనుచరులకు పసుపుకండువాలు వేసి పార్టీలోనికి చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగించారు.వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న గిరిధర్‌రెడ్డి టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నమ్మి పార్టీలో చేరారన్నారు. వారితోపాటు కోవూరు, గూడురు, నెల్లూరు రూరల్, నెల్లూరుసిటి నియోజకవర్గాల వైసీపీ నేతలు,కొన్ని వందలమంది వైసీపీకి రాజీనామాలు చేసి, నేడు పసుపు కండువాలు కప్పుకున్నారు.అందర్ని సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు.వచ్చే ఎన్నికల్లో టిడిపి రాష్ట్రమంతా గెలుస్తుంది. గిరిధర్‌రెడ్డి లాంటి వారు పార్టీలోనికి రావడం వల్ల ఇంకా పార్టీ బలం పెరుగుతుందని చెప్పారు. జగన్మోహనరెడ్డి పని అయిపోయింది. గిరిధర్‌రెడ్డి లాంటి సేవాభావం ఉన్న వారే జగన్ పార్టీలో ఉండలేకపోతే, సామాన్య కార్యకర్తలు ఎలా ఉం టారు? అని ఎద్దేవ చేశారు. నమ్ముకున్న వారిని నట్టేటముంచే వాడు నాయకుడు కాలేడు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపిని గెలిపించారని గుర్తుచేశారు. 23ఓట్లతో టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధ గెలవడం కూడా దేవుడి స్క్రిప్టే...దేవుడి స్క్రిప్ట్. తిరగరాశా డన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఫలితాలు చూశాక, జగన్‌కు నిద్రపట్టడం లేదని,తాడేపల్లి ప్యాలెస్‌లో టివిలు పగులుతున్నాయని ఆరోపించారు. అమరావతి, పోలవరాన్ని సర్వనాశనం చేశాడని, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ నిలిచిపోయాయి. రాష్ట్రంలో ప్రజలకు ప్రశాంతతలేదు, ఎవరూ నిద్రపోయే పరిస్థితి లేదని విమర్శించారు. కార్యకర్తలు ఉత్సాహంతో బాణాసంచా కాలిస్తే, నలుగురికి గాయాలయ్యాయి. ≫2

వార్త

ఎంత ప్రచారం చేసినా అధర్మం ధర్మం కాదు.

–గాంధీజీ

# మనిషి చేస్తున్న ద్రోహమే ఇది!

తలపాకుతో నువ్వట్లంటే తలుపు చెక్కతో నేనిట్లంటా అన్నట్టుగా మానవాళితో ప్రకృతి వ్యవహరిస్తున్నది. విశ్వ వ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒక దానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ఆస్తినష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారి తీస్తున్నాయి. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస చర్యలే విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టంచేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే ఆందోళన వ్యక్తం చేస్తున్నాపట్టించుకునే నాధుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధిపేరుతో చివరకు ప్రభుత్వాలు చేస్తున్న, చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలుపెడితే అడవుల నరికివేత, కొండలను తొలచిప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్నిమార్గాల్లో చేసేందుకు నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో పదేళ్లలో ఇండియా జనాభా 145కోట్లకుపైగా చేరుకుంటుందని అందుకు తగినట్లుగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి పెరుగుతున్నదని ప్రధానంగా అటవీ సంపద హరించుకుపోతున్నదని స్పష్టంచేసింది. భారత్‌లో దాదాపు రోజుకు 330ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్యసమితి నివేదికల్లోవెల్లడించింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్‌వాడకాన్ని నియంత్రించలేకపోతున్నారు. ఇందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతాఇంతా కాదు. ఒక ప్లాస్టిక్‌సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవికాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఇక పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలు వాడకం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వాహనకాలుష్య నియంత్రణ మాటలకే పరిమితమవుతున్నది. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపుస్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు వదులుతున్న పొగ అన్నీకలిపి వాయుకాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉన్నదని ఏనాడో పర్యావరణశాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలాప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రకృతి తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్నందునే రుతువులు గతులు తప్పుతున్నాయి. సకాలంలో వర్షాలు కురవడం లేదు. కురిస్తే ఒకేసారి ఒకేప్రాంతంలో కుంభవృష్టికురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అకాలవర్షాలకు అంతే లేకుండాపోతున్నది. ఈ అకాలవర్షాలతో వ్యవసాయరంగానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. అవేకాదు వరదలు, తుఫాన్‌లతోపాటు భూకంపాలు లాంటి ఉపద్రవాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. యేటాదాదాపు 380కి పైగా ప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలుసంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాదిమంది ఈఉపద్రవాలతో ప్రాణాలు వదులు తుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తుల నష్టాల గురించి చెప్పాల్సిన పనిలేదు. అయితే కొన్నిసందర్భాల్లో పాలకులు తీసుకుంటున్న ముందుజాగ్రత్త చర్యలవల్ల ప్రాణనష్టాలను తగ్గించగలుగుతున్నారు. కేవలం పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా విజృంభిస్తున్న ప్రకృతికి అడ్డుకట్టవేయలేకపోతున్నారు. సాంకేతికంగా ఎంత పరిజ్ఞానం సంపాదించినా ప్రకృతిముందు తలవంచని పరిస్థితుల నుంచి బయటపడలేకపోతున్నారు. ఎన్నో రంగాల్లో అభివృద్ధిసాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవంచక తప్పలేదు. గత వెయ్యి సంవత్సరాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా చైనాలోని సెంట్రల్ వానాం ప్రావెన్సిలో 2021లో ఒకటేరోజు 475 మిల్లీ మీటర్ల కుంభవృష్టి కురిసింది. ఎల్లోనది ఉగ్రరూపం దాల్చింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. ఒక్క చైనాయే కాదు ప్రపంచంలోని అనేకదేశాలు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్నాచితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. తుఫాన్‌ల బారి నుండి తీరప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివిసీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే దివిసీమను శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటున్నారు. ఇక ఉత్తరాఖండ్ గురించి పరిస్థితి అంచనాలకే అందదు. వరదలు ఎప్పుడు, ఏ రూపంలో ముంచుకొస్తాయో భూకంపాలు విరుచుకుపడుతాయో చెప్పలేని పరిస్థితి. ఏదిఏమైనా ఈ ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సి ఉంది. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఇలాంటి ప్రళయాలు తప్పవు. భారీమూల్యం చెల్లించక తప్పదు.

ప్రకృతిని అనుసరించడం వల్లకాక, ప్రకృతితో పోరాడటం వల్లనే మానవుడు ఈనాటి స్థితికి రాగలిగాడు.



స్వామి వివేకానంద

చెడుకు ప్రతీకారం చెడుద్వారానే తీర్చుకోవడం తమ హక్కు అనుకుంటారు మానవులు. అలా చేయలేకపోతే వాళ్ల స్వేచ్ఛకు భంగం వాటిల్లినట్లు బాధపడతారు.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు

### ప్రత్యేక హోదాపై కుప్పిగంతులు!

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే విషయంలో కేంద్ర మంత్రులు ఎవరికి తోచిన భాష్యం వాళ్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. అసలు హోదా డిమాండ్ చేసింది. బిజెపి సీనియర్ నేతలు వెంకయ్యనాయుడుగారు, అరుణ్‌శౌరిగారు అదీ రాజ్యసభలో. వారిడిమాండ్‌మేరకు ఆనాటిప్రధాని అదేసభలోహామీ ఇచ్చారు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే ఆ మేరకు పార్లమెంటులో బిల్లు పెట్టి హామీల అమలు చేయవచ్చు. విశ్వసనీయత, నిజాయితీ లేని పాలకులవలన ప్రజాస్వామ్యం వ్యవస్థ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. ఒకరు ముగిసిన అధ్యాయంఅంటారు. మరొకరు ఏ రాష్ట్రానికి హోదా లేదంటారు. మరొకరు ఏ రాష్ట్రానికైనా ప్రత్యేక హోదా ఇస్తే దేశంలో అశాంతి వస్తుందంటారు. హోదా అడిగిన పెద్దలకు ఇవేమీ తెలియవా? మెడలు వంచి తీసుకువస్తామని ప్రజలను మభ్యపెట్టిన నేతలు తేలుకుట్టిన దొంగలా మొహంచాటేస్తున్నారు. నైతిక నిబద్ధత లేని నేతలకు ప్రజలు తగినబుద్ధి చెప్పాలి.

–గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పెరుగుతున్న వైరస్

తెలుగు రాష్ట్రాల్లో హెచ్3ఎన్2 వైరస్ త్వరగా వ్యాపిస్తూ వేలాది మందిని తీవ్ర అస్వస్థకు గురిచేసే అవకాశం ఉందన్న జాతీయఆరోగ్యశాఖ హెచ్చరికల పట్ల రాష్ట్రప్రభుత్వాలు అప్రమత్తంకావాలి. పెద్దఎత్తున సభలు, సమావేశాలు, రోడ్‌షోలు జరుగుతుండడం, పండుగల, తీర్థయాత్రలపేరిట ప్రజలు యాత్రలు చేస్తుండడం, ప్రజలు మాస్కులు ధరించకపోవడం ముఖ్య కారణాలుగా ఆరోగ్యశాఖ పేర్కొంది. పెద్దసంఖ్యలో పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు సదరు వైరస్ బారిన పడుతుండడం ఆందోళనకరం. ఈ వైరస్‌కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సత్వర చికిత్స అందించే ఏర్పాట్లు తక్షణంచేయాలి. వ్యాధి నిర్ధారణ కోసం కావాల్సిన కిట్లను అందుబాటులోకి తేవాలి. సదరు వ్యాధిని ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి తీసుకురావాలి. ఇ

–సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వరకట్న వధ

ప్రజలకు సేవలు అందించడంలో కేరళ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందే ఉంటుంది. నేరాలు తిరస్కరింపబడతాయి. లేదా శిక్షింపబడతాయి. అయితే కేరళప్రభుత్వం నూతనంగా ఒక కొత్త నిబంధన తీసుకువచ్చింది. దానిప్రకారం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా కట్నం తీసుకోలేదని ధృవపరుస్తూ తెలియచేసే నోడౌరీ డిక్లరేషన్‌ను కుటుంబ సభ్యుల సంతకంతో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించింది. ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ డిక్లరేషన్ సమర్పించాల్సి ఉంటుంది.

–బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### అదృశ్య శక్తులపై విచారించాలి!

వివేకానందరెడ్డి హత్య చేసు దర్యాప్తు పురోగతిపై సుప్రీం కోర్టు సిబిఐపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అయితే అసలు దర్యాప్తు సిబిఐకి ఎందుకు అప్పగించవలసి వచ్చింది? ఆపైన దర్యాప్తు పక్క రాష్ట్రానికిఎందుకు మార్చవలసి వచ్చింది. హత్య జరిగి నాలుగు సంవత్సరాలు అయినా పురోగతి లేదంటే రాష్ట్రంలో చట్టబద్ధ పాలనకు, రాజ్యాంగవ్యవస్థల విధినిర్వహణకు అవకాశం లేదన్న చేదు నిజాన్ని న్యాయవ్యవస్థ విస్మరించకూడదు. జాప్యానికి సిబిఐతోపాటు రాష్ట్ర పోలీసులు, రాష్ట్ర, కేంద్ర పాలకులు కూడా బాధ్యులే. సిబిఐ దర్యాప్తునకు అనేక అడ్డంకులు సృష్టిస్తే దానిపై కేంద్రహోంశాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని సుప్రీంకోర్టు విచారించాలి. ఈ దశలో దర్యాప్తు అధికారిని మార్చడం సమస్యకు పరిష్కారం కాజాలదు. కేసు విచారణ రోజువారీ జరిగేలా ఆదేశాలు ఇవ్వాలి.

–జి.భారతి, ఏలూరుజిల్లా

### ఆర్థికంగా ఆదుకోవాలి

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్–1 ప్రిలిమ్స్, అసిస్టెంట్ఇంజినీర్స్, డిఎఒవంటిపరీక్షాపత్రాలు లీకయి పరీక్షలు రద్దుకావడం దురదృష్టకరం. దీనివల్ల అనేకమంది సీరి యస్ అభ్యర్థులు ఆర్థికంగా, మానసికంగా కుంగిపోయి స్థైర్యం కోల్పోయి ఒక రకమైన నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇలాంటివారికి రాష్ట్రప్రభుత్వం భరోసాకల్పించాలి. అన్ని పనులు వదిలేసి అనేక అప్పులుచేసి ఎంతోవిలువైన సమయం వెచ్చించి టిఎస్‌పిఎస్‌సి పరీక్షలకుహాజరయిన నిరుద్యోగులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి. అలాగే గ్రూప్–1 లాంటి ఉన్నతోద్యోగం సాధించి బంగారు తెలంగాణలో భాగస్వామ్యం కావాలని అనేక మంది ఉద్యోగులు దీర్ఘకాలిక సెలవుపెట్టి గ్రూప్–1 మేయిన్స్ పరీక్షలకు ప్రిపేరయ్యారు. ఇలాంటి వారికి వారి సెలవు కాలాన్ని ఆన్‌డ్యూటీగా పరిగణిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

–శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగాం జిల్లా

### స్వయంకృతాపరాధం!

శాసన మండలి ఎన్నికల్లో ఓటమి తర్వాత రాష్ట్రబిజెపి నేత మాధవ్‌గారుజనసేన, వైకాపాలతో తమపార్టీ సంబంధాలపై వ్యాఖ్యానిస్తూ బిజెపి, వైకాపా ఒక్కటే అన్న ప్రచారం కూడా నష్టం కలిగించిందన్నారు. అలాగే ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలు కూడా ప్రభావం చూపుతున్నాయన్నారు. నిజానికి రాష్ట్ర, కేంద్ర బిజెపినేతల వ్యవహారశైలి రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. ముఖ్యమంత్రి ప్రధానమంత్రిని కలిసిన ఏ సందర్భంలోనూ వాస్తవాలు చెప్పడంలేదు.

–కృష్ణా, ముస్తాబాద, కృష్ణాజిల్లా

# పంచాంగ శ్రవణాన్ని ప్రహసనం చేయొద్దు

**భగవంతుడికంటే ధార్మికంగా నైతికదృఢతత్వంతో ఆధ్యాత్మికతతో, త్యాగనిరతతితో సమర్థతతో, దక్షతతో ఆదర్శజీవనాన్ని సాగించేవారు గొప్పవారని, వారిమాటలను ప్రజలు విశ్వసిస్తారని వ్యాస మహర్షి స్పష్టం చేశారు. మఠాధిపతులు, స్వామీజీలు, సంతులు, పండితులు, విజ్ఞానసంపన్నులు తదితర పెద్దలందరు పెద్దమనసుతో ఆలోచించాలి. రాజకీయనేతల కోసం కొందరు పండితులు, స్వామిజీలుశాస్త్రాల ను కూడా వక్రీకరిస్తున్నారనే అభిప్రాయాలు రానురాను జనంలో బలపడుతున్నాయి. పంచాంగ శ్రవణాలు నేతల మెప్పుకోసం, వారి మన్ననలను పొందేందుకు కొందరు ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరం. ఏదిఏమైనా పంచాంగశ్రవణ పండితులు, స్వామీజీలు, ఇతర పెద్దలందరూ శతాబ్దాలతరబడి అనాదిగా వస్తున్న పవిత్రమైన పంచాంగశ్రవణాన్ని ప్రహసనం చేయడం ఏమాత్రం సమంజసంకాదు.**

దామెర్ల సాయిబాబ

ఏ శాస్త్రమైనా మదించినకొద్దీ కొత్త విషయాలను ఆవిష్కరిస్తుంది. శాస్త్రాలను అధ్యయనం చేసిన పండితులు స్వామిజీలు, పీఠాధిపతులు తదితర వైజ్ఞానిక సంపన్నులు వాటిలోని అంతర్యాన్ని, మారిన కాలమాన పరిస్థితులకనుగుణంగా సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో వాటిల్లోని విషయాలను అందించాలి. అప్పుడే ఆ శాస్త్రాలపైన, వాటిని బోధించే పెద్దలపైన, వాటన్నింటికి మూలమైన దైవంపైన విశ్వాసం మాత్రమే కాదు ఆరాధనాభావం కూడా పెరుగుతుంది. ఇందులో దైవం కంటే ఈ పెద్దల పాత్రే కీలకం. అందుకే వారు ప్రవచించడం, ప్రబోధించడమే కాదు వీలైనంతవరకు ఆచరించిచూపించే విధంగా ఆదర్శప్రాయంగా వారి వేషభాషలు, ప్రవర్తన, వ్యవహారశైలి ఉండాలి. అందుకు భిన్నంగా ఉన్నట్లు ప్రజలుగ్రహిస్తే వారి బోధనలకు విశ్వసనీయత ఉండదు. అందుకే కొందరు మఠాధిపతులకు, పీఠాధిపతులకు, స్వామిజీలకు అపారమైన ప్రజాదరణతో వారి ప్రవచనాలు వినేందుకు తండోపతండాలుగా ప్రజలు తరలివస్తుంటే మరికొందరి స్వామిజీల ప్రసంగాలకు కొన్నిరాజకీయ సమావేశాలకు తరలించినట్లు కూలి జనాన్ని తరలించాల్సి వస్తుంది. వాస్తవంగా భారత్‌లో శాస్త్రాలకు కొదవ లేదు. ఏదిఎప్పుడు ఎలాచేయాలో అనే వివరాలను చాలా స్పష్టంగా శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. దాన్ని అర్థంచేసుకొని అన్వయించుకోవడంలోనే అసలు విషయం దాగి ఉంది. తెలుగు ప్రజలకు ప్రధానమైన పండుగల్లో పవిత్రమైన తెలుగు పండగ ఉగాది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ప్రపంచంలో ఉన్న తెలుగువారందరూపరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతారు. సకల సౌకర్యాలతో అష్టలక్ష్ములతో తులతూగాలని శుభాకాంక్షలు అందచేసుకుంటూ పండుగలు జరుపుకోవడం ఆనవాయితీ. వాస్తవానికి పండుగలు సమాజానికి జీవ ఆధారం. అవి నూతనోత్తేజాన్ని ఇస్తాయనడం కూడా కాదనలేం. గత స్మృతులు గుర్తు తెచ్చుకొని బంధుమిత్రులతో ఆనందంగా గడిపేతొలి పండుగ ఇది. అన్నింటికంటే మించి పల్లె సీమలకు ముఖ్యంగా రైతుల జీవనవిధానంతో ఈ పండుగ కొంతవరకు ముడిపడిఉంది. వ్యవసాయానికి సంబంధించి రైతులు భవిష్యత్ ప్రణాళికలను చేసుకునేందుకు ఈ పండుగ సందర్భంగా పండితులు, స్వామీజీలు, పీఠాధిపతులు చేసే పంచాంగశ్రవణంపై ఆధారపడుతుంటారు. ఉగాదిరోజు తెలుగురాష్ట్రాల్లో మారుమూల గ్రామాల్లో సైతం కొత్త సంవత్సరంలో వర్షాలు ఎలాఉన్నాయి? ఏ పంటలకు అనుకూలం? ఆదాయ వ్యయాల పరిస్థితి, వ్యక్తిగతంగా రాశుల స్థితిగతులు, తదితర విషయాలు ఈ పంచాంగశ్రవణంలో పంచాంగాలు చూసి పండితులు వివరిస్తుంటారు. అందుకోసం గ్రామాల్లో ఉన్న రైతులు ఉగాది రోజు సాయంత్రానికి దేవాలయం వద్దనో, లేదా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దనో సమావేశమై పంచాంగ శ్రవణాన్ని శ్రద్ధాభక్తులతో వింటారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రభుత్వం అధికారికంగానే ఈ పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఒకనాడు ఈ పంచశ్రవణానికి ఎంతో ప్రాముఖ్యత ఉండేది. రాను రాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. పర్యావరణంలో వచ్చిన మార్పుల కారణంగా రుతువులు గతులు తప్పుతున్నాయి. వరుణదేవుడి అడుగులు వాతావరణ శాస్త్రజ్ఞుల అంచనాలకు కూడా అందడం లేదు. దీనికితోడు పంచాంగాలు లెక్కకు మించి వస్తున్నాయి. శాస్త్రం ఒక్కటే అయినా అన్వయించే శాస్త్రజ్ఞుల ఆలోచన, అవసరాలను బట్టి అవి మారిపోతున్నాయి. ఇందులో రాజకీయం ప్రవేశించాక పరిస్థితి మరింత దిగజారిపోయింది. ప్రతియేడాది రాజకీయ పార్టీలకు సంబంధించి పార్టీ ఆఫీసుల్లో ఈ పంచాంగ శ్రవణాలు జరుగుతుంటాయి. మొన్న బుధవారం శోభకృత్ నామ ఉగాది పండుగ నాడు హైదరాబాద్‌లో అధికార పార్టీతోసహా కాంగ్రెస్, బిజెపి, టిడిపి, నాలుగు పంచాంగ శ్రవణాలు జరిగాయి. అధికార పార్టీ బిఆర్ఎస్ అధికారికంగానే రవీంద్రభారతిలో పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేశారు. పలువురు మంత్రులతో పాటు అధికారులు పాల్గొన్నారు. ఈ నాలుగు చోట్ల పండితులు చేసిన పంచాంగ శ్రవణాలను పరిశీలిస్తే ఒకదానికొకదానికి పొంతన ఉండదు. ప్రతిపార్టీకి కొత్త సంవత్సరంలో ఎదురుండదని, అధికారంలో ఉన్నవారు తిరిగి అఖండ విజయం సాధిస్తారని, ప్రతిపక్షంలో ఉన్నవారైతే అధికారంలోకి వచ్చేందుకు అవకాశాలున్నాయని చెప్పారు. శాస్త్రం ఒక్కటే. రకరకాల విన్యాసాలతో, అభినయాలతో కొందరు పండితులు చేసిన, ఇలాంటి శ్రవణాల వల్ల వారి పట్లే కాదు పవిత్రమైన వేదాలు, పవిత్ర గ్రంధాలపై భక్తి, గౌరవాలు

**ఒక్క మాట**

సన్నగిల్లు తున్నాయి, ఇలాంటి పంచాంగ శ్రవణాల వల్ల ప్రజల్లో విశ్వసనీయత తగ్గిపోతున్నది. అందరూ అలానే చేస్తున్నారని చెప్పడంలేదు కాని అధికశాతం ఆ బాటలోనే పయనించడం దురదృష్టకరం. ప్రజా ప్రభువులను ప్రసన్నం చేసుకోవడానికి ఎన్నో మార్గా లున్నాయి. కానీ అత్యంత పవిత్రమైన శాస్త్రాన్ని వాడుకోవడం ఏ మాత్రం ధర్మం కాదు. ముఖ్యంగా హిందుమత సంప్రదాయాల ను, దైవాలను విశ్వసించేవారిలోఎలాంటి ప్రభావం చూపుతున్నా యో పండితులు, స్వామిజీలు ఆలోచించాలి. ఏదో విమర్శల కోసమో, తప్పుపట్టడం కోసమో ఇది రాయడం లేదు. క్షేత్రస్థాయిలో సామాన్యుల భావాలను, వాస్తవ పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమే ఇది. సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరుగుతున్నా, మరెంత అభివృద్ధి సాధిస్తున్నా అంతకు రెట్టింపు స్థాయిలో పెరు గుతున్న మానసిక ఒత్తిడిల నుంచి బయటపడి ప్రశాంతత కొరకు దైవం పట్ల మొగ్గుచూపేవారి సంఖ్య పెరుగుతున్నది. గతంలో ఆరుపదులు దాటినవారు మాత్రమే గుడికి వెళ్లేవారు. వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్నాపెద్ద అందరూ దేవాలయాలకు వెళ్లుతున్నారు. దేవునికి సమర్పించుకునే కానుకలు ఏమేరకు సద్వినియోగం అవుతున్నాయో అనే అనుమానాలు పట్టించుకోకుండా కోట్లాది రూపాయలు సమర్పించుకుంటున్నారు. మరొకపక్క దేవుడి సొమ్మును భోంచేసేవారు తక్కువ సంఖ్యలో లేరు. దేవుడి సొమ్మును దొంగలించిన వారు భూములను ఆక్రమించిన వారు ఎదుర్కొనే బాధలను కశ్యపశాస్త్రం వెల్లడిస్తున్నది. సంసారమగ్నుడైన మానవుని మనోవ్యాకులతలను పోగొట్టేందుకు సుఖదుఃఖాలను సమానంగా చూసేందుకు, పాప పుణ్యాలను వివరించి వాటి వల్ల సంభవించే ఫలితాలు తెలిపి సన్మార్గంలో నడిపేందుకు సనాతన ధర్మకర్మిష్టులైన మన పూర్వీకులు ఎన్నో గ్రంథాలు రచించారు. సామాన్యులకు సైతం అర్థమయ్యేరీతిలో తత్వరరహస్యాలతో ఎన్నో ఇతిహాసాలు అందించారు. వీటి ప్రామాణికతను, ప్రాముఖ్యతను వివరించి వాటి పరమార్థం ప్రజలకు అందించడంలో ఈ పెద్దలు పోటీపడాలి. అందుకే వారు ఎంతో సమన్వయశీలురుగా, నియమనిష్టపరులుగా, ఆదర్శప్రాయులుగా, పూజ్యనీయులుగా ప్రజలకు కన్పించాలి. అంతేకాదు వారి ప్రవచనాలు సామాన్యమానవులను ముఖ్యంగా రాజకీయనేతలను సాక్షాత్తు శ్రీరాముడు వంటి దైవాలతో పోల్చితే వారి గౌరవమే వారే దిగజార్చుకున్నట్ల వుతుందనే విషయాన్ని వారు గుర్తుంచుకోవాలి. భగవంతుడ్ని మెప్పించ గల్గిన నిజమైన, నిస్వార్ధ, నిరాడంబర భక్తులు ఎవరైనా ఈ కలియుగంలో ఉంటే పోల్చడం కొంతవరకు సమంజసం కావచ్చేమోకానీ అలాంటి వ్యక్తులు కానీ, పరిస్థితులు కాని దుర్భిణి పెట్టి వెతికినా కన్పించరు. భగవంతుడికంటే ఆచరించిచూపించే నిజమైన భక్తులే గొప్పవారనే విషయాన్ని భారతంలోని వ్యాసుడు చాలాస్పష్టంగా పేర్కొన్నారు. కురుక్షేత్ర సంగ్రామంలో విజయం సాధించి పాండవులకు రాజనీతి బోధించమని అంపశయ్యపై ఉన్న భీష్మాచార్యులను సాక్షాత్తు శ్రీకృష్ణుడు అభ్యర్థించాడు. తాను మరణానికి చేరువలో ఉన్నానని, నోరు రావడం లేదని, జ్ఞాపక శక్తి లేదని, ఈ దశలో తాను ఏమీ చెప్పలేనని, భీష్ముడు నిస్సహాయత వ్యక్తం చేశాడు. నీకు జ్ఞాపక శక్తితోపాటు అన్నిశక్తులను ఇస్తున్నాను నీ మనువలకుధర్మప్రబోధం చేయమని శ్రీకృష్ణుడు కోరాడు. ఆ శక్తులన్నీ నాకు ఇచ్చి నాతో చెప్పించే కంటే సాక్షాత్తు భగ్వత్‌స్వరూపుడు వైన నీవే అదేదో చెప్పొచ్చు కదా అని భీష్ముడు సందేహం వెలబెట్టాడు. కురుక్షేత్ర సంగ్రామం ప్రారంభం కానున్న సమయంలో అర్జునుడికి భగద్గీత బోధించాను, అతనికి కొంచెం కూడా అర్థమైనట్లు కన్పించలేదు. నీ నూటయాభై సంవత్సరాల అనుభవం ఆదర్శం, త్యాగం, జీవనశైలితో శాస్త్రాన్ని వడబోసి బోధిస్తే నమ్మకం కలుగుతుందని, వారు ఆచరిస్తారని శ్రీకృష్ణుడు స్పష్టం చేశారు. భగవంతుడి కంటే ధార్మికంగా నైతిక దృఢతత్వంతో ఆధ్యాత్మికతతో, త్యాగనిరతతితో సమర్థతతో, దక్షతతో ఆదర్శజీవనాన్ని సాగించేవారు గొప్పవారని, వారి మాటలను ప్రజలు విశ్వసిస్తారని వ్యాసమహర్షి స్పష్టం చేశారు. మఠాధిపతులు, స్వామిజీలు, సంతులు, పండితులు, విజ్ఞానసంపన్నులు తదితర పెద్దలందరు పెద్దమనసుతో ఆలోచించాలి. రాజకీయ నేతల కోసం కొందరు పండితులు, స్వామిజీలు శాస్త్రాలను కూడా వక్రీకరిస్తున్నారనే అభిప్రాయాలు రానురాను జనంలో బలపడుతున్నాయి. పంచాంగ శ్రవణాలు నేతల మెప్పుకోసం, వారి మన్ననలను పొందేందుకు కొందరు ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరం. ఏదిఏమైనా పంచాంగ శ్రవణ పండితులు, స్వామీజీలు, ఇతర పెద్దలందరూ శతాబ్దాల తరబడి అనాదిగా వస్తున్న పవిత్రమైన పంచాంగ శ్రవణాన్ని ప్రహసనం చేయడం ఏమాత్రం సమంజసంకాదు. ●

# నిరుద్యోగులకు భరోసా ఇవ్వడమే ప్రభుత్వ బాధ్యత!

రావుల రామ్మోహన్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో 2014లో నియామకాల ప్రక్రియను సజావుగా ముందుకు తీసుకుపోవడానికి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ఏర్పాటు చేసి 2015లో బోర్డులో పూర్తిస్థాయిలో సభ్యులను నియమించారు. 2015 నుండి 2018 వరకు వివిధ నోటిఫికేషన్లు జారీచేసిన టిఎస్‌పిఎస్సీ దాదాపు 34వేల ఉద్యోగాలు సాఫీగానే భర్తీ చేశారు. చిన్నచిన్న లోపాలు తప్పితే ఎక్కడా పెద్దగా వివాదాలు లేకుండా నియామక ప్రక్రియ పూర్తి చేసి ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు ఆదర్శంగా నిలిచారు. గురుకుల, టిఆర్టి, గ్రూప్–2, గ్రూప్–4, ఫారెస్ట్ విభాగం, సాఫ్ట్‌నర్స్, వాటర్ గ్రిడ్, స్టాటికల్ ఆఫీసర్స్, హాస్టల్ వెల్ఫేర్ తదితర పరీక్షలు నిర్వహించి నియామక ప్రక్రియ పూర్తి చేశారు. పోలీసు డిపార్ట్‌మెంట్ విభాగాల్లో 2015, 2018లో కలిపి26వేల ఉద్యోగాలు భర్తీచేశారు. 2018లో గురుకుల బోర్డు ద్వారా నాలుగువేల గురుకుల టీచర్లను భర్తీ చేశారు. ఇతర సంస్థలు మరో పదివేల ఉద్యోగాలుభర్తీ చేశారు. 2015 నుండి 2018 వరకు అన్నిరకాల ప్రభుత్వ ఉద్యోగాలు కలిపి నోటిఫికేషన్లు జారీచేసి పరీక్షల ద్వారా దాదాపు 70వేల ఉద్యోగాలు భర్తీ చేశారు. 2018 డిసెంబర్‌లో జరిగినసాధారణ ఎన్నికలలో విజయం సాధించి రెండవసారి అధికారం చేపట్టిన టిఆర్ఎస్ 2022 మార్చి8వరకు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ల గూర్చి మాటే మర్చిపోయింది. 2022 మార్చి 9 అసెంబ్లీలో సిఎం తన ప్రసంగంలో 80వేల ఉద్యోగాలను భర్తీ చేయడానికి వెంట వెంటనే నోటిఫికేషన్లు జారీ చేస్తామని వార్షిక క్యాలెండర్ ఇస్తా మని పేర్కొన్నారు. ఈ ప్రకటనతో 30లక్షల మంది నిరుద్యో గులు పుస్తకాలతో కుస్తీపట్టారు. మొత్తం40లక్షల మంది అప్లయ్ చేశారు. అభ్యర్థులు ఫీజుల రూపంలో మొత్తం 12వందల కోట్ల రూపాయలు చెల్లించారు. 80వేల ఉద్యోగాలలో భాగంగా ఇప్ప టివరకు 60వేల ఖాళీలకు ఆర్థికశాఖ అనుమతి ఇచ్చి 45వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీచేసి కొన్నిరకాల పరీక్షలు నిర్వ హించి, మరికొన్ని పరీక్ష తేదీలు పెండింగ్‌లో పెట్టారు. ఇంకా 20వేల ఉద్యోగాలకు ఆర్థికశాఖ అనుమతి ఇవ్వలేదు. అభ్యర్థుల ఆశలపై నీళ్లు చల్లిన టిఎస్‌పిఎస్‌సి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి నియామక ప్రక్రియను పబ్లిక్ సర్వీస్ కమిషన్ త్వరగా పూర్తిచేస్తారని నిరుద్యోగులు భావించారు. నిరుద్యోగులతోపాటు కొంత మంది ఉద్యోగులు కూడా సెలవులు పెట్టి కుటుంబాలకు దూరంగా ఉంటూ ఉన్నతమైన ఉద్యోగాలకోసం గతసంవత్సరం నుండి వివిధ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు. అంతా సాఫీగా అవుతుంది అనుకుంటున్న సమ యంలో టిఎస్‌పిఎస్‌సిలో పనిచేసే ఉద్యోగులే పరీక్ష పేపర్లు లీక్ చేయడం, నిర్వహించిన నాలుగు రకాల పరీక్షలురద్దు చేయడం, జరగబోయే మరికొన్ని పరీక్ష తేదీలు రద్దు చేయడంతో అన్నిరకాల పరీక్షలకి ప్రిపేర్ అవుతున్న 40లక్షలమందిఅభ్యర్థుల గుండెలు పలిగాయి. కుదుపునకు లోనైన నిరుద్యోగులకుబలమైన భరోసాఇచ్చే బాధ్యత ఇప్పుడు టిఎస్‌పిఎస్‌సితోపాటుప్రభుత్వం, అన్నిరకాల పార్టీలు సంస్థలుతీసుకోవాలి. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లోపు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలి. గత సంవత్సరం నుండి ఆర్థికంగా నష్ట పోయిన నిరుద్యోగులకు నిరుద్యోగభృతి చెలిస్తేరాబోయే పరీక్షల ప్రిపరేషన్‌కి ఆర్థికపరంగా కొంత ఉపశమనం కలుగుతుంది. ●

# సింగరేణి ఎన్నికల నిర్వహణలో జాప్యమెందుకు?

వి.రత్నాకర్ రావు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2017 అక్టోబర్ 5న సింగరేణిలో కార్మిక సంఘాలకు 6వ విడత ఎన్నికలు జరిగినవి. ఈ ఎన్నికల్లో రెండోసారి టిబిజికెఎస్ అధికార టిఆర్ఎస్ పార్టీని ఉపయోగించుకొని చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాల ప్రక్రియను వెంటనే పునరుద్ధరించి నియామకాలు చేపిస్తామని వాగ్దానాలు చేసి గెలిచింది. తిరిగి ఎన్నికలు 2019లో జరగాల్సి ఉండగా గుర్తింపు సంఘం ఆమోద పత్రం సుమారు ఆరు నెలల ఆలస్యంగా 2018 ఏప్రిల్‌లో ఇచ్చారని అప్పటి నుంచి రెండేళ్ల కాల పరిమితి లెక్కించాలని గుర్తింపు కార్మిక సంఘం పట్టుబట్టింది. అనంతరం కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో రెండేళ్లపాటు ఎన్నికలు జరగలేదు. కొవిడ్–19 తగ్గాక కూడా సింగరేణి ఎన్నికలు నిర్వహించలేదు. సింగరేణి సంస్థలో సుమారు 25 సంవత్సరాల క్రితం మొదట 1998లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. ఇప్పటివరకు ఆరుసార్లు నిర్వహించగా 1998లో తొలిసారి, రెండవసారి 2001లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ విజయం సాధించింది. 2003లో జరిగిన 3వసారి ఎన్నికల్లో ఐఎన్‌టియుసి గెలిచి నాలుగేళ్లపాటు కొనసాగింది. 2007లో 4వసారి జరిగిన ఎన్నికల్లో ఏఐటియూసి తిరిగి 3వ సారి విజయం సాధించింది. 2012లో తెలంగాణ వాదం ఎక్కువగా ఉండటం సింగరేణి కార్మికులు కూడా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొంటున్న నేపథ్యంలో 5వ సారి జరిగిన ఎన్నికల్లో టిబిజికెఎస్ విజయం సాధించి నాలుగేళ్లు సాగింది. తిరిగి ఆరోసారి 2017లో గెలిచిన టిబిజికెస్ కరోనా పేరుతో కొంతకాలం ఆ తర్వాత ఎన్నికలు వాయిదా వేస్తూ వస్తుంది. ప్రస్తుతం సింగరేణిలో 43వేల మంది పర్మిట్ కార్మికులు పనిచేస్తున్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత 20వేలమంది పర్మినెంట్ కార్మికులు ఉద్యోగాలు కోల్పోవడం లేదా రిటైర్ అవ్వడం జరిగింది. కొత్తగా రిక్రూట్మెంట్ లేదు. కాంట్రాక్టు కార్మికులు 10వేల నుండి 33వేలకు చేరుకున్నారు. ఆరు జిల్లాల్లో 11 ఏరియాల వారీగా విస్తరించి ఉంది. 2018లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఈ ప్రాంతంలో బాగా లబ్ధిపొందింది. తిరిగి ఎన్నికలు జరిపితే రాబోయే అసెంబ్లీఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో, సింగరేణి గుర్తింపు ఎన్నికల నిర్వహణపై బిఆర్ఎస్ సర్కార్ ఆచితూచి వ్యవహరిస్తుంది. టిబిజికెఎస్ యూనియన్ పనితీరుపై అధికార పార్టీ చేపట్టిన ఇంటర్నల్ సర్వేలో యూనియన్ పట్ల కార్మికుల్లో అసంతృప్తి ఉన్నట్లుతేలడంతో సర్కార్ ఇన్నాళ్లుగా ఎన్నికలపై నాన్చుడు ధోరణి అనుసరిస్తూ వస్తుంది. సర్కార్ కనుసన్నలలో ఉంటున్న సింగరేణి యాజమాన్యం సైతం ఎన్నికల నిర్వహణ వల్ల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలుగుతుందంటూ సాకు చూపుతూ వచ్చింది. సింగరేణిలో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ అన్ని కార్మిక సంఘాలు జెఎసిగా ఏర్పడి ఆందోళనలు చేపట్టాయి. కార్మిక సంఘాల ఒత్తిడితో కేంద్ర కార్మిక శాఖ రంగంలోనికి దిగి



అన్ని యూనియన్ల సభ్యత్వాలతోపాటు ఎన్నికల ముందు తీసుకోవలసిన చర్యలను పర్యవేక్షించింది. సింగరేణి ఎండి శ్రీధర్ 2022జూన్ 8న రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లెటర్ రాశారు. అయితే కొవిడ్‌తోపాటు సింగరేణి ఎలక్షన్ల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై చూపితే ఇబ్బంది పడాల్సివస్తుందని భావించిన రాష్ట్ర సర్కార్ ఎన్నికలను వాయిదా వేయించాలనే పరిస్థితులు వెతుకుతున్నది. సింగరేణి మేనేజ్‌మెంట్ కూడా ప్రభుత్వానికి అనుకూలంగానే వ్యవహరిస్తుంది. సింగరేణిలో గుర్తింపు ఎన్నికల జాప్యంపై సంస్థ సిఎండి, ఆర్ఎల్‌సి, సిఎల్‌సిలను ప్రతివాదులుగా పేర్కొంటూ ఏఐటియూసి యూనియన్ 2022ఆగస్టు4న హైకోర్టును ఆశ్రయించింది. మూడుసార్లు వాదనలు విన్న న్యాయస్థానం మూడు నెలలో ఎన్నికలు నిర్వహించాలని చెప్పింది. అయినా సింగరేణి మేనేజ్‌మెంట్ ఎన్నికలకు సిద్ధంగాలేకపోవడంతో తిరిగి కన్‌టెంప్ట్ ఆఫ్ కోర్టుకు వెళ్లాలని ఏఐటియుసి నిర్ణయించింది. హైకోర్టు ఆదేశాలున్న నేపథ్యంలో ఈనెల మార్చి 13న హైదరాబాద్‌లో అన్ని కార్మిక సంఘాలతో సెంట్రల్ డిప్యూటీ లేబర్ కమిషన్ అధ్యక్షతన సమావేశమై సమీక్షించింది. ఈ సమావేశానికిసింగరేణి యాజమాన్యం రిజిస్టర్ కాబడి ఉన్న 13 కార్మిక సంఘాల ప్రతినిధులను ఆహ్వానించి సింగరేణి ఎన్నికల నిర్వహణ కోసం అభ్యంతరాలు, సలహాలు, సూచనలు తెలియచేసేందుకు సమావేశంలో చర్చ జరిగింది. ఈ సమావేశంలో యాజమాన్యం మార్చి, ఏప్రిల్, మే నెలలో బొగ్గు ఉత్పత్తికి డిమాండ్ ఉంటుందని ఈ కాలంలో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని తెలిపింది. కార్మిక సంఘాల ప్రతినిధులు మార్చి ఆఖరిలో ఉత్పత్తి డిమాండ్ తగ్గుతుందని వెంటనే ఎన్నికల నిర్వహణ తేదీలు ప్రకటించి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం, కార్మిక సంఘాల వాదనలు విన్న ఆర్ఎల్‌సి తిరిగి ఏప్రిల్2న సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అందులో ఎన్నికల నోటిఫికేషన్‌పై చర్చించినిర్ణయాన్ని ప్రకటిస్తానని తెలిపారు. యాజమాన్యంపై ఒత్తిడి చేసి వేసవి కాలంలో ఎలక్ట్రిసిటితోపాటు బొగ్గు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని సాకు చూపిస్తూ సింగరేణిలో ఎన్నికల నిర్వహణ కొంతకాలంపాటు వాయిదా వేయాలని అందుకు సమయం కావాలని ఈనెల మార్చి 17న హైకోర్టును ఆశ్రయించింది. దీని వెనకాల సర్కార్ రాజకీయ కోణంతో ఆలోచిస్తే వచ్చే 8మాసాలలో రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఏదో కారణం చూపుతూ ఎన్నికలు అయ్యేంతవరకు వాయిదా వేయించాలని కోరుకుంటుంది. దీనిపై హైకోర్టు ఇరువురి వాదనలు వినడానికి ఏప్రిల్ 2న వాయిదా వేసింది. 2017లో జరిగిన ఎన్నికలో టిబిజికేఎస్ ఇచ్చిన హామీలను అమలుచేయడంలో ఘోరంగా విఫలమైంది. కారుణ్య నియామకాల ప్రక్రియను యాజమాన్యంతో కలిసి కొన్ని షరతులతో పునరుద్ధరించినప్పటికీ కార్మికులలో ఆ సంఘంపట్ల తీవ్ర వ్యతిరేకత పవనాలు వీస్తున్నాయి. 2019లో నిర్వహించాల్సిన ఎన్నికలు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ యాజమాన్యం అధికార పార్టీ సంఘానికి తలొగ్గి ఎప్పటికప్పుడు ఏదో సాకు చూపుతూ వాయిదాలు వేస్తూ వస్తున్న నేపథ్యంలో ఏప్రిల్, మే నెల అనుకూల వాతావరణం ఉంటుందని ఎన్నికలు నిర్వహించాలని కార్మిక సంఘాలు జేఎసిగా డిమాండ్ చేస్తున్నాయి. ●

(రచయిత: ఏఐటియుసి సీనియర్ నాయకులు)

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

విజయవాడ వార్త



# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

**గుంటూరు విద్య, మార్చి 24, ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో చెన్నైలోని ఒమేగా హెల్త్‌కేర్,రాజమండ్రిలోని ఒరియన్ సోల్యూషన్స్ సంయుక్తంగా శుక్రవారం నిర్వహించి మెడికల్ కోడర్స్ జాబ్ మేళాకు విశేష స్పందన లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.మేళాకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం అధ్యక్షత వహించి వివిధ సంస్థల నుంచి వచ్చేన హెచ్ఆర్ మేనేజర్ విజయన్‌శేఖర్,ధరుణ్,కె.వికాస్ మరియు టీనాలను సాధరంగా స్వాగతించారు.వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్ మాట్లాడుతూ జాబ్‌మేళాకు వివిధ కళాశాలల నుండి విచ్చేసిన విద్యార్థులకు ఆయా ఫార్మసీ కళాశాలల యాజమాన్యానికి తమ ధన్యవాదాలు తెలిపారు.ఇంటర్వ్యూల్లో మొత్తం 163మంది విద్యార్థులు పాల్గొనగా,100మంది విద్యార్థులు రాత పరీక్షలో ఉత్తీర్ణత పొందారు.

# 'డయల్ యువర్ పోలీస్ కమీషనర్'కు 9 అర్జీలు



**విజయవాడ క్రైం,మార్చి 24,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమంలో సిపి క్రాంతి రాణా టాటా ప్రజల నుండి ఫోన్ ద్వారా 9 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో ట్రాఫిక్ సమస్యలు,అసాంఘిక శక్తులు,కుటుంబ కలహాలు,ఆర్థిక నేరాలు,స్థలం తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులను అందుకున్న ఆయన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో వాటిని పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

# సిఎంని కలసిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట,మార్చి24,ప్రభాతవార్త:** శాసనమండలి సభ్యునిగా ఎంఎల్ ఎల కోటాలో ఎన్నికైన మర్రి రాజశేఖర్ శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలసి ధన్యవాదాలు తెలిపి బొకే అందచేశారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి మర్రి రాజశేఖర్‌ను అభినందించారు. గురువారం జరిగిన ఎన్నికలలో ఈమేరకు ఎన్నికల అధికారినుంచి ఎమ్మెల్సీగా గెలుపొందిన డిక్లరేషన్ పత్రాన్ని రాజశేఖర్ అందుకున్నారు. కాగా రాజశేఖర్ జీవిత విశేషాలు ఇలా ఉన్నాయి. శాసనసమండలి సభ్యుడిగా ఎన్నికైన మర్రి రాజశేఖర్ జన్మస్దలం ప్రత్తిపాడు మండలం తిక్కిరెడ్డిపాలెం గ్రామంలో రామలింగయ్య, హైమావతి దంపతులకు 15 ఆగస్ట్ 1957లో జనిమ్మంచారు. వీరు గుంటూరు ఎసి కాలేజీలో బిఎఎల్ఎల్‌బి చదివి న్యాయవాదిగా స్దిరపడ్డారు. వీరికి మాజీ శాసనసభ్యుడు సోమేపల్లి సాంబయ్య కుమార్తె లలితతో వివాహం అయినది. మర్రి రాజశేఖర్‌కు కుమార్తె, కుమారుడు ఉన్నారు. మర్రి శ్రీనాథ్, హిమబిందు. 2004



మర్రి రాజశేఖర్‌కు శాసనమండలి సభ్యుడిగా గెలిచిన డిక్లరేషన్ పత్రాన్ని అందిస్తున్న ఎన్నికల అధికారులు

ఎన్నికలలో చిలకలూరిపేట నియోజకవర్గానికి ఇండిపెండెంట్ అభ్యర్ధిగా శాసనసభకు పోటీచేసి గెలుపొందారు. 2004నుండి 2009 వరకు నియోజకవర్గ శాసనసభ్యునిగా పనిచేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశిస్సులతో 2008లో తిరుమల తిరుపతి దేవస్దానం పాలకమండలి సభ్యునిగానియమించ బడ్డారు. అదేవిధంగా వైఎస్ఆర్ ఉద్యానవన యూనివర్సిటి పాలకమండలి సభ్యులుగా కూడా పనిచేశారు. 2009వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీచేసి ఒటమి చెందారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి అత్యంత విధేయుడిగా ఉంటూ 2014లో చిలకలూరిపేట శాసనసభ్యుడిగా పోటీచేసి ఒటమిచెందారు. వైఎస్ఆర్ పార్టీలో చేరిన 6నెలలకే ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. 2018వరకు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షపదవి భాద్యతలు చేపట్టారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీహోదాపై రాష్ట్రస్థాయి చట్టం వేయాలి

**గుంటూరు విద్య, మార్చి 24, ప్రభాతవార్త :** క్రైస్తవ ముస్లీం మతాల స్వీకరించిన ఎస్సీలకు,ఎస్సీ హోదా కల్పించాలని అందుకు అవసరమైన రాష్ట్రస్థాయి చట్టం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించాలని కోరుతూ శుక్రవారం శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజుకు,స్పీకర్ తమ్మినేని సీతారామ్‌కు ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేల సంతకాలు చేసిన వినతి పత్రాలు ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజ సుందరబాబు ఆధ్వర్యంలో పలు దళిత,దళిత క్రైస్తవ సంఘాలు అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ గోళ్ళమూడి మండలి చైర్మన్,శాసనసభ చైర్మన్‌లతో సమస్యను వివరిస్తూ,రాజ్యాంగం ఆర్టికల్ 341 ఎస్సీలంటే ఎవరో స్పష్టం చేస్తుందని అందు మతంతో సంబంధం



లేకుండా ఎస్సీ కులాల జాబితా ఉందని,కానీ క్రైస్తవ,ముస్లీంల మతాల వ్యాప్తిని అడ్డుకునేందుకు 1950లో హిందూమతంలో ఉన్న ఎస్సీలే ఎస్సీలంటూ,రాజ్యాంగం ఆర్టికల్ 341,25లకు విరుద్దంగా రాష్ట్రపతి ఉత్తర్వులు తెచ్చిందని,దీనివల్ల ఎస్సీలు సమాజంలో అన్ని విధాలుగా ఇబ్బందులు పడుతూ నష్టపోతున్నారని వివరించారు.కేంద్రం మతోన్మాదంతో ఎస్సీలకు మత స్వేచ్ఛ లేకుండా చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వమైనా రాష్ట్రస్థాయిలో క్రైస్తవ ఎస్సీలకు,ఎస్సీ హోదా కల్పిస్తూ ఓ చట్టం చేయాలన్నారు.చైర్మన్,సభాపతి ఇరువురూ ప్రభుత్వానికి వినతిపత్రం పంపుతామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలోమద్దు ప్రేమ జ్యోతిబాబు(క్రైస్తవ హక్కుల పరిరక్షణ కమిటి),కందుల దినమణి రాజు(ఎమ్మార్పిఎస్),టి.గాబ్రియేల్(ఐక్య) డొక్కా జార్జి(నవ్యాంధ్ర దళిత బహుజన సంక్షేమ సంఘం), బందారు అరుణ్‌కుమార్(మానవతా పరిచర్య సేవా సంఘం)పాల్గొన్నారు.

# 26న అవగాహన...లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, మార్చి 24, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో భాగంగా ఈవారం కిడ్నీ,మూత్ర సంబంధిత వ్యాధులపై సభ ఏర్పాటుచేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.మార్చి 26 ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభకు ప్రముఖ యూరాలజిస్ట్ జ్ఞానప్రకాష్ పాల్గొంటారన్నారు.ఈ ఆరోగ్యసభలో అందరూ పాల్గొనాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# బెంజి సర్కిల్ జంక్షన్ అభివృద్ధికి చర్యలు

## -అధికారులకు మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 24,ప్రభాతవార్త:** బెంజి సర్కిల్ జంక్షన్ ఓవర్ బ్రిడ్జి దిగువున గ్రీనరీ లేని చోట గ్రీనరీని ఏర్పాటు చేయాలని అభివృద్ధికి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ ఉద్యానవన శాఖాధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగర పర్యటనలో భాగంగా ఆయన అధికారులతో కలిసి బెంజి సర్కిల్ జంక్షన్‌లో ఏర్పాటు చేస్తున్న పబ్లిక్ పింక్ టాయిలెట్స్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. టాయిలెట్స్ పనులు త్వరగా పూర్తి చేయాలని, ఇంకా ఏమైనా చిన్న చిన్న పనులు ఉంటే వాటిని కూడ చేపట్టి పూర్తిచేయాలని ఆదేశించారు. టాయిలెట్స్ పరిసరాల్లో మొక్కలు ఏర్పాటు చేసి పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. బెంజి సర్కిల్ జంక్షన్‌లో కొత్త ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగువన ఏర్పాటు చేసిన గ్రీనరీ అభివృద్ధిపర్చడంతో పాటుగా జంక్షన్ నందు పూర్తి స్థాయిలో పచ్చదనం పెంపొందించే విధంగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఉద్యానవన శాఖాధికారులను ఆదేశించారు. పాత ఫ్లై



కమీషనర్(ప్రాజెక్ట్స్) కెవి సత్యవతి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఎస్ఎన్ ప్రసాద్,ఏడిహెచ్ శ్రీనివాసు,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్,శానిటరీ ఇనస్పెక్టర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జగత్ గురువు జయంతి:

## కులమతాలకు అతీతంగా లంగర్ షరీఫ్

**ఎ కొండూరు, మార్చి 24, ప్రభాతవార్త :** ఇరాక్ దేశంలో వేంచేసి ఉన్న హుజూర్ హాజరత్ బాగ్దాద్ షరీఫ్ జగత్ గురువు పీరానెపీర్ బడేపీర్ గౌసెపాక్ మహాత్ముల జన్మదిన వేడుకలను ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎఎంటికె దర్బార్, బాబె - ఎ - బాగ్దాద్ షరీఫ్‌లో నఖీబుల్ ఔలియా నిరతాన్నదాత హాజరత్ మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా (ర.అ) వారి దివ్య ఆశీస్సులతో దర్బార్ దర్గా పీఠాధిపతి పీర్‌జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ తాజ్ ఖాదరీ గురువారం రాత్రి భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కులమతాలకతీతంగా దర్బార్ వచ్చిన భక్తులకు లంగర్ షరీఫ్ పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి, ఖాజా మొహియుద్దీన్, ప్రముఖ వాస్తు శాస్త్రనిపుణులు, దైవజ్ఞ ఎంఎస్ జాఫర్ నాదిఖ్, తాజ్ ఖాదర్ బాబు, బొగ్దాది తదితరులు పాల్గొని లంగర్ షరీఫ్ నిర్వహించి, కేక్ కట్ చేసి భక్తులకు పంపిణీ చేశారు. అంతకు ముందు నఖీబుల్ ఔలియా అతావుల్లా బాబా (ర.అ.) దివ్య సమాధిని సందర్శించి



చాదర్, ఈతర్, పూలు సమర్పించి బాబా వారి దివ్య సమాధి వద్ద ప్రత్యేక దువా చేసి బాబా వారి దివ్య ఆత్మకు శాంతి చేకూరాలని దువా చేశారు.

# ఘనంగా ఎంపి 'గల్లా' జన్మదిన వేడుక

**గుంటూరు, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. బృందావన్ గార్డెన్స్ ఎంపి కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో నేతలు బర్త్‌డే కేక్‌ను కట్ చేసి అభినందనలుతెలిపారు.. కార్యక్రమంలోతెనాలి శ్రావణ్‌కుమార్, కోవలమూడి నాని, మహమ్మద్ నశీర్, నాయకులు మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని సమస్యలపై పార్లమెంట్‌లో ఎప్పటికపుడు గళం విప్పుతూ గుంటూరును అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న ఎంపి గల్లాగారు ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. పట్టభద్రుల ఎన్నికల్లో , ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థులు విజయం సాధించిన సందర్భంగా అభినందనలుతెలిపారు. గుంటూరు సిటీ పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్, దాసరిరాజా మాస్టారు, మద్దిరాల మ్యానీ,





అన్నాబత్తుని జయలక్ష్మి, తెలుగు యువత హరీష్, మార్కండేయ, జ్యోతుల మురళి, వేములపల్లి, శ్రీరామ్ ప్రసాద్, సుఖావసి శ్రీనివాస్, చిట్టిబాబు, రావిపాటి సాయికృష్ణ, కొమ్మినేని కోటేశ్వరరావు, మానం శ్రీనివాస్, గోళ్ల ప్రభాకర్, మైనార్టీ నేత నజీర్, పూర్ణచంద్రరావు, రాష్ట్ర తెదేపా నేతలు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అమరావతి రాజధాని పరిరక్షణ సమితికి శ్రీ వెంకటేశ్వర వాకింగ్ ట్రాక్ అధ్యక్షుడు వేములపల్లి విఠల్ రూ.50వేల విరాళం అందించారు.

# గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గం

**బాపట్ల.మార్చి24,ప్రభాతవార్త :** గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గం అని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పశు వ్యాది టీకాల నియంత్రణకార్యక్రం సందర్భంగా బ్రోచర్‌లను శుక్రవారం అవిష్కరించారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ జిల్లాలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఈ నెల 25వ తేది నుంచి ఏప్రియల్ 24వ తేది వరకు నిర్వహించటం జరుగుతుందన్నారు.4 నెలల వయస్సు దాటిన ప్రతి పశువుకు ఈ టీకాలు చేయించలన్నారు.



గాలికుంటు వ్యాధి నివారణ టీకాల బ్రోచర్‌లను అవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

జిల్లాలోని 25 మండలాల్లో 75 టీములను ఏర్పాటు చేసి 411 సిబ్బందితో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇప్పటికే 3.38,650 దోసుల టీకాలను పశు వైద్యశాలలకు అందించటం జరిగిందన్నారు. ఈ వ్యాది అఫ్తో వైరస్ వలన సంబవిస్తుందన్నారు. గాలీ,నీరు ,అహారం ద్వారా ఈ వ్యాధి త్వరితగతిన వ్యాప్తి చెందుతుందన్నారు.ఈ వ్యాధి వలన పాల ఉత్పత్తి పని సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడం వలన రైతుకు ఆర్థిక నష్టం కలుగుతుందన్నారు. లేగదూడలలో మరణాలు సంభవిస్తాయన్నారు. గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం ద్వారా వ్యాది నుంచి పశువులను రక్షించటం ద్వారా పాల ఉత్పత్తి తగ్గుదలను నివారించవచ్చునన్నారు. ఇప్పటికే 30 రౌండ్లలో ఈ టీకాలను వేసి ప్రస్తుతం 31 వ రౌండ్ టీకాలు వేయటం జరుగుతుందన్నారు. 2025 వ సంవత్సరానికి ఈ వ్యాధిని నివారించి 2030 నాటికి దేశంలో వ్యాధిని శాశ్వతంగా నిర్మూలించటం కోసం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పదకము ద్వారా ఈ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. అందువలన రైతులందరూ పశు సంవర్ధక శాఖ సిబ్బంది వచ్చినపుడు వారికి సహరించి పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధకశాఖ జెడి హనుమంతరావు ,తదితరులు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబునాయుడు నివాసంలో

# టిడిపి విజయోత్సవసభ

**చిలకలూరిపేట,మార్చి24,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా టిడిపి బీసి మహిళ పంచుమర్తి అనురాధ విజయం సాధించడంతో శుక్రవారం నారా చంద్రబాబు నాయుడు నివాసంలో జరిగిన విజయోత్సవ వేడుకలలో



మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు గారి నివాసంలో చంద్రబాబునాయుడు కేక్ కట్‌చేసి ప్రత్తిపాటికి, తదితర నాయకులకు కేక్ తినిపించారు. ఈ సందర్బంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ చేనేత సామాజిక వర్గానికి చెందిన పంచుమర్తి అనురాధ గారు, ఉక్కు మహిళగా తెలుగుదేశం పార్టీ కష్టకాలంలోనూ ఎనలేని సేవల అందించారన్నారు. ఆమె ఎమ్మెల్సిగా గెలవటం తెలుగుదేశం పార్టీకి గర్వకారణమని అన్నారు.

# అనిశెట్టి -పినిశెట్టిల సాహిత్యం సామాజిక మార్పునకు దోహదం: విసి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి24, ప్రభాతవార్త:** తెలుగుసాహిత్యం ద్వారా సామాజికంగా ఎంతో మార్పుకు అనిశెట్టి-పినిశెట్టిలు కృషిచేశారని వీసి ఆచార్య పి.రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని తెలుగు, ప్రాశ్చభాషా విభాగం ఆధ్వర్యంలో అనిశెట్టి- పినిశెట్టి సాహిత్యం- సామాజిక దృక్కోణం అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ప్రారంభ సభకు ఆచార్య ఎన్.వి.కృష్ణారావు అధ్యక్షత వహించారు. వీసి మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా అనిశెట్టి-పినిశెట్టిల భావజాలాన్ని సమాజానికి మరింత చేరువ చేసినట్లు అవుతుందన్నారు. వారి సాహిత్య విలువల్ని ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో భాగంగా సమగ్రంగా వారివారి వ్యక్తిత్వ ంచర్శనం నూతన దృషికోణంలో ఆవిష్కృతమౌతుందని అన్నారు. రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, అనిశెట్టిపై ఆయన కుమారుడు విశ్రాంత ఆంగ్లోపన్యాసకులు శాంతకుమార్ తన తండ్రి నాటక సాహిత్యం సినీ సాహిత్యం జీవితంపై పరిశోధనలు చేసిన చిలకలూరిపేటలోని సిఆర్. కళాశాల విశ్రాంత తెలుగు శాఖాధ్యక్షులు డా॥పి.వి.సుబ్బారావు అభినందనీయులన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి, తెలుగు విభాగాధిపతి డా॥ ఇ.మాధవి తదితరులు ప్రసంగించారు.

# వర్సిటీని సందర్శించిన సమాచార శాఖ కమీషనర్లు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి24, ప్రభాతవార్త:** రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్లు శామ్యూల్ జొనాథన్, ఉల్చాల హరి ప్రసాద్ రెడ్డిలు శుక్రవారం వర్సిటీని సందర్శించారు. ఈసందర్భంగా వీసి ప్రొఫెసర్ రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వీరిరువురిని సన్మానించారు. వీసి రాజశేఖర్ వర్సిటీ అందిస్తున్న కోర్సులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వారికి వివరించారు. అనంతరం శామ్యూల్ జొనాథన్, హరిప్రసాద్ రెడ్డిలు వర్సిటీ పురోభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంలో జర్నలిజం విభాగాధిపతి డా॥జి.అనిత, అధ్యాపకులు డా॥ జె.మధుబాబు, ఇంగ్లీష్ విభాగాధిపతి ఆచార్య జి.చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పన్నుపై వడ్డీమాఫీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## --నగర కమీషనర్ కీర్తి చేకూరి

**గుంటూరు నగరపాలక సంస్థ, మార్చి 24, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఏకమొత్తంగా ఆస్తి,ఖాళీ స్థల పన్నులు చెల్లిస్తే,వాటిపై ఉన్న వడ్డీని మాఫీచేస్తూ ఇచ్చిన ఉత్తర్వులకు మరో 7రోజుల్లో గడువు ముగియనుందని,లైసెన్స్డ్ టెక్నికల్ ఇంజీనీర్లు (ఎల్‌టిపి) భవన నిర్మాణ యజమానులకు తెలియజేసి పన్ను రాయితీని వినియోగించుకునేలా చూడాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి కోరారు.కమీషనర్ ఆదేశాల మేరకు సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్ సంస్థ సమావేశమందిరంలో ఎల్‌టిపిలతో ఖాళీస్థల పన్నువసూళ్ళు,పన్ను రాయితీ పై ప్రత్యేక అవగాహన నిర్వహించారు.ఈ సందర్బంగా సిటీ ప్లానర్ మాట్లాడుతూ నిర్మాణం ఉన్న భవన యజమానుల నుండి ఖాళీ స్థల పన్ను వసూళ్ళకు ఎల్‌టిపిలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని,ప్రభుత్వం ఇచ్చిన పన్ను రాయితీ ద్వారా ఖాళీ స్థల యజమానులకు భారీ మొత్తంలో లబ్ది చేకూరుతుందన్నారు.ఏళ్ళ తరబడి పన్ను చెల్లించకుండా ఉన్నారని,వారికి పెద్దమొత్తంలో వడ్డీ జమ అయిందని వారికి కూడా పన్ను రాయితీ ద్వారా వడ్డీ మినహాయింపు వస్తుందని పేర్కొన్నారు.భవననిర్మాణదారులు,ఆక్యుపెన్సీ వరకు వేచి



చూడకుండా ఈనెల 31లోపు పన్ను చెల్లించాలని లేకుంటే పన్ను వచ్చే నెల 1నుండి పన్నుకి వడ్డీ కలిపే చెల్లించాలన్నారు.ఇక నుండి జారీచేసే అనుమతులకు ఖాళీ స్థల పన్ను చెల్లించిన ఎన్ఓసి తప్పనిసరి అని స్పష్టంచేశారు.కావున ఎల్‌టిపి లు కూడా భవన నిర్మాణదారులకు ప్రస్తుతం పన్ను రాయితీ,వచ్చే నెలనుండి రాయితీ రద్దయ్యే వరకు అంశాలు తెలియజేయాలని కోరారు.అనంతరం ఎల్‌టిపిలు తమకు క్షేత్రస్థాయిలో నగరపాలక సంస్థ ద్వారా పరిష్కరించాల్సిన అంశాలను సిటీ ప్లానర్ దృష్టికి తీసుకురాగా త్వరలో కమీషనర్‌తో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.సమావేశంలో అంశాలను సిటీ ప్లానర్ కోటయ్య,డిప్యూటీ కమీషనర్లు బి.శ్రీనివాసరావు,టి.వెంకట కృష్ణయ్య,క్రేడాయ్,నెరెడ్కో ప్రతినిధులు,అసిస్టెంట్ సిటీ ప్లానర్లు,టిపిఎస్‌లు,ఆర్ఓలు,ఆర్ఐలు ఎల్‌టిపి లు పాల్గొన్నారు.

# విద్యయే పరిశోధనలకు దిశానిర్దేశం

**- పాండిచ్చేరి మాజీ వీసి అనిల్ కె.భట్నాగర్**

**పొన్నూరు, మార్చి 24,ప్రభాతవార్త:** భౌతికశాస్త్రంలో శాస్త్రవేత్తలు, నిపుణులు చేసే సూచనలు ఆయ రంగంలో విద్య, పరిశోధనలకు దిశానిర్ధేశం చేసేందుకు దోహదం చేస్తాయని పాండిచ్చేరి యూనివర్సిటీ మాజీ వీసి ప్రొఫెసర్ అనిల్ కె.భట్నాగర్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ఫంక్షనల్ మెటిరీయల్స్ అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహించనున్న జాతీ స్థాయి కన్ఫరెన్స్ శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా మాజీ వీసి అనిల్ కె.భట్నాగర్ మాట్లాడుతూ మానవ జీవనానికి ఫిజిక్స్ మూలమని, దానిపై విరివిగా పరిశోధనలు జరగాలని సూచించారు. విద్యార్థులు సంబంధిత సబ్జెక్టుల్లో వస్తున్న నూతన అంశాలు, ఆధునిక పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాదించగలుగుతారని చెప్పారు. నిత్యం మనం ఉపయోగించే వస్తువులు ఏ మెటీరియల్‌తో తయారు చేశారనే విషయాలను విద్యార్థులు అధ్యయనం చేయాలన్నారు. మరో ముఖ్య అతిథి యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదు ప్రొఫెసర్ వీవీఎస్ఎస్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో మల్టీ ఫంక్షనల్ మెటీరియల్స్‌కు ప్రాధాన్యత గణనీయంగా పెరిగిందని చెప్పారు. మల్టీ ఫంక్షనల్ మెటీరియల్స్‌ను మరింత ప్రయోజనకరంగా సమాజానికి అందుబాటులోకి తెచ్చేందుకు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ఈ సదస్సులో శాస్త్రవేత్తలు చేసిన ప్రసంగాలు, సూచనలు మల్టీ ఫంక్షనల్ మెటీరియల్స్ రంగంలో నూతన ఆవిష్కరణలకు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వీసి పి.నాగభూషణ్ ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.




# యానాదులను ఓటు బ్యాంకుగానే చూస్తున్న రాజకీయపార్టీలు

**పొన్నూరు, మార్చి 24,ప్రభాతవార్త:** వివిధ రాజీకయ పార్టీలు యానాదులను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని, వారి సంక్షేమానికి తోడ్పాటునందించడం లేదని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి యందేటి వెంకటసుబ్బయ్య ఆందోళన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన కాకుమాను ఎస్టీ కాలనీలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఏపిలో 13లక్షల మందికి పైగా యానాదులు ఉన్నప్పటికీ వారికి ప్రభుత్వాలు తోడ్పాటునందించడం లేదన్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో యానాదులకు ప్రాధ్యాత ఇవ్వాలని డిమాండ్ చేశారు. యానాదులకు ఐటిడిఎని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా గుంటూరు జిల్లా కేంద్రంగా ఐటిడిఎని ఏర్పాటు చేయాలన్నారు. యానాదుల్లో ప్రత్యేకంగా విద్యాప్రమాణాలు పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అనంతరం నూతన కమిటి ఎన్నుకున్నారు. కాకుమాను మండల ఛైర్మన్‌గా కొమ్మినేని యలమందయ్య, ప్రధానకార్యదర్శిగా చలంచర్ల వెంకయ్య, కోశాధికారిగా తలపల సుబ్బారావును ఎన్నుకొన్నారు. సభలో బాపట్ల బ్రహ్మయ్య, మెలిక శ్రీనివాసరావు, జున్ను కళ్యాణి, తుపాకుల ఉమామహేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.




# పలు ఉర్దూ స్కూల్స్‌ను సందర్శించిన ఉప తనిఖీ అధికారి

**పొన్నూరు, మార్చి 24,ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని పలు ఉర్దూ పాఠశాలలను శుక్రవారం ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండి ఖాశిం సందర్శించి రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న బోధన, వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యార్థులు హాజరుశాతం తదితర విషయాలను ఆయన ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థుల ప్రగతిని కూడా పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం, వ్రాయం తప్పనిసరిగా నేర్పించాలని ఆదేశించారు.



# చంద్రబాబుకు అభినందనలు తెలిపిన నరేంద్రకుమార్

**పొన్నూరు, మార్చి 24,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పంచుమర్తి అనూరాధ గెలుపు నేపథ్యంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కలిసి అభినందనలు తెలిపారు. ఏపిలో అన్ని వర్గాల ప్రజలు వైకాపా అరాచకాలపై పోరాడేందుకు సిద్ధమయ్యారని, రాబోయే సాధారణ ఎన్నికల్లో టీడిపి విజయం తథ్యమని నరేంద్రకుమార్ చెప్పారు. ప్రజల పక్షాన ఎప్పటికప్పుడు సమస్యలకు అనుగుణంగా పోరాడేందుకు టిడిపి శ్రేణులు సిద్దంగా ఉన్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపికి ఘోర పరాజయం తప్పదన్నారు. 2019లో 151సీట్ల మెజార్టీతో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ప్రజలను పట్టి పీడించిందన్నారు. పులివెందుల పాలనకు ప్రజలు చరమగీతం పాడేరోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.



# మంచి మార్కులు సాధించి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలి

**పొన్నూరు, మార్చి 24,ప్రభాతవార్త:** మంచి మార్కులు సాధించి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు సూచించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా జక్కా మాట్లాడుతూ తమ వ్యక్తిగత అవసరాలను పక్కనపెట్టి ఎంతో వ్యయప్రయాసలకోర్చి పిల్లల చదువులకై తపన పడే తల్లిదండ్రుల ఆకాంక్షలను ప్రతి విద్యార్థినీ విద్యార్థి నెరవేర్చాలన్నారు. అందుకు రానున్న పదోతరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. పొన్నూరు పట్టణంలోని బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు, శ్రీరామా మునిసిపల్‌లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ఎగ్జామ్‌ప్యాడ్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లాజరుబాబు, కరీముల్లా, మైఖేల్, లాజరుబాబు తదితరులు పాల్గొన్నారు.



# అపరిష్కృత భూ సమస్యలకు రీ సర్వేతో చెక్

**- తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్**

**పొన్నూరు, మార్చి 24,ప్రభాతవార్త:** అపరిష్కృత భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వేతో చెక్ పెట్ట వచ్చని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ తెలిపారు. మండల పరిధిలోని కొండముది, దండమూడి గ్రామాల్లో శుక్రవారం రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ సరిహద్దు తగాదాలు, ఇప్పటి వరకు ఎలాంటి పత్రాలు లేనివారికి, రికార్డుల్లో ఇతరులు అనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. రైతులకు రీ సర్వే ఎంతో మేలు జరుగుతుందన్నారు. సుమారు వంద సంవత్సరాల క్రితం మాత్రం సర్వే జరిగిందని, ఆ తర్వాత సర్వే జరగలేదని, దీంతో భూములపై అనేక మార్పులు చోటు చేసుకొన్నాయన్నారు. వీటన్నింటికి రీ సర్వేతో పరిష్కారం దొరుకుతుందన్నారు. రైతులు కూడా సర్వే సిబ్బందికి సహకరించి సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# వేగేశన నరేంద్రవర్మను అభినందించిన చంద్రబాబు నాయుడు

**పార్టీ కార్యక్రమాల నిర్వహణలో బాపట్ల నియోజకవర్గం ద్వితీయస్థానం**

**బాపట్ల. మార్చి24, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గంలో విస్తృతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి, పటిష్టతకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ చేస్తున్న కృషి అభినందనీయమని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. మంగళగిరి లోని సీకే కన్వెన్షన్ లో శుక్రవారం పార్టీ జోనల్ 3 సమీక్షా సమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పార్లమెంట్ పరిదిల ఓ బాదుడే బాదుడు, సభ్యత్వ నమోదు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమ నిర్వహణలో బాపట్ల నియోజకవర్గం రెండవ స్థానంలో నిలించిందన్నారు. బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్‌గా తనను నియమించిన నాటి నుంచి పార్టీ నాయకులను, కార్యకర్తలను, సమన్వయం చేసుకుంటూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నానన్నారు. పార్టీ పిలుపు మేరకు బాదుదే బాదుడు, సభ్యత్వ నమోదు, ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాల నిర్వహణలో అందరిని కలుపుకుంటూ ప్రతి నిత్యం ప్రజలలో మమేకవుతున్నానన్నారు. తనను అనునిత్యం ప్రోత్సహిస్తున్న పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్‌కు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నిరంతరం తన వెంట ఉండి నడుస్తున్న బాపట్ల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాధాలు తెలియజేస్తున్నాన్నారు. ఈ సమావేశానికి బాపట్ల నియోజకవర్గ ముఖ్య నాయకులు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులు సమస్యల పరిష్కారం అయ్యేవరకు ఉద్యమం అగదు

**బాపట్లరూరల్. మార్చి24, ప్రభాతవార్త :** ఉద్యోగుల పెండి ంగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని రెవినూయ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ సురేష్‌బాబు తెలిపారు. . ఏపి జేఏసి అమరావతి ఉద్యమ కార్యాచరణలో బాగంగా 16 రోజు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వివిధ శాఖల ఉద్యోగులు అందరూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ సురేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అందరూ ఉద్యమ కారా ్యచరణ మేరకు వర్క్ టూ రూల్ పాటిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా నేడు కలెక్టర్ కార్యలయం, జిల్లా సర్వే డిపార్ట్‌మెంట్, స్టేటిస్టికల్ డిపార్ట్‌మెంట్, సివిల్ సప్లైయాస్ డిపార్ట్‌మెంట్, రెవిన్యూ శాఖ, పంచాయితీరాజ్ శాఖ, ట్రెజరరీ కార్యాలయం ఉద్యోగులతో నల్ల రిబ్బన్‌లు ధరించి మానవహారంతో నిరసన తెలియజేసామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేసి సిపిఎస్ పెన్షన్ పదకాన్ని రద్దు చేసి రాష్ట్ర ఉద్యోగులందరికి ఓపిఎస్ పెన్షన్ పదకాన్ని అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు కేటాయించిన బడ్జెట్‌లోని మొత్తాలను ప్రభుత్వం మాకు సకాలంలో ఎందుకు చెల్లించటం లేదన్నారు. భద్రతగా ఉంటుందని దాచుకున్న నగదును కూడా ప్రభుత్వ మాకు ఇవ్వకుండా నిర్లక్ష్య వైఖరీ అవలంబిస్తుందని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ యూనిట్ రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ మహబూబ్ భాషా, ఆర్ సుమంత్, ఎపి రెవినూ ్య సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బి.సుశీల, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.అర్జున్, జిల్లా కోశాధికారి బి.ఒంకార్, జిల్లా కమిటి సభ్యులు అనిత, శ్రీనివాసరావు, కె.విజయ్, కె.సత్యమంగలంబ, మాధురి, రేఖ, యమునా, తదితరులు పాల్గొన్నారు.



# క్షయ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**-అసిస్టెంట్ కలెక్టర్ సూర్యనారాయణశర్మ**

**పొన్నూరు, మార్చి 24,ప్రభాతవార్త:** క్షయ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అసిస్టెంట్ కలెక్టర్ సూర్యనారాయణశర్మ అన్నారు. చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. అవగాహన లోపం వల్లే ప్రతి ఏటా భారతదేశంలో 4.8లక్షల మంది టిబి వ్యాధి వల్ల మరణిస్తుననట్లు చెప్పారు. దీనికి కారణం అవగాహనా లోపమేనన్నారు. క్షయ వ్యాధి పూర్తిగా నిర్మూలించగదగిన వ్యాధి అయినందు వల్ల ప్రతి ఒక్కరూ అవగాహనతో క్షయ నిర్మూలనకు సహకరించాలన్నారు. టిబి రోగులకు ఉచితంగా కళ్ళె పరీక్ష చేసి, ఉచితంగా మందుల వారి పోషనార్థం నెలకు రూ.500లు, ఫుడ్ బాస్కెట్ పోషకాహారం అందిస్తుందని తెలిపారు. వేజండ్ల నర్సింగ్ స్కూల్ విద్యార్థినులు టిబి నిర్మూలన ప్లకార్డులు ప్రదర్శించి క్షయ వ్యాధి నిర్మూలన కొరకు నినాదాలు చేశారు. కార్యక్రమంలో చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ జి.అబ్రహాంలింకన్, డాక్టర్ సిరాజుద్దీన్‌ఖాన్, ఎంపిడిఓ బాబూరావు, పొన్నూరు టిబి సూపర్‌వైజర్ షేక్ చాందిని, ల్యాబ్ సూపర్‌వైజర్ కె.మురళీ, ల్యాబ్ టెక్నీషియన్ కె.కృష్ణప్రియ, సిహెచ్‌ఓ నాగమల్లేశ్వరి, పిహెచ్‌ఎన్ ఝాన్సీలక్ష్మిబాయి, సూపర్‌వైజర్లు కృష్ణమోహన్, షేక్ బీబమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సామాజిక న్యాయం వైఎస్సార్సీపికే సాధ్యం

**- వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు**

**పొన్నూరు, మార్చి 24,ప్రభాతవార్త:** సామాజిక న్యాయం ముఖ్యమంత్రి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని నూతనంగా నియమితులైన వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవిర్భావం అయ్యాక కాపు సామాజిక వర్గానికి చెందిన వారు ఛైర్మన్లుగా కావడం అరుదుగా జరిగిందన్నారు. టిడిపి హయాంలో ఒక్కసారి కూడా కాపు సామాజిక వర్గానికి ఛైర్మన్ పదవిని ఇవ్వలేదన్నారు. అలాంటిది జగన్మోహనరెడ్డి కాపు సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తూ ఛైర్మన్ పదవిని ఇవ్వడం సంతోషించదగ్గ విషయమన్నారు. తనకు ఛైర్మన్ పదవిని కట్టబెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 26వ తేదీన నూతన కమిటి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. నిడుబ్రోలు వ్యవసాయ మార్కెట్‌యార్డులో జరిగే ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని మూడు మండలాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ప్రమాణస్వీకారోత్సవం అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. సభలో ఎమ్మెల్సీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ హోంశాఖా మంత్రి మేకతోటి సుచరిత, ఇంకా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారని చెప్పారు. సమావేశంలో భవనం వంశీరెడ్డి, దాసరి నారాయణరావు, ఆకిశెట్టి గాంధి, అంబటి వెంకటేశ్వరరావు, అమిరినేని సాంబశివరావు, మూకిరి అనీల్‌కుమారి, గూడవల్లి పద్మావతి, గూడవల్లి గంగాధరరావు, షేక్ మహమ్మద్(మాము), లంకపోతు పిచ్చిరెడ్డి, బొద్దులూరి రంగారావు తదితరులున్నారు.



# సహస్రనామంతో మార్మోగిన నేతాజీనగర్

**పొన్నూరు, మార్చి 24,ప్రభాతవార్త:** పట్టణంలోని నేతాజీనగర్‌లో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం లక్ష పసుపు కొమ్ములతో మహిళలు పెద్ద ఎత్తున లలితా సహస్రనామపారాయణ నిర్వహించారు. తెలుగువారి సంవత్సరాదిని పురస్కరించుకొని ఇక్కడి మహిళలు నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు. లలితా సహస్రనామాన్ని పఠిస్తే సుఖాలు, శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ సహస్రనామాన్ని లోక కళ్యాణార్థం నిర్వహించినట్లు భక్తులు చెప్పారు. ప్రస్తుతం వివిధ రకాల వైరస్‌ల భయాలు ప్రజల్లో ఉన్నాయని, ఆ వైరస్‌లు ఏవీ సోకకుండా ఉండాలని, ఈ ఏడాది పాడిపంటలు పుష్కలంగా పండి రైతుల లోగిళ్ళన్నీ ధన, ధాన్యాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేవాలయం కమిటి కార్యదర్శి పోతన శ్రీనివాసరావు దేవాలయం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకొన్నారు.



# చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన మంగళగిరి చేనేత నాయకులు

**తాడేపల్లి, మార్చి 24, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చేనేతల ఆడపడుచు పంచుమర్తి అనురాధకు అఖండ విజయం చేకూర్చిన తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లిలోని ఆయన నివాసంలో శుక్రవారం చేనేత పద్మశాలి సంఘాల నేతలు పంచుమర్తి అనురాధతో కలసి వెళ్ళి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ చేనేతల పక్షపాతి అని, అఖండ చేనేత జనావళికి అద్భుత కానుకగా అనురాధ విజయాన్ని అందించారని అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు అన్నారు. చంద్రబాబు కలసి తప్పనిసరిగా మీ రుణం తీర్చుకుంటాం సార్ అని తెలియజేయడం జరిగింది. రాబోయే ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నారా లోకేష్ అఖండ విజయంతో గెలిపించి మీకు బహుమతిగా అందజేస్తామని తెలిపారు. అంతకు ముందు మంగళగిరి నుంచి ర్యాలీగా చంద్రబాబు నివసానికి చేనేతలు వందలాదిగా చేరుకున్నారు. కార్యక్రమంలో పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు స్వర్గం పులా ్లరావు, మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త నంద అబద్దయ్య, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీ దేవి, తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి వింజమూరి ఆశాబాల తదితరులు చంద్రబాబును కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.



# వ్యవసాయంలో అధునాతన మార్పులు అవసరం

**-కెఎల్‌యు వైస్ ఛైర్మన్ కోనేరు రాజాహరీన్**

**తాడేపల్లి, మార్చి 24, ప్రభాతవార్త :** వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు రానున్నట్లు కెఎల్ ఇఫ్ వైస్ ఛైర్మన్ కోనేరు రాజా హరీన్ అన్నారు. కెఎల్ వ్యవసాయ హానర్స్ విభాగం ఆద్వర్యంలో సహజ వెంటిలేటెడ్ పాలీహౌస్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. శుక్రవారం వడ్డేశ్వరం క్యాంపస్‌లో 10600చఅ విస్తీర్ణంలో సహజ వెంటిలేటెడ్ పాలీహౌస్‌ను గుంటూరు జిల్లా ఉదా ్యనవన వ్యవసాయ అధికారిణి సుజాత లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ సహజ వెంటిలేటెడ్ పాలీహౌస్ గురించి విద్యా ర్థులకు వివరించారు. అత ్యంత ఖరీదైన పూలు, పండ్లు పండించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. ఆర్గానిక్ వ్యవసాయం పట్ల కెఎల్‌యు చేపట్టిన వ్యవసాయ క్షేత్రాల పట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా రాజా హరీన్‌మాట్లాడుతూ విద్యార్థులకు ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. ఆరుగాలం కష్టపడిన రైతులు ప్రకృతి వైపరీత్యాల కారణంగా తీవ్రంగా నష్టపోవడం మనదేశంలో పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. భారతదేశంలో 80శాతం ఉన్న వ్యవసాయానికి తమ విశ్వవిద్యాలయం తరుపున ఆధునిక టెక్నాలజీని అందించడానికి ఇప్పటికే అనేక పరిశోధనలను తమ అధ్యాపకులు చేసినట్లు పేర్కొన్నారు. రానున్న కాలంలో ఆధునిక వ్యవసాయానికి టెక్నాలజీని జోడించడం ద్వారా వ్యవసాయమంటే దండగ కాదు పండుగ అనే రోజులు రావడానికి ఎంతోదూరం లేదన్నారు. పంటలకు తెగుళ్ళు సోకినా, నీరు ఎక్కువగా ఉన్నా లేదా తక్కువగా ఉన్న గానా కెఎల్‌యు విద్యార్థులు పొలానికి అనుసంధానం చేసిన ఐఓటి సెన్సార్ పరికరం ద్వారా రైతు మొబైల్‌కు మెస్సేజ్ రూపంలో సమాచారం వస్తుంది. అంతేకాదు ఏ పంటకు ఎంత నీరు కావాలో అంత నీటినే వినియోగించేలా ఈ టెక్నాలజీ పనిచేస్తుందన్నారు. ఇటీవల కాలంలో గుంటూరు జిల్లా పిడుగురాళ్ళకు చెందిన మిరప రైతులు కెఎల్‌యు అధునాతన పద్ధతులను వాడి అధిక దిగుబడిని సాధించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రో విసి డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజి స్ట్రార్ డాక్టర్ సుబ్బారావు, ఎంహెచ్‌ఎస్‌డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, పిఅండ్ డి డీన్ డాక్టర్ వి.రాజేష్, వ్యవసాయ హానర్స్ విభాగాధిపతి డాక్టర్ సెంథిల్, ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్లు డాక్టర్ కె.శరత్‌కుమార్, డాక్టర్ కె.సిహెచ్ శ్రీకావ్య, అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తులో డ్రోన్‌లదే హవా...

**--విసి డాక్టర్ పార్ధసారధివర్మ**

**తాడేపల్లి, మార్చి 24, ప్రభాతవార్త :** డ్రోన్‌ల నిర్మాణంలో కెఎల్ విశ్వవిద్యాలయం కీలక మైలురాయిని చేరుకుందని విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ అన్నారు. గురువారం జరిగిన కెల్ గరుడ క్లబ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన డ్రోన్ వర్క్‌షాపులో ఆయన మాట్లాడుతూ తమ క్యాంపస్‌లో ఉన్న టెక్నాలజీ క్లబ్‌లు నిర్వహిస్తున్న శాస్త్ర సాంకేతిక కార్యక్రమాల్లో ఎంతో ఆసక్తిగా పాల్గొంటున ్న తమ విద్యార్థులు డ్రోన్ టెక్నాలజీలో ముందంజలో ఉన్నట్లు ఆయన తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగ విద్యార్థులు ప్రత్యేక డ్రోన్‌లు తయారు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న కాలంలో కెఎల్‌యు తరపున రద్దీగా ఉన్న రోడ్లపైన అధిక ట్రాఫిక్



సమాచారాన్ని ఇతర ప్రాంతాలకు అందించడమే కాకుండా ట్రాఫిక్‌ను క్లియర్ చేసే సామర్థ్యం కలిగిన డ్రోన్‌ను తమ విద్యార్థులు తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. డ్రోన్ టెక్నాలజీనిపైన విద్యార్థుల సామర్థ్యం భేష్ అని భారత డ్రోన్ పితామహుడుగా పేరుగాంచిన మిలింద్ రాజ్ అన్నారు. వర్సిటీలోని ఓపెన్ ఎయిర్ మైదానంలో నిర్వహించిన డ్రోన్ల విన్యాశాలకు ముఖ్యఅతిధిగా హాజరైన ఆయన కెఎల్‌యు విద్యార్థులను అభినందించారు. 3రోజులపాటు జరుగుతున్న డ్రోన్ టెక్నాలజీలో మిలింద్ రాజ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు డ్రోన్ తయారీపై మరింత శాస్త్ర సాంకేతిక సమాచారంలో పాటు డ్రోన్ల తయారికీ ఉపయోగించే సామాగ్రిని కూడా ఆయన అందించనున ్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు కెఎల్‌యు కంప్యూటర్ సైన్స్ విభాగ అధ్యాపకులను సంప్రదించాలన్నారు. గరుడ క్లబ్ నిర్వహించిన డ్రోన్ వర్క్‌షాప్ ఈనెల 23నుంచి 25వరకు కెఎల్‌యు లో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్రోన్‌ల ఆపరేషన్, నిర్వహణను గురించి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు కంప్యూటర్ సైన్స్ విభాగాధ్యపకులు డాక్టర్ నీలు సింగ్ తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రో వైస్ చాన ్సలర్ డాక్టర్ వెంకట్ రామ్, డీన్ అకడమిక్ హరికిరణ్ వేగే, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎ.సెంథీల్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కార మార్గమే గ్రామోదయం

### పట్టణంలో పర్యటించిన జేసీ శ్యాంప్రసాద్

**కారంపూడి, మార్చి 24 ప్రభాతవార్త:** సమస్యలను అడిగి తెలుసుకొని వాటి సత్వర పరిష్కార మార్గమే గ్రామోదయమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అన్నారు. శుక్రవారం గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కారంపూడిలో ఆయన పర్యటించారు.



కారంపదూఇ తండాలోని గిరిజన వాసులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటర్ ట్యాంకు వద్ద లీకేజీతో నీరు వృదా అవుతుందని గిరిజన వాసులు జేసీ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని చోట్ల వీధి దీపాలు సక్రమంగా పనిచేయడం లేదని తెలపడంతో విద్యుత్ శాఖాధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించి గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సీపీఐ ఆదినారాయణ కాలనీలో ఉన్న సంపద సృష్టి కేంద్రాన్ని జేసీ పరిశీలించారు. అక్కడ ఉన్న పారిశుధ్య కార్మికులతో కొద్దిసేపు ముచ్చటించారు. వారి జీతభత్యాలు,వారి సమస్యలున అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి అల్పాహారం తీసుకున్నారు. గిరిజన ఆశ్రమ నూతన భవనం నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫీ, సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, పీహెచ్‌సీ వైద్యాధికారి బత్తుల దుర్గారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, పీఆర్ ఏఈ శ్రీనివాసరెడ్డి, ఏపీవో ఏడుకొండలు, విద్యుత్ ఏఈ కోటేశ్వరరావు, ఏపీఎం ఆశీర్వాదం, కార్యదర్శి కసిన్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**కారంపూడి, మార్చి 24 ప్రభాతవార్త:** విద్యుత్ షాక్ తగిలి రైతు మృతిచెందిన సంఘటన మండల కేంద్రమైన కారంపూడిలో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన బొమ్మిన బ్రహ్మానందరావు (62) పొలం పనులకు వెళ్లేందుకు పశువుల దొడ్డిలోఉన్న ఇనుప గొర్రును తీసుకొని వెళ్తుండగా ఇంటిపై ఉన్న 11కేవీ విద్యుత్ వైర్లు తగలడంతో షాక్‌కు గురై బ్రహ్మానందరావు అక్కడికక్కడే మృతిచెందాడు. ఆయనకు భార్య, ఇరువురు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



**విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం**

విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యం కారణంగానే బ్రహ్మానందరావు మృతిచెందాడని బంధువులు తెలిపారు. అతి తక్కువ ఎత్తులోనే విద్యుత్ తీగలు ఉన్నా అధికారులు వాటిని తొలగించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని చెప్పారు.

**ఏఈ కోటేశ్వరరావు**

విద్యుత్ లైన్లు పూర్వం నుంచి ఉన్నాయని, తమ ఇంటి ఫౌండేషన్ ఆరు నుంచి ఏడు అడుగుల ఎత్తు వరకు ఉండడం వలన విద్యుత్ తీగలు అందుబాటులో ఉన్నాయని, అందువలనే విద్యుత్ తీగలు తగిలి బ్రహ్మానందరావు మృతిచెందాడని ఏఈ కోటేశ్వరరావు తెలిపారు. విద్యుత్ తీగలు వేరే మార్గం ద్వారా కలపడానికి ఆ ప్రాంత వాసులు నిరాకరిస్తున్నారని చెప్పారు.

# అదానీ అప్పులపై దృష్టి మరల్చడానికే రాహుల్‌పై నిందలు

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రామచంద్రారెడ్డి

**మాచర్ల, మార్చి 24 ప్రభాతవార్త:** అదానీ అప్పులపై దృష్టి మరల్చడానికే రాహుల్ గాంధీపై నిందలు వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని గన్నవరం, మంచికల్లు, పాలువాయిగేటు, కంభంపాడు గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లకార్డులను చేతబూని నినాదాలు చేశారు. దేశ ప్రజల దృష్టిని పక్కదోవ పట్టించేందుకు నిందలు వేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వ్యవస్థలను ప్రతిపక్ష పార్టీలపై దారుణంగా ఉసిగొల్పుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చిమటా వెంకటేశ్వర్లు, గాదె పుల్లారెడ్డి, కొమ్ము కోటేశ్వరరావు, వంగపాటి నాగరాజు, సుభాని, నరసింహారావు, సత్తిరెడ్డి, స్వామి, మట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మాచర్ల పట్టణంలో గ్రామోదయం

**మాచర్ల, మార్చి 24 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రమణబాబు ఆధ్వర్యాన గ్రామోదయం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ పట్టణంలోని అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలించి సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు. గర్భిణీ, బాలింతలు, ఐదేళ్ల చిన్నారుల గృహాలకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమణబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట కౌన్సిలర్ బత్తిన వేణు, డాలర్ ఆకుల శ్రీను, హెల్త్ సెక్రటరీ సరోజబాయి, వెల్ఫేర్ సెక్రటరీ చంద్రలాల్ తదితరులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

**మాచర్ల క్రైం, మార్చి 24 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు గాయపడ్డారు. వెల్దుర్తి మండలం శ్రీరాంపురంతండాకు చెందిన ఉప్పుతోళ్ల శ్రీను తన ద్విచక్ర వాహనంపై పట్టణం నుంచి సాగర్ వైపు బయలుదేరాడు. అలాగే మాచర్ల మండలం అలుగురాజుపల్లికి చెందిన పోసునూరి రామాంజి తన ద్విచక్ర వాహనంపై పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు వద్దకు చేరుకున్నాడు. ఎదురుగా వచ్చిన ఇరువురి ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో శ్రీను, రామాంజిలు గాయపడ్డారు. వీరిని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం నరసరావుపేటకు తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు హర్షణీయం

**మాచవరం, మార్చి 24 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు ఎంతో హర్షణీయమని సర్పంచ్ రాయి నరేష్ అన్నారు. మండల కేంద్రమైన మాచవరం అంబేద్కర్ ఎస్సీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు శుక్రవారం భూమిపూజ జరిపారు. సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చౌదరి సింగరయ్య, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ వంకాయల రమేష్, ఎంపీటీసీ కృష్ణ, అంబటి కోటయ్య, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# పల్నాడు జిల్లా అభివృద్ధికి సహకారం అందిస్తాం

### - ఎమ్మెల్యే గోపిరెడ్డితో సిఎం జగన్

**నరసరావుపేట, మార్చి 24 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంగా ఉన్న నరసరావుపేట నియోజకవర్గానికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి జగన్‌ను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కలిశారు. నియోజకవర్గ అభివృద్ధి పనులు, జిల్లా అభివృద్ధి పనులపై ఆయనతో మా ట్లాడారు. అనంతరం ఆ వివరాలను మీడియాకు ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంతో పాటు నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో ఉన్న అన్ని పట్టణాలకు అభివృద్ధి పూర్తి స్థాయిలో అందే విధంగా నిధులు కేటాయించాలని కోరామన్నారు. అదే విధంగా తాము కోరిన వెంటనే నియోజకవర్గానికి చెందిన మిట్టపల్లి రమేష్‌ను పూడా ఛైర్మన్‌గా సిఎం వై.ఎస్.జగన్ అవకాశం కల్పించారని అందుకు కృతజ్ఞతలు తెలియజేశామన్నారు. జిల్లా ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయం, పాలిటెక్నిక్ కళాశాల, జెఎన్‌టియు క్యాంపస్ ఏర్పాటు, గురజాలలో మెడికల్ కళాశాల, పల్నాడు జిల్లాలో నిర్మాణంలో ఉన్నటువంటి వరికపూడిశాల తదితర ప్రాజెక్ట్‌లకు మరింత వేగం అందించేందుకు సహకారం అందిస్తానని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయం ప్రజాస్వామ్య పరిరక్షణకు నాంది

### : డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, మార్చి 24 ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయం ప్రజాస్వామ్య పరిరక్షణకు నాంది అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఎమ్మెల్సీ కోటాలో టిడిపి నుండి పోటీ చేసిన పంచుమర్తి అనురాధ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ వరుసగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి ఓటమి తప్పడం లేదన్నారు. పట్టభద్రులు గట్టిగా బుద్ధి చెప్పారని తెలిపారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు కొల్లి బ్రహ్మయ్య, షరీఫ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-1 మెయిన్స్‌కి మూడు నెలల సమయం పెంచాలి

**నరసరావుపేట, మార్చి 24 ప్రభాతవార్త :** గ్రూప్-1 మెయిన్స్‌కి మూడు నెలల సమయం పెంచాలని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు కోరారు. టిడిపి జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గ్రూప్-1 మెయిన్స్‌కు 85 రోజుల సమయం సరిపోదని మరో మూడు నెలల అదనపు సమయం ఇవ్వాలన్నారు. ఏడు పేపర్లు ప్రిపేర్ అవ్వడానికి సమయం సరిపోదన్నారు. లోతైన జ్ఞానం, విశ్లేషణ చేసేందుకు సమయం అవసరం అవుతుందని టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భార్గవ్‌సాయి, ఎం.వీరయ్య, డి.చిన్నబాబు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయం పట్ల హర్షం

**నకరికల్లు, మార్చి 24 ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి పార్టీ ఒక సీటును కైవసం చేసుకోవడం పట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆయన తన కార్యాలయంలో శుక్రవారం మాట్లాడారు. మొన్న పట్టభద్రుల నియోజకవర్గాలలో, నేడు ఎమ్మెల్సీ కోటా ఎన్నికలలో టిడిపి ఘన విజయం సాధించిందన్నారు. పంచుమర్తి అనురాధ అనూహ్య విజయం సాధించిందన్నారు. చంద్రబాబు చక్రం తిప్పారని, ఆయన రాజకీయాలలో చాణిక్యుడని తెలిపారు. ఎమ్మెల్యేలపై అధికారపార్టీకి నమ్మకం లేదని ఎన్నికల్లో స్పష్టంగా తేలిపోయిందన్నారు. ఎన్ని క్యాంపులు పెట్టినా, మాక్ పోలింగ్‌లు నిర్వహించినా ఉపయోగం లేకుండా పోయిందన్నారు. వరుసగా అధికారపార్టీకి దెబ్బపై దెబ్బ తగులుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారో, ఎవరి వైపు ఉంటారో స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఇప్పటికైనా అత్యాసను వీడాలన్నారు. క్రాస్ ఓటింగ్ చేశారని నలుగురిని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సస్పెండ్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైకాపా పార్టీని ప్రజలే సస్పెండ్ చేశారని తెలిపారు. రాష్ట్రం మొత్తం సమర్ధుడైన చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు అనడానికి ఎమ్మెల్సీ ఎన్నికలు ఒక ఉదాహరణ అని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, మార్చి 24 ప్రభాతవార్త :** ముస్లిం సోదరులకు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు రంజాన్ శుభాకాంక్షలను తెలియజేశారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. త్యాగానికి, సేవా నిరతికి రంజాన్ పండుగ మారు పేరు అన్నారు. కఠిన ఉపవాసదీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులు తమ ఇష్టదైవాన్ని కొలవడం ఆదర్శప్రాయమన్నారు. అల్లా కృప, కటాక్షాలతో రంజాన్ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆకాంక్షించారు.

# రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్సలో అవగాహన

**నరసరావుపేట, మార్చి 24 ప్రభాతవార్త :** రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రాథమిక చికిత్సపై శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి డాక్టర్ నవులూరి క్రాంతికుమార్‌రెడ్డి హాజరై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ క్రాంతికుమార్‌రెడ్డి మాట్లాడుతూ వేగంగా సరైన విధానంలో ప్రాథమిక చికిత్స చేసి నిండు ప్రాణాలను కాపాడవచ్చన్నారు. గుండెపోటుతో యుక్తవయస్సులో ఉన్నవారు కూడా మృత్యువాతపడుతున్నారని తెలిపారు. ప్రథమచికిత్స గురించి సిపిఆర్ చేసే విధానం, మెళకువలను తెలిపారు. అదే విధంగా ప్రమాదాలలో గాయపడిన వారికి, పాము కాటుకు గురైన వారికి, విద్యుత్ ఘాతం, వడదెబ్బ తగిలిన వారికి ఏ విధంగా ప్రథమ చికిత్స అందించాలో డాక్టర్ నవులూరి క్రాంతికుమార్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, నాగభూషణ్, సుబ్బారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# ప్రతిపక్షాలను ప్రధానమంత్రి మోడీ టార్గెట్ చేస్తున్నారు

### : మాజీమంత్రి కాసు

**నరసరావుపేట, మార్చి 24 ప్రభాతవార్త :** ప్రతిపక్షాలను ప్రధానమంత్రి మోడీ టార్గెట్ చేస్తున్నారని, ప్రజా సమస్యలను ప్రశ్నించే ప్రతిపక్ష నేతలపై అనర్హ వేటును బిజెపి వేస్తుందని మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి అన్నారు. ఆయన తన కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాహుల్‌గాంధీ హైకోర్టు, సుప్రీం కోర్టులను ఆశ్రయించే ందుకు సమయం ఇచ్చి ఉండాలన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనన్నారు. వేధింపులకు భయపడకుండా ప్రజా సమస్యలను గొంతెత్తి చాటే కుటుంబం రాహుల్‌గాంధీ కుటుంబం అని అన్నారు. రాజకీయ పార్టీలు ఈ చర్యను ఖండించాలన్నారు. అంతవరకు ఉద్యమం కొనసాగించాలని మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి తెలిపారు.

# ఎన్ఎస్‌పి అధికారుల తీరుపై కోర్టును ఆశ్రయిస్తాం

**వినుకొండ,మార్చి24,ప్రభాతవార్త:** ఆర్టిఐ యాక్ట్‌ను అత్రికమించి వ్యవహరిస్తున్న ఎన్ఎస్‌పిఓఅండ్ఎం షిఫ్ట్ ఇరిగేషన్ అధికారులపై కోర్టును ఆశ్రయించనున్నట్లు సీపీఎం నాయకులు కె. హనుమంతరెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినుకొండలోని ఎన్ఎస్‌పి స్థలాల్లో నిర్మాణాలు, స్థలం విస్తీర్ణం, బదలాయింపు, క్వార్టర్స్ వివరాలను ఆర్టిఐ యాక్ట్ ద్వారా పొందేందుకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. కాగా ఈ మేరకు సంబంధిత అధికారులు సమాచారం ఇవ్వకుండా తమ పరిధిలో సమాచారం లేదని చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై చట్టపరంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరుగుతుందన్నారు. సమావేశంలో పట్టణ కార్యదర్శి బొంకూరు వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, తిరుమలలక్ష్మి, మదార్‌వలి తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ ఆదేశాల మేరకు పల్లెనిద్ర కార్యక్రమం

**నూజెండ్ల,మార్చి24,ప్రభాతవార్త:** కలెక్టర్ ఆదేశాల మేరకు పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రమైన నూజెండ్ల గ్రామాన్ని డిఎల్‌డిఓ మూల వెంకటరెడ్డి, ఎంపిడివో జిలానీబాషా సందర్శించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డంపింగ్‌యార్డు, బీసీ కాలనీలోని ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త డంపింగ్‌యార్డుకు తరలించాలని గ్రీన్ అంబాసిడర్స్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈవో మద్దికుంట సాంబశివరావు, కార్యదర్శి రమేష్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# 7,8,9 వార్డుల పరిధిలో నగరోదయం కార్యక్రమం

**వినుకొండ,మార్చి24,ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని 7,8,9 వార్డుల పరిధిలో నగరోదయం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాసులు, అధికారులు పర్యటించారు. ఆయా వార్డుల్లోని పారిశుధ్య సమస్యలు, ఓటర్, ఆధార్ కార్డుల సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి చిన్నారులకు అందిస్తున్న పౌషికాహారపు వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి

**వినుకొండ,మార్చి24,ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగదారులు కరెంటు బిల్లులు సకాలంలో చెల్లించాలని లేని యెడల ఎటువంటి న ోటీసులు లేకుండానే సర్వీసు తొలగించడం జరుగుతుందని ఏఈ రవితేజ తెలిపారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిల్లు ఇచ్చిన 15 రోజులలోపు చెల్లించాలన్నారు. కరెంటు మీటర్లు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉండే విధంగా చూడాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రెండు, మూడు మీటర్లు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.



# కెమికల్ ఫ్యాక్టరీల నిర్వహణను తిరస్కరించిన ఛైర్‌పర్సన్

**దాచేపల్లి, మార్చి 24, ప్రభాతవార్త:**

పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కెమికల్ ఫ్యాక్టరీల నిర్వహణపై అన్ని శాఖల నుండి అభిప్రాయం సేకరణలో భాగంగా దాచేపల్లి నగరపంచాయితీ కౌన్సిల్ తీర్మాణం చేపట్టి వారి అభిప్రాయాలను తెలుపాలన్న కలెక్టర్ ఆదేశాలతో నగరపంచాయితీ 1వ సచివాలయంలో కన్సిల్ సమావేశవం నగరపంచాయితీ కమీషనర్ అనిశెట్టి శ్రీవిద్య శుక్రవారం నిర్వహించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో చైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మసాంబయ్య, వైకాపా, తేదేపా,జనసేన,ఇండిపెండెంట్ అన్ని పార్టీల కౌన్సిలర్లు ఒకే నినాదంతో పరిశ్రమలు నిర్మాణానికి స్వాగతిస్తామని,ప్రజా ఆరోగ్యాలను,పర్యావరణాన్ని దెబ్బతీసే కెమికల్ ఫ్యాక్టరీల నిర్వహణను వ్యతిరేకిస్తున్నామని ముక్తకంఠంతో తెలియజేసారు. దాచేపల్లి నగరపంచాయితీ ఏర్పడ్డప్పటినుండి ఇప్పటి వరకు కౌన్సిల్ సమావేశాలలో వ్యతిరేకించబడ్డ అజెండా కెమికల ఫ్యాకటరీల నిర్వహణ ఇక్కటే. దీనితో కౌన్సిల్ అజెండాలో పెట్టిన కెమికల ఫ్యాక్టరీల నిర్వహణా అజెండా రద్దయ్యిందని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు పంపనున్నట్లు కమీషనర్ అనిశెట్టి శ్రీవిద్య తెలిపారు.



# డొంక పోరంబోకు స్థలం ఆక్రమణకు గురి కాలేదు

### ఫిర్యాదు దారులను ప్రశ్నించిన జేసీ శ్యాంప్రసాద్

**కారంపూడి, మార్చి 24 ప్రభాతవార్త:** వివాదాస్పదంగా మారిన డొంక పోరంబోకు స్థలం వివాదం ఓ కొలిక్కి వచ్చింది. మండల కేంద్రమైన కారంపూడిలోని 393 సర్వే నంబరులోని 1.95 సెంట్ల డొంక పోరంబోకు స్థలాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. డొంక పోరంబోకు స్థలం ఆక్రమణకు గురి కాలేదు కదా అని ఫిర్యాదు దారులను ప్రశ్నించారు. డొంక పోరంబోకు స్థలం ఎక్కడికి పోలేదని, ఆక్రమణలు జరగలేదు కదా అని ఫిర్యాదు దారులైన ముత్యాలంపాటి మల్లికార్జునరావు, పద్మలను ప్రశ్నించారు. డొంక పోరంబోకు స్థలం చూపించి గ్రామ కంఠం సర్వే నంబరుతో కొందరు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఫిర్యాదుదారులు చెప్పారు. రిజిస్ట్రేషన్ రద్దు చేసే అధికారం తమకు లేదని జేసీ తెలిపారు. స్థలం రిజిస్ట్రేషన్‌కు పత్రాలిచ్చిన పంచాయతీ కార్యదర్శిని ఉన్నతాధికారులు విధుల నుంచి తప్పించారని చెప్పారు. పొలాల బాటకు రహదారి ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతి సారీ డొంక పోరంబోకు విషయంపై ఫిర్యాదు చేయవద్దని, స్థలం ఎక్కడికి పోదని తెలిపారు. ఫైల్‌ను ఇంతటితో మూసి వేయాలని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, సర్వేయర్ సులేమాన్‌ఖాన్, డీటీ సుధాస్రవంతి, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ అక్బర్ జానీబాషా, వైసీపీ నేత కొమ్ము చంద్రశేఖర్, వీఆర్వో కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**కారంపూడి, మార్చి 24 ప్రభాతవార్త:** ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభమైన శుక్రవారం సర్పంచ్ తేజానాయక్ ఆధ్వర్యాన ముస్లింలకు ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పాల్గొని వడ్డించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ షేక్ షఫీ, కొంగర సుబ్రహ్మణ్యం, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, బొమ్మిన అల్లయ్య, కరిముల్లా, సైదా పాల్గొన్నారు.





# ఏ జీవిగా జన్మించినా నవ్వించే వరమివ్వమని దేవుణ్ణి కోరుకుంటా

2023 నూతన తెలుగు సంవత్సరం శోభకృత్ ఉగాది సంద ర్భంగా ఫిలిం నగర్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించారు... ఎఫ్‌ఎన్‌సిసి స్థాపించి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హాస్యబ్రహ్మ బ్రహ్మానం దంను ఘనంగా సత్కరించారు.. తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య

## 'హాస్యబ్రహ్మ' బ్రహ్మానందం



అతిథులుగా పాల్గొన్నారు.. తొలుత ఎఫ్‌ఎన్‌సిసి అధ్యక్షుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, సెక్రటరీ ముళ్లపూడి మోహన్,కమిటీ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేశారు.. ఈసందర్భంగా బ్రహ్మానం దంను శాలువా,గజమాలతో సత్కరించారు.. ఈసందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ, ఇవాళ జరిగిన సన్మానంతో హృద యం మొత్తం సంతోషంతో నిండిపోతే.... నోరు మూగబోతుంది.. అనే సామెత గుర్తుకొస్తుందన్నారు .ఒక కళాకారుడు రంగస్థలంపై ఎప్పుడూ అబద్దాలు చెప్పకూడదని, అంతకు మించిన దుర్మార్గం ఇంకోటి ఉండదన్నారు. నాకు జరిగిన సన్మానం జీవితంలో మర్చి పోలేనిదని అన్నారు. ఈ వేడుక నుంచి మనస్పూర్తిగా వెలుతు న్నానని అన్నారు. ఇంత భారీగా ఈ కార్యక్రమం ఉంటుందని అస్సలు అనుకోలేదన్నారు. మన పండగలు పూర్వాపరాలు, హిం దువుల సంస్కృతుల గొప్పతనాన్ని తెలియజేస్తూ కళాకారులు చేసిన నృత్యప్రదర్శన అద్భుతంగా ఉందన్నారు.. ఇన్ని కోట్ల మందిని నవ్వించటం నేను పూర్వజన్మలో చేసుకున్న సుకృతం అన్నారు. అందరూ మోక్షం కోరుకుంటారని, అంటే జన్మరాహి త్యం, మరో జన్మ ఉండకూడదు అని. కానీ నేను దేవుణ్ణి మోక్షం వద్దు. మళ్లీ మళ్లీ జన్మించాలని, ఆ జన్మల్లో నేను ఏ జీవిగా పుట్టినా సరే నా తోటి జీవులను నవ్వించే వరం ప్రసాదిం చమని కోరుకుంటాను అన్నారు. ఉత్తేజ్ రాసిన సన్మానపత్రం చాలా గంభీరంగా ఉందన్నారు. నా హృదయాన్ని తాకిందన్నారు. ఇంతమంది మహామహుల మధ్య గడిపిన ఈ క్షణాలు నాకు ఎప్పటికీ మర్చిపోలేని తీపిగుర్తు అన్నారు.. నాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అని పేర్కొ న్నారు. మంత్రి తలసాని మాట్లాడుతూ, గిన్నిస్ బుక్ రికార్డు సాధించి కోట్లాది ప్రేక్షకుల హృదయాల్లో బ్రహ్మానందంగారు స్థానం సంపాదించుకున్నారని అన్నారు.. బ్రహ్మానందంగారు మన తెలుగు చిత్ర పరిశ్రమకు చెందినవారు కావటం మనందరికీ గర్వ కారణం అన్నారు. త్రివిక్రమ్ మాట్లాడుతూ, మనకు భౌతికంగా కన్పించే బ్రహ్మానందంవేరు, మానసికంగా శిఖరాగ్రానికి చేరిన బ్రహ్మానందం వేరని అన్నారు. ఆయన చాలా లోతైన వ్యక్తి అన్నారు.. ఎంతో విజ్ఞానం ఉన్న ఉత్తముడు అన్నారు.. మానసికంగా ఆయన స్థాయి నుంచి ఎన్నో మెట్లు దిగి ఈ కమె డియన్ పాత్రను పోషిస్తున్నారని అన్నారు. తుమ్మల రంగారావు, ముళ్లపూడి మోహన్, పి.రాజశేఖరరెడ్డి, కాజా సూర్యనారాయణ, వివిఎస్ఎస్ పెద్దిరాజు, తమ్మారెడ్డి భరద్వాజ, మురళీమోహన్ రావు, శైలజ జుజాల, బాలరాజ్, ఎ.గోపాలరావు, ఏడిద రాజా, వడ్లపట్ల మోహన్,సామ ఇంద్రపాల్‌రెడ్డి, సిహెచ్ వర ప్రసాదరావు, సురేష్ కొండేటి, వైవిఎస్ చౌదరి, వేణురాజు, చాముండేశ్వరీనాథ్, ప్రణీత్ గ్రూప్ చైర్మన్ నరేంద్ర, రాహుల్ సిప్లిగంజ్, నటుడు కృష్ణుడు, హైపర్ ఆది, శివారెడ్డి, డాక్టర్ కెమెకర్ , ఫిలిం ఛాంబర్ ప్రెసిడెంట్ బసిరెడ్డి, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్, నటి రాగిణి, వందేమాతరం శ్రీనివాస్, ఎఫ్‌ఎన్‌సిసి వర్క్షేజ్ కమిటీ చైర్మన్ శివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'ఏజెంట్' నుంచి 'ఏందే..ఏందే' పాట

యంగ్ అండ్ డైనమిక్ హీరోఅఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్‌రెడ్డి క్రేజీ కాంబినేషన్ పాన్‌ఇండియా ప్రాజెక్ట్ 'ఏజెంట్'.. ఈ వేసవి సీజన్‌లో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్స్‌లో ఒకటిగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.. భారీస్థాయిలో రూపొందుతున్న ఈచిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. హిప్ హాప్ తమిళ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలో ఫస్ట్ సింగిల్ మళ్లీ మళ్లీ పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. శుక్రవారం ఈచిత్రం నుంచి 'ఏందే ...ఏందే' అనే పాటను మేకర్స్ విడుదల చేశారు.ఈ పాట లవ్లీగా రొమాంటిక్‌గా ఉంది.. ఆస్కార్ విజేత చంద్రబోస్ ఈపాటను రాశారు.. తెలంగాణ నుడికారం ఉట్టిపడేట్టు రాసిన పదాలు అద్భు తమైన సొగసును తీసుకొచ్చాయి.. అఖిల్ ఈ పాటలోన కూల్ అండ్ స్టైలిష్‌గా కన్పిం చారు. అఖిల్ , సాక్షివైద్య కెమిస్ట్రీ చాలా ఎట్రాక్టివ్‌గా ఉంది..అందమైన విదేశీ లొకేషన్స్‌లో రూపొంది చారు. వండర్‌గాఉంది.. ఈచిత్రం మమ్ముట్టి కీలకపాత్రలోకన్పించనున్నారు.. ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్ , సురేందర్2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. అజయ్ సుంకర, దీపారెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 28న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## నందమూరి కళ్యాణ్‌రామ్‌కు ఉత్తమ నటుడిగా ఉగాది పురస్కారం

మహాపురుషుడు ఎన్టీఆర్ తెలుగువారి ఆరాధ్య దైవం ..తాతగారిలాంటి వారితో నన్ను పోల్చ వద్దు..ఆయన స్థాయిని నేను చేరుకోలేను..అని ఎన్టీఆర్ మనుమడు, నందమూరి హరికృష్ణ కుమారుడు నటుడు నందమూరి కళ్యాణ్‌రామ్ అన్నారు.. శ్రీకళాసుధ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో25వ ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం చెన్నై మ్యూజిక్ అకాడమీలో ఘనంగా నిర్వహించారు.. కళ్యాణ్‌రామ్, హాస్యనటుడు ఆలీ, దివిని దానయ్య, తదితరులు పాల్గొన్నారు.. సంస్థ వ్యవస్థాపకుడు బేతిరెడ్డి శ్రీనివాస్ స్వాగతం పలికారు.. ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్



నరసింహన్ పాల్గొన్నారు.. విశిష్ట అతిథులుగా ప్రముఖ గాయని పి.సుశీల, నిర్మాత మైత్రి రవి శంకర్, వ్యాపారవేత్త ముప్పా వద్మయ్య తదితరులు పాల్గొన్నారు. తొలుత బాపుబొమ్మ పురస్కా రాన్ని నటీమణి ఈశ్వర్యరావు, బాపురమణల పురస్కారాన్ని సినీ దర్శకుడు హను రాఘవపూడి, మహిళా రత్న పురస్కారాన్ని వైద్యరంగానికి చెందిన సుదర్శన్, నృత్యకళాకి మేనకా పిపి బోరా అందుకున్నారు... ఉత్తమ నటుడి అవార్డును బింబిసార చిత్రానికిగాను నటుడు నందమూరి కళ్యాణ్‌రామ్ అందుకున్నారు.. ఉత్తమ నటి అవార్డును నటీమణి సమంత తరఫున ఆమె బంధు వులు అందుకున్నారు. ఉత్తమచిత్ర అవార్డును బింబిసార ప్రతినిధులు అందుకున్నారు. లతా మంగేష్కర్ పురస్కారాన్ని శ్రీలేఖ, ఎన్‌టిఆర్ స్వామి పురస్కారాన్ని సినిమాటోగ్రాఫర్ వంశీ పచ్చిపులుసు స్వీకరించారు. ప్రముఖ వ్యాపారవేత్త వల్లేపల్లి శశికాంత్, సుబ్రహ్మణ్యచంద్రబోస్ విశిష్ట అవార్డులు, ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్ ప్రధాన నిర్వాహకులు రమేష్ జీవిత సాఫల్యపురస్కారాన్ని అందుకున్నారు..

## 'ఏందిరా ఈ పంచాయతీ'



సహజత్వానికి దగ్గరగా ఉండే సినిమాలు, సరా అండ్‌రస్టిక్ కంటెంట్‌తో వచ్చే సినిమాలకు ఇప్పుడు ఫుల్ డిమాండ్ ఉంది.. ప్రస్తుతం మేకర్లంతా కూడ తమత మూలా ల్లోకి వెళ్లి కథలు రాసుకుంటున్నారు. గ్రామీ ణ వాతావరణాన్ని తెరపైచూపించేందుకు ఎక్కువగా ఇష్టపడుతున్నారు.. ఆడియెన్స్ సైతం అలాంటి సినిమాలను ఆదరిస్తు న్నారు. కమర్షియల్‌గా విజయాన్ని కూడ అందిస్తున్నారు.. ఈ క్రమంలోనే 'ఏందిరా ఈ పంచాయతీ' అనే సినిమా రాబోతోంది.. భరత్ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రదీప్ కుమా ర్.ఎం నిర్మిస్తున్నారు. ఈ మూవీతో గంగా ధర్.టి దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు.. ఈచిత్రంతో భరత్, విషికా లక్ష్మణలు హీరోహీరోయిన్లుగా ఎంట్రీ ఇవ్వబోతున్నారు. తాజాగా ఈమూవీ టైటిల్ లోగో పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ టైటిల్ పోస్టర్ ఆసక్తిక రంగా ఉంది.. ఊరి వాతావరణం, అందులో ఉండే గొడవలు, రకరకాల మనుషుల గురించి ప్రతీకంగా చూపించినట్టు అన్పి స్తోంది.. కత్తెర, కోడి, బోరింగ్, తాటి చెట్టు, మనుషుల పరిగెత్తటం , వంటివి టైటిల్ పోస్టర్‌లో కన్పిస్తున్నాయి. అంటే ఒక ఊళ్లో ఉండే సహజమైన వాతావరణాన్ని తెరపై ఆవిష్క రించబోతున్నట్టు తెలుస్తోంది.. కాశీ విశ్వనాథ్, తోటపల్లి మధు, రవి వర్మ, ప్రేమ్‌సాగర్, సమీర్,విజయ్, చిత్తూరు కుర్రాడు తేజ తదితరులు నటిస్తున్నారు.



న్యూ ఈవెంట్‌లుక్: తాజాగా హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు కార్యక్రమంలో సౌత్‌స్టార్ భామ హనీ రోస్

రవితేజ తాజా చిత్రం 'రావణాసుర'.. సుధీర్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 7న సమ్మర్ కానుకగా రాబోతోంది. ఈసందర్భంగా కథ, డైలాగులు అందించిన రచయిత శ్రీకాంత్ విస్సా మీడియాతో మాట్లాడారు..



## అదే అంతిమ లక్ష్యం

**ఎక్కువగా రవితేజ సినిమాలకే పనిచేస్తుంటారు.. ఆ కిటుకు ఏంటి?**

కిటుకు లేదండి.. మా వేవ్ లెంగ్త్ మ్యాచ్ అవుతుందని అనుకుంటా.. నేను చెప్పే కథ ఆయనకునచ్చుతుంది.. ఇక టైగర్ నాగేశ్వరరావు విషయానికొస్తే..రవితేజగారు ప్రాజెక్టులోకి రాకముందే దర్శకుడు వంశీతో కలిసి ఈ ప్రాజెక్టుకు పనిచేస్తున్నాను.. దానికి నేను మాటలు రాయిస్తున్నాను.. అంతకు ముందు ఖిలాడీ చిత్రంతో రవితేజగారితో కలిసిపనిచేశాను.

**ఇప్పటికే చాలా సినిమాలు రాశారు.. మీ బలం ఏంటి? మీ జర్నీ గురించి ?**

నాకు సినిమాపై మొదటి నుంచి ఇష్టం ఉండేది.. రైటింగ్ అంటే ప్యాషన్ .సినిమాలకు రాకముందే నేను రాసిన రెండు నవలలు పబ్లిష్ అయ్యాయి... ఇంజనీరింగ్ పూర్తిచేసిన తర్వాత కొన్నాళ్లు ఉద్యోగం కోసం బెంగళూరు వెళ్లాను.. తర్వాత సినిమాల్లో పనిచేయాలని హైదరాబాద్‌కు వచ్చాను.. మొదట కొండా కృష్ణంరాజు గారికి ఒక కథ చెప్పాను.. ఆయనకు నచ్చింది. ఆయన చైతన్య దంతులూరి గారికి వినిపించారు.. ఆయనకి నచ్చింది.. ముందు ఆయన రాసుకున్న కథకి డైలాగులు రాయమన్నారు. అలా బసంతి మూవీకి రాశాను.. అక్కడి నుంచి ప్రయాణం మొదలైంది..

**రావణాసుర జోనర్ ఏంటి? ఎలాంటి కథ?**

రావణాసుర థ్రిల్లర్ మూవీ.. రవితేజగారిసినిమాలో ఉండే ఎంటర్‌టైన్‌మెంట్, ఎనర్జీ.. సాంగ్స్, ఫన్, అన్నిఎలిమెంట్స్ ఉంటూనే మరో డిఫరెంట్ ఎలిమెంట్ ఉంటుంది.

**రావణాసురుడు కొందరు దృష్టిలో హీరో..ఇందులో రవితేజ నెగెటివ్ షేడ్ ఉన్న హీరో అనుకోవచ్చా?**

రావణాసురుడు కొన్ని మంచి లక్షణాలు ఉన్నాయి... అతను తపసున చేశాడు.. వీణ విద్వాంసుడు.. చెల్లెలు అంటే చాలా ఇష్టం.. తన రాజ్య ప్రజలను బాగాచూసుకున్నాడు.. కాంచన లంకను కట్టాడు.

**రవితేజ రచయితకి ఇచ్చే సలహాలు ఎలా ఉంటాయి? ఎలా హెల్ప్ అవుతాయి?**

రావణాసుర కథ ఐడియా రవితేజగారితో డిస్కస్ చేస్తున్నపుడే వచ్చింది. ఆయన ఇచ్చిన ఇన్‌పుట్స్ వలనే ఫారియా, రవితేజ గారి మధ్య వచ్చే సీన్స్ ఎక్స్‌ట్రార్డినరీగా వచ్చాయి..

**దర్శకత్వం చేయాలని ఉందా?**

దర్శకత్వం చేయాలని ఉంది. అదే అంతిమ లక్ష్యం కూడా... కానీ అపుడే కాదు..రచయితగా చాలా కమిట్‌మెంట్స్ ఉన్నాయి.. ప్రస్తుతం రచనపై దృష్టిపెట్టాను.

**మీ కొత్త ప్రాజెక్టులు?**

కళ్యాణ్‌రామ్‌గారి 'డెవిల్' విడుదలకు రెడీ అయ్యింది.. టైగర్ నాగేశ్వరరావు కి మాటలు రాశాను.. పుష్ప2 కోసం వర్క్‌చేస్తున్నా.. ఇంకొన్ని సినిమాలు చర్చల్లో ఉన్నాయి.

## డాక్టర్ నరేష్, పవిత్ర లోకేష్ 'మళ్లీ పెళ్లి'



నవరసరాయ డాక్టర్ నరేష్ వికె పరిశ్రమలో 50 గోల్డెన్ ఇయర్స్‌ను పూర్తిచేసుకున్న సందర్భంగా తాజాగా గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టును అనౌన్స్ చేశారు. ఈచిత్రంలో నరేష్‌కు జోడీగా పవిత్రా లోకేష్ నటిస్తున్నారు. మెగా మేకర్ ఎంఎస్ రాజు ఈచిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు.. నరేష్ స్వ యంగా నిర్మిస్తున్నారు. తెలుగు, కన్నడ, భాషల్లో రూపొందుతున్న ఈచిత్రంతో లెజెండరీ ప్రొడక్షన్ బ్యానర్ విజయ కృష్ణ మూవీస్‌ను నరేష్ పునఃప్రారంభించారు.. ఈచిత్రం టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్‌ను విడుదలచేశారు.. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ గా తెరకెక్కుతున్న ఈచిత్రానికి మళ్లీ పెళ్లి అనే టైటిల్‌ను ఖరారుచేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఓ అందమైన ఇంటిముందు పవిత్ర లోకేష్ ముగ్గు వేస్తుండగా, సాం ప్రదాయ దుస్తుల్లో నరేష్ ఆ ముగ్గు వేయటానికి ఆనందంగా చూస్తూ కన్పిస్తున్నారు.. ఈ పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉంది.. సినిమా పూర్తి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని తెలుస్తోంది.. నరేష్,పవిత్ర అందమైన కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తూ విడుదల చేసిన గ్లింప్స్‌కు మంచి స్పందన వస్తోంది.. సీనియర్ నటి జయసుధ, శరత్‌బాబు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్నారు.. ఈ వేసవిలో సినిమాను విడుదల చేస్తున్నట్టు నిర్మాతలు ప్రకటించారు.

## 'యమ డ్రామా' టైటిల్ ఆవిష్కరణ



యముడి పాత్రను సెంటరిక్ గా చేసుకుని సోషియో ఫాంటసీ కథాంశంతో వచ్చిన చిత్రాలన్నీ ప్రేక్షకుల ఆదరణ పొందాయి.. ఆ కోవలో అన్ని వయస్సుల వారిని ఆకట్టుకునేలా యమ డ్రామ చిత్రాన్ని మలిచిన యూనిట్‌కు అభి నందనలు తెలియజేస్తున్నానని ప్రముఖ నటి విజయశాంతి అన్నారు.. ఫిల్మీ మెజిక్ యన్స్ పతాకంపై యువచంద్ర, శివకు మార్, కౌటిల్య , సుదర్శన్ రెడ్డి హీరోలుగా, ప్రియాంక శర్మ, నేహాదేవ్ పాండే, హమీద హీరోయి న్లుగా నటిస్తున్నారు. టి.హర్షవర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు.. తోటకూర శివరామకృష్ణారావు నిర్మించిన ఈసినిమా విడుదలకు సన్నద్ధమవుతోంది.. ఈచిత్రం టైటిల్ లోగోను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సినీనటి విజయశాంతి ఆవిష్కరించారు.. ఈసందర్భం ఆమె మాట్లాడారు.. నేటి ట్రెండ్‌ను దృష్టిలో పెట్టుకుని యూత్‌ఫుల్ థ్రిల్లర్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కించినట్టుగా తెలుస్తోంద న్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు హర్షవర్ధన్, నిర్మాత టి.శివరామకృష్ణారావు మాట్లాడారు. సాయికుమార్, పోసాని, శివన్నారాయణ, వేణు వండర్స్, జెన్ని, గౌతంరాజు నటిస్తున్నారు.

## యూత్‌ను టార్గెట్ చేస్తూ ' రేవ్ పార్టీ'



సినిమాకు నేడు గ్లోబల్ మార్కెట్ ఓపెన్ అయ్యింది.. పాన్ ఇండియా స్థాయి నుంచి పాన్ వరల్డ్ స్థాయికి ప్రాంతీయ సినిమా ఎదిగింది.. దానికి తగ్గట్టుగానే ప్రేక్షకుడి ఆలోచన మారింది.. సినిమాను చూసే కోణం మారింది.... మూవీ లవర్స్ అభిరుచికి తగ్గట్టుగానే నేటి తరం దర్శకుడు తెరకెక్కించే చిత్రాల్లో ఆ వైవిధ్యం కొట్టొ చ్చినట్టు కన్పిస్తుంది.. వినూత్నమైన సిని మాను ఆదరించే ప్రేక్షకుల కోసం వస్తున్న సినిమా రేవ్ పార్టీ.. బోనగాని ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రాజు బోనగాని దర్శకత్వ సారధ్యం లో పాన్‌ఇండియాస్థాయిలో తెరకె క్కుతోంది.. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో చిత్రీకరణ జరుపుకోవటానికి సిద్ధ మైంది.. ఉగాది సందర్భంగా శుక్రవారం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.. ప్రముఖ నిర్మాత అభిషేక్ అగర్వాల్, టైగర్‌నాగేశ్వర్ దర్శకుడు వంశీ, మేజర్, గూఢచారి డైరెక్టర్ శశికిరణ్ తిక్కా, యువిఎ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ చిత్రంతో క్రిష్ సిద్ధిపల్లి హీరోగా నటిస్తున్నారు.. దర్శకుడు రాజు మాట్లాడుతూ, ఒకే షెడ్యూల్‌లో ఈచిత్రాన్ని పూర్తిచేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.


## 'నారాయణ అండ్ కో'

యంగ్ హీరో సుధాకర్ కోమాకుల ప్రస్తుతం చిన్న పాపిశెట్టి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. పాపిశెట్టి ఫిల్మ్స్ ప్రొడక్షన్స్, సుఖ మీడియా బ్యానర్లపై పాపిశెట్టి బ్రదర్స్ తో కలిసి సుధాకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. తాజా గా ఈచిత్రం టైటిల్‌ను విడుదల చేశారు.. ఈచిత్రానికి నారాయణ అండ్ కో అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఫిక్స్‌చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ హీరో, అతని కుటుం బాన్ని పరిచయం చేస్తోంది. ఇది ఒక విలక్షణ మైన కుటుంబ కథా చిత్రం.. ఆమని, దేవిప్రసాద్ ఇద్దరు అబ్బాయిల తల్లిదండ్రులుగా నటించారు. హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రం షూటింగ్ పార్ట్‌పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమ వుతోంది..



# యుద్ధాన్ని ఆపేందుకు స్పెయిన్ మధ్యవర్తిత్వాన్ని కోరనున్న చైనా

**బీజింగ్, మార్చి 24:** ఇటీవల రష్యాలో పర్యటించిన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ యుద్ధాన్ని ఆపేందుకు తన శాంతి ప్రయత్నాలను ముమ్మరం చేశారు. స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌ను బీజింగ్ రావాల్సిందిగా ఆహ్వానించారు. రష్యా..ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు మధ్యవర్తిగా వ్యవహరించడానికి తమతోపాటు స్పెయిన్‌ను కూడా ముందుకు రావాలని చైనా కోరుతోంది. ఈ నేపథ్యంలోనే సాంచెజ్‌ను చైనా ఆహ్వానించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెల 30,31 తేదీల్లో సాంచెజ్ చైనాలో



పర్యటించనున్నారు. ఈ యేడాది జులైలో రొటేషన్ పద్ధతిలో యూరోపియన్ యూనియన్ అధ్యక్ష స్థానాన్ని స్పెయిన్ స్వీకరించనున్నది. ఇప్పటికే యుద్ధం ఆపాలని పుతిన్‌కు జిన్‌పింగ్ సూచించారు. తన శాంతి ప్రణాళికను పుతిన్‌కు వివరించారు. అయితే, అందుకు నాటో దేశాలే అడ్డంకులు కల్పిస్తున్నాయని పుతిన్ ఆరోపిస్తున్నారు.

ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేయడం ద్వారా యుద్ధం కొనసాగేందుకు కారణమవుతున్నాయని పుతిన్ విమర్శిస్తున్నారు.

# లోక్‌సభలో ఆర్థికబిల్లు ఆమోదం

## 27కు లోక్‌సభ వాయిదా

**న్యూఢిల్లీ, మార్చి 24:** కేంద్ర బడ్జెట్‌లో ప్రతిపాదించిన ఆర్థిక బిల్లును కొన్ని సవరణలతో లోక్‌సభ ఆమోదించింది. ఎలాంటి చర్చలేకుండానే బిల్లును ఆమోదించడంతో ఈనెల 27వ తేదీకి సభ వాయిదా పడింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ క్రెడిట్‌కార్డులపై విదేశీ టూర్లకు చెల్లింపులు అన్న అంశం సరళీకృత జమల విధానం కింద ఆర్‌బిఐ పరిశీలనలో ఉందని, అయితే ఈ విదానం కింద పన్ను మూల వనరులనుంచే మినహాయించాలన్నది కూడా ఆర్‌బిఐ పరిశీలిస్తోందని లేనిపక్షంలో పన్ను ఎగవేతలకు ఆస్కారం ఉంటుందని మంత్రి తెలిపారు. రాయల్టీలపై పన్ను, సాంకేతికసేవలపై ఫీజులు ప్రవాసభారీయులకు ఇకపై పదినుంచి 20శాతానికి పెంచారు. బిల్లులోప్రధానంగా జిఎస్టిఇ అప్పిలేట్‌ట్రిబ్యునళ్లను దేశవ్యాప్తంగా ఏర్పాటుకు నిర్ణయించారు. అంతేకాకుండా న్యూఢిల్లీలో ప్రిన్సిపల్ బెంచ్ ఏర్పాటుతోపాటు రాష్ట్రాల్లో బెంచ్‌లను ఏర్పాటుచేస్తారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లేదా హైకోర్టు రిటైర్డ్ ఛీఫ్‌జస్టిస్‌లు ఈ అప్పిలేట్ ట్రిబ్యునళ్లకు ప్రాతినిధ్యం వహిస్తారు. అలాగే ఫ్యూచర్స్ ఆప్షన్ల ట్రేడింగ్‌లో అనవసర అధిక ట్రేడింగ్, నిరోధించేందుకు ప్రతిపాదించింది. మార్కెట్లు అనిశ్చిత స్థితిలో ఉన్నపుడు ట్రేడర్లు సహజంగానే పన్ను చెల్లింపులు తగ్గింపుకోసం దారులు వెదుకుతారు. దీనికోసం సెక్యూరిటీ లావాదేవీల పన్నును పెంచేందుకు నిర్ణయించారు. దీనివల్ల ప్రభుత్వానికి రాబడులుపెరగడంతోపాటు ఫ్యూచర్స్ ఆప్షన్లలో అక్రమాలకు కళ్లెంవేసేందుకు ఎస్‌టిటిని పెంచాలని నిర్ణయించింది.

డెట్‌మ్యూచువల్‌ఫండ్స్‌లో పెట్టుబడులు 35శాతం ఈక్విటీ షేర్లు దేశీయ కంపెనీల్లో పెట్టుబడులు




పెడితే వాటికి కూడా పన్ను వర్తిస్తుందని అంచనా అయితే ప్రస్తుతం ప్రభుత్వం దీర్ఘ కాలిక పన్ను ప్రయోజనాలను రద్దుచేసింది. అలాగే వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి సెక్యూరిటీల లావాదేవీలపన్నును పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 0.017గా ఉన్న ఈ పన్ను ఇపుడు 0.021శాతంగా ఉంటుందనిఅంచనా. అలాగే అంతకుముందు ఫ్యూచర్స్‌లో 0.0125శాతంగా ఉన్న సుంకాలను ఇపుడు 0.01శాతానికి చేర్చింది.

# ఏ దేశంలోనైనా పుతిన్‌ను అరెస్ట్ చేస్తే

## ఆ దేశంపై యుద్ధం ప్రకటిస్తాం : రష్యా హెచ్చరిక

**మాస్కో, మార్చి 24:** అంతర్జాతీయ నేర న్యాయస్థానం(ఐసిసి) జారీ చేసిన వారెంట్‌తో ఏ దేశమైనా తమ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను అరెస్ట్ చేసేందుకు యత్నిస్తే, ఆ దేశంపై యుద్ధం ప్రకటిస్తామని నాటో దేశాలనుద్దేశిస్తూ రష్యా హెచ్చరించింది. నాటోలోని 30 సభ్య దేశాల్లో అమెరికా కూడా ఒకటన్నది గమనార్హం. తమ



దేశంలోకి అడుగు పెడితే రష్యా అధ్యక్షుడు పుతిన్‌ని అరెస్ట్ చేస్తామని ఇటీవల జర్మనీ మంత్రి ఒకరు ప్రకటించిన నేపథ్యంలో రష్యా భద్రతామండలి ఉపకార్యదర్శి దిమిత్రి మెద్వెదేవ్ ఈ హెచ్చరిక చేశారు. 'పుతిన్‌ను అరెస్ట్ చేయాలన్న ఊహ ఎప్పటికీ నిజం కాదు. ఓవేళ వాస్తవమైందనే అనుకుందాం..ఉదాహరణకు పుతిన్ జర్మనీ వెళ్లారు. అక్కడ అరెస్ట్ చేశారనుకుందాం. అది రష్యా సమాఖ్యపై యుద్ధం ప్రకటించడమే. తక్షణమే మా క్షిపణులు, మిగతా ఆయుధాలన్నీ జర్మనీ ఛాన్సలర్ కార్యాలయంవైపు దూసుకుపోతాయి' అని మెద్వెదేవ్ హెచ్చరించారు. ప్రపంచానికి అణుముప్పు తప్పిపోయిందా..? అన్న ప్రశ్నకు..ఎక్కడా తగ్గలేదు. ఉక్రెయిన్‌కు వాళ్లు(నాటో దేశాలు) ఆయుధాలు పంపిస్తున్నకొద్దీ ఈ ముప్పు తీవ్రమవుతూనే ఉంటుంది' అని మెద్వెదేవ్ అన్నారు. ఉక్రెయిన్‌కు రానున్న 12 నెలల్లో 10 లక్షల రౌండ్ల ఆర్టిలరీ ఆయుధాలను పంపాలన్న ప్రతిపాదనకు యూరోపియన్ యూనియన్(ఇయు) ఆమోదం తెలిపింది. ఇది రష్యాకు మరింత ఆగ్రహం తెప్పించింది.

# భవిష్యత్‌లో రేడియో ధార్మిక సునామీ సరికొత్త ఉపద్రవాన్ని సృష్టించిన కిమ్ జోంగ్

**ప్యాంగ్యాంగ్, మార్చి 24:** ఆధునిక నియంతగా ప్రపంచ దేశాల్లో గుర్తింపు తెచ్చుకున్న ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్, మరో సరికొత్త ఉపద్రవానికి కారణమయ్యారు. ఇప్పటికే వరుసగా



అణ్వాయుధాలను పరీక్షిస్తూ పొరుగునే ఉన్న దక్షిణ కొరియా, జపాన్‌కు కంటి మీద కునుకు లేకుండా చేస్తోన్న ఆయన, ఇక కొత్తగా మరో సంచలనానికి తెరతీశారు. ఎప్పటికైనా మానవాళికి ప్రమాదకరంగా పరిణమించే అణ్వాస్త్రాలను సృష్టించారు. అణ్వాయుధ పరీక్షలపై అగ్రరాజ్యం అమెరికా ఆంక్షలను విధించినప్పటికీ, ఉత్తరకొరియా ఏ మాత్రం వాటిని లెక్కచేయట్లేదు. ఇప్పటి వరకు సముద్రాల్లో సంభవించే పెను భూకంపాల వల్ల ఏర్పడే సునామీని చూశాం. తాజాగా కృత్రిమ సునామీని సృష్టించే సామర్థ్యం గల డ్రోన్లు, అణ్వాయుధాలను తయారు చేసింది ఉత్తరకొరియా. అది కూడా రేడియో ధార్మిక శక్తి గత సునామీని సృష్టించే సామర్థ్యం గల డ్రోన్లు కావడం ప్రాధ్యాతను సంతరించుకుంది. దీన్ని ఉత్తరకొరియా విజయవంతంగా పరీక్షించింది కూడా. కిమ్ జోంగ్ ఉన్ స్వయంగా ఈ పరీక్షలను పర్యవేక్షించారు. పరీక్ష సమయంలో ఈ అండర్ వాటర్ న్యూక్లియర్ డ్రోన్ 80 నుంచి 150 మీటర్ల లోతులో సంచరించింది. 59 గంటలకుపైగా నీటి అడుగున ప్రయాణించింది. నిర్దేశిత గడువు ముగిసిన అనంతరం ఈ డ్రోన్ ఉత్తరకొరియా తూర్పు తీరంలో గల హంగ్యాంగ్ సమీపంలో సముద్ర జలాల్లో పేలిపోయింది. శత్రుదేశాలకు చెందిన యుద్ధనౌకలు, ఓడరేవులను రేడియో ధార్మిక సునామీలను సృష్టించడం ద్వారా నాశనం చేసే సామర్థ్యాలు గల న్యూక్లియర్ డ్రోన్లను ఉత్తరకొరియా విజయవంతంగా పరీక్షించినట్లు నివేదిక తెలిపింది.

అండర్ వాటర్ న్యూక్లియర్ డ్రోన్ పరీక్షలను కిమ్ జోంగ్ స్వయంగా పర్యవేక్షించినట్లు స్పష్టం చేసింది. ఆ సమయంలో ఆయన కుమార్తె కూడా అక్కడే ఉన్నట్లు పేర్కొంది.

# ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవికి నామినేట్ అయిన అజయ్ బంగాకు కరోనా

**న్యూఢిల్లీ, మార్చి 2:** ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవికి అమెరికా నామినేట్ చేసిన భారత సంతతి వ్యక్తి అజయ్ బంగాకు కరోనా సోకింది. దీంతో రెండు రోజుల భారత పర్యటనలో ఆయన కార్యక్రమాలన్నీ రద్దయ్యాయి. ప్రస్తుతం ఆయన క్వారంటైన్‌లో ఉన్నారు. పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో భేటీ కావాల్సి ఉంది. కొవిడ్ కారణంగా ఇప్పుడు అవన్నీ రద్దు కానున్నాయి. రోజువారీ పరీక్షల్లో భాగంగా అజయ్ బంగాకు కరోనా నిర్ధారణ పరీక్షలు చేయగా, కొవిడ్ సోకినట్లు నిర్ధారణ అయిందని అమెరికా ట్రెజరీ విభాగం ప్రకటించింది. ప్రస్తుతం ఆయనకు ఎటువంటి లక్షణాలు లేవని పేర్కొంది. కానీ నిబంధనల్లో భాగంగా ఒక్కరే క్వారంటైన్‌కు వెళ్లారని తెలిపింది. తన అభ్యర్థిత్వానికి మద్దతు కూడగట్టడం కోసం బంగా గత మూడు వారాలుగా ప్రపంచ దేశాల్లో పర్యటిస్తున్నారు. అందులో భాగంగానే ఆయన మార్చి 23, 24 తేదీల్లో భారత్‌లో పర్యటించాల్సి ఉండే. ఈ రెండు రోజుల పర్యటనలో భారత అభివృద్ధి, ప్రపంచ బ్యాంకు పాత్ర, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి సవాళ్ల వంటి అంశాలపై బంగా ఇక్కడి నాయకులతో చర్చిస్తారని యుఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ గతంలో ప్రకటించింది.

# రేపు షార్ నుంచి బాహుబలి రాకెట్ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), మార్చి 24 ప్రభాతవార్త** శ్రీహరికోటలో ఎల్‌విఎం3 రాకెట్ ప్రయోగానికి శనివారం ఉదయం 8:30 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. 24 గంటల కౌంట్‌డౌన్ తర్వాత ఆదివారం

### - కమర్షియల్ లాభాల కోసం మరిన్ని ప్రయోగాలకు ఊతం

### - ఇస్రో చైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ప్రయోగ ఏర్పాట్లు

ఉదయం 9 గంటలకు ఈ భారత బాహుబలి రాకెట్‌ను ప్రయోగించనున్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం దాకా షార్‌లో శాస్త్రవేత్తలు, ఇస్రో పెద్దలు ఎంఆర్ఆర్, ఎల్‌ఎబి సమావేశాలను నిర్వహించారు. ముందుగా అనుకున్నట్లే ప్రయోగ సమయాన్ని ఈ నెల 26న ఉదయం 9 గంటలకు నిర్ధారించారు. ఈ రాకెట్ యుకెకి చెందిన 36 ఉపగ్రహాలను 1182 సెకన్ల వ్యవధిలో అంతరిక్షంలోని కక్ష్యలో విడిచి పెట్టాల్సి ఉంది. భూమికి 450 కిలో



మీటర్ల దూరంలోని సర్క్యులర్ లోఎర్త్ ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహాలు ప్రవేశించిన తర్వాత ఇస్రో ఏర్పాటు చేసుకున్న భూకేంద్రాలకు సమాచారం అందుతుంది. ఇటువంటి ప్రయోగం గత ఏడాది అక్టోబర్ 23న కూడా జరిగి ఉంది. అయితే ప్రస్తుత రాకెట్ ఎల్‌విఎం3 విజయవంతమైన తర్వాత ప్రపంచంలోని వివిధ దేశాలు మన అంతరిక్ష ప్రయోగ కేంద్రం వైపు దృష్టి మరల్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు నమ్ము తున్నారు. గతంలో జిఎస్ఎల్‌వి మార్క్3గా పిలవబడిన ఈ భారీ బాహుబలి రాకెట్ ప్రస్తుతం ఎల్‌విఎం3గా పేరుపొందింది. ఆదివారం జరిగే రాకెట్ ఎల్‌విఎం3 - ఎం3 అనే పేరుతో వన్‌వెబ్ ఇండియా- 2 మిషన్‌గా శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ మిషన్‌ను విజయవంతం చేసేందుకు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ శుక్రవారం రాత్రి షార్‌కు చేరుకున్నారు. ఆయన ఆధ్వర్యంలో ప్రయోగ ఏర్పాట్లు జరుగుతుండగా, యుకె శాస్త్రవేత్తలు, వన్‌వెబ్ ప్రతినిధులు సైతం షార్‌లోనే ఉన్నారు. ఎల్‌విఎం3 రాకెట్ ఈ తరహాలో రూపొందించిన 6వది కాగా, ఇందులో ప్రయోగిస్తున్న 36 ఉపగ్రహాల బరువు ఏకంగా 5805 కిలోలుగా ఉంది.

# 2025 వరకెల్లా దేశంలో క్షయవ్యాధి నిర్మూలన :వన్ వరల్డ్ టిబి సమ్మిట్‌లో ప్రధాని మోడీ

**వారణాసి, మార్చి 24:** క్షయవ్యాధిపై ప్రపంచం జరిపే పోరాటంలో భారతదేశం 'వసుధైక కుటుంబం' అన్న భావనతో పని చేస్తోందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దేశంలో 2025 వరకెల్లా క్షయవ్యాధిని నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధాని తెలిపారు. శుక్రవారం ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో జరిగిన 'వన్ వరల్డ్ టిబి సమ్మిట్'లో ప్రధాని ప్రసంగించారు. ప్రపంచ క్షయవ్యాధి దినం సందర్భంగా ఈ సదస్సు జరిగింది. క్షయవ్యాధిపై ప్రపంచం జరిపే పోరాటానికి భారత్‌లోని శక్తిమంతమైన ఔషధ పరిశ్రమ గొప్ప బలమని ప్రధాని అన్నారు. ఈ వ్యాధిని నిరోధించే ఔషధాల్లో 80 శాతం భారత్‌లోనే తయారవుతున్నాయని ప్రధాని గుర్తు చేశారు. మన దేశంలో జరిగే ప్రతి నూతన ఆవిష్కరణ యావత్ ప్రపంచానికి మేలు చేయాలన్నది తన ఆకాంక్ష అని ప్రధాని అన్నారు. క్షయవ్యాధిని 2030నాటికి నిర్మూలించాలని ప్రపంచం లక్ష్యంగా పెట్టుకుంది. కానీ, ఈ వ్యాధిని 2025 వరకెల్లా తుదముట్టించాలన్నది భారత దేశ లక్ష్యమని ప్రధాని తెలిపారు. ఈ వ్యాధిపై పోరాటాన్ని 2014 నుంచి సరికొత్త ఆలోచనతో ప్రారంభించామని ప్రధాని తెలిపారు. క్షయవ్యాధి నిర్మూలన కోసం ప్రజల భాగస్వామ్యానికి పిలుపునివ్వగా అనూహ్య స్పందన లభించిందని ప్రధాని పేర్కొన్నారు. 10 లక్షలమంది టీబి రోగుల్ని సాధారణ పౌరులు దత్తత తీసుకున్నారని ప్రధాని తెలిపారు. టిబి రహిత భారత్ పేరుతో ఇచ్చిన ఆ పిలుపుతో 10, 12 యేళ్ల చిన్నారులు కూడా భాగస్వాములయ్యారని ప్రధాని తెలిపారు. 2018 నుంచి దాదాపు రూ.2000 కోట్లు నేరుగా టిబి బాధితుల ఖాతాల్లోకి వెళ్లాయన్నారు.75 లక్షలమంది బాధితులకు లబ్ధి చేకూరిందన్నారు.

# రూ.45లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌కు ఆమోదం

**న్యూఢిల్లీ, మార్చి 24:** ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్ర ప్రభుత్వం సమర్పించిన సుమారు రూ.45,03,097 కోట్ల బడ్జెట్‌కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. అదానీ గ్రూప్ కంపెనీల వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ దర్యాప్తుకు డిమాండ్ చేస్తున్న విపక్షాలు తమ ఆందోళనను కొనసాగిస్తుండగానే బడ్జెట్ అంశాన్ని సభ చేపట్టింది. అంతకుముందు లోక్‌సభ రెండు మార్లు వాయిదా పడింది. తర్వాత సభాపతి



ఓం బిర్లా ప్రభుత్వ వ్యయ ప్రణాళికపై విపక్షాలిచ్చిన కోత తీర్మానాన్ని చేపట్టగా సభ మూజువాణి ఓటుతో తిరస్కరించింది. అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2023,24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యయ అంచనాలు, వినియోగ బిల్లులను చర్చ కోసం ప్రతిపాదించారు. ఆ తర్వాత సభాపతి వాటిపై ఓటింగ్ జరిపారు. విపక్ష పార్టీల సభ్యులు సభ మధ్యలోకి వెళ్లి నినాదాలు కొనసాగిస్తుండగానే అధికార పక్షం బిల్లులలన్నింటికీ ఆమోదం తెలిపింది. వార్షిక బడ్జెట్‌కు 2,3 వంతు మంది సభ్యుల మద్దతు లభించినట్లయింది. ఆ సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ కూడా సభలో ఉన్నారు. బడ్జెట్ ఆమోదం ప్రక్రియ 12 నిమిషాల్లో ముగిసింది. లోక్‌సభ కార్యకలాపాలకు వరుసగా అంతరాయం కలగడంతో చర్చ లేకుండానే బడ్జెట్‌ను ఆమోదించినట్లయింది. బడ్జెట్ సంబంధిత బిల్లులన్నీ కూడా రాజ్యసభకు బదిలీ కానున్నాయి. చర్చించిన అనంతరం వీటికి ఎలాంటి సవరణలు ప్రతిపాదించకుండా ఆమోదించడం లేదా లోక్‌సభకు తిప్పిపంపించడం మాత్రమే ఎగువసభ చేయగలదు. బ్రిటన్ పర్యటనలో భారత ప్రజాస్వామ్యంపై వ్యాఖ్యలకు గాను రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని బిజెపి ఎంపి, అదానీ కంపెనీలపై సంయుక్త పార్లమెంటరీ కమితో దర్యాప్తు జరిపించాలని కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీల సభ్యుల పోటాపోటీ నినాదాల మధ్య రాజ్యసభ ఎటువంటి కార్యకలాపాలు చేపట్టకుండానే వాయిదాపడింది. ఎగువ సభ రెండు సార్లు సమావేశమైనా ఇదే పరిస్థితి ఎదురుకావడంతో అధ్యక్ష స్థానంలో ఉన్న డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ సభను వాయిదా వేశారు. అదానీ గ్రూప్ కంపెనీలపై జెపిసితో దర్యాప్తు జరిపించాలని కోరుతూ పలు ప్రతిపక్ష పార్టీల ఎంపిలు పార్లమెంట్ ప్రాంగణంలో ప్రదర్శన నిర్వహించారు. పార్లమెంట్ హౌస్ ఒకటో నెంబర్ గేటు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వం వహించారు. జెపిసిని నియమించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని విపక్ష నేతలు ప్రకటించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1249, మృతి ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,00,667

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1249 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,00,667కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,61,922 మంది కోలుకోగా 7927మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,818కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,40,677కి చేరగా,79,90,630 మంది వరకు కోలుకున్నారు. 1,48,430మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,33,061కి చేరింది.అందులో 67,59,374మంది కోలుకున్నారు. 71,597మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,853కి చేరింది.అందులో 40,34,902 మంది కోలుకున్నారు. 40,320మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,925కి చేరింది.అందులో 35,57,358 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై సుప్రీంకు 14 విపక్ష పార్టీలు

**న్యూఢిల్లీ, మార్చి 24:** రాజకీయ కుట్రలో భాగంగా సిబిఐ, ఇడి వంటి సంస్థలను మోడీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తున్న విపక్షాలు తాజాగా ఈ విషయంపై మూకుమ్మడిగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రతిపక్షాలపై కేంద్ర దర్యాప్తు ఏజెన్సీల విపక్షపూరిత వినియోగానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతృత్వంలో 14 రాజకీయ పార్టీలు శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి. ఈ పిటిషన్‌ను స్వీకరించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం, ఏప్రిల్ 5న విచారణ చేపట్టేందుకు అంగీకరించింది. కేంద్ర దర్యాప్తు సంస్థ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి దర్యాప్తు సంస్థలు, కేవలం బిజెపి ప్రత్యర్థులనే లక్ష్యంగా చేసుకుంటున్నాయని ఈ పిటిషన్‌లో విపక్షాలు ఆరోపించాయి. ఒకవేళ సిబిఐ, ఇడి కేసులు ఎదుర్కొంటున్న నేతలు బిజెపిలో చేరితే, ఆ తర్వాత వారిపై ఉన్నకేసులు ముగిసి పోతున్నాయని దుయ్యబట్టాయి. 95 శాతం కేసులు ప్రతిపక్షాలపైనే. అరెస్టుకు ముందు, తర్వాత దర్యాప్తు సంస్థలు పాటిస్తున్న మార్గదర్శకాలు ఏమిటీ? అని విపక్ష పార్టీలు ఈ పిటిషన్‌లో కోరాయి. కాంగ్రెస్ సహా, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, జనతా దళ్ యునైటెడ్ భారత్ రాష్ట్ర సమితి, రాష్ట్రీయ జనతా దళ్, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన, నేషనల్ కాన్ఫరెన్స్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు, డిఎంకె పార్టీలు సంయుక్తంగా ఈ పిటిషన్ దాఖలు చేశాయి. మరోవైపు విపక్షాల ఆరోపణలను బిజెపి తోసిపుచ్చింది. దర్యాప్తు ఏజెన్సీలు స్వతంత్రంగానే పనిచేస్తున్నాయని మరోసారి స్పష్టం చేసింది.



# ప్రపంచదేశాల్లో 68.30 కోట్లకుపెరిగిన వైరస్‌కేసులు 68.24 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 24:** ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు మళ్లీ ఉధృతం అవుతున్నాయి. రోజురోజుకూ రకరకాల వేరియంట్లు, ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడా తోడవుతుండటంతో కేసులు మరింతగా పెరుగుతున్నాయి. ప్రపంచ దేశాల్లోశుక్రవారం నాటికి 68.30 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.24 లక్షలమందిచనిపోయారు. మరో 40,087 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.61 కోట్లవరకూ నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.74 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.26 లక్షలమందిచనిపోయారు. మరో 6451 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.31 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.55 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.20 లక్షలమందిచనిపోయారు. మరో 7302 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.09 కోట్లవరకూ నమోదుకాగా మరో 28.95 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.50 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,549 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.82 కోట్లమందికి కరోనాసోకి 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,174 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,21,779 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,58,645 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,69,030 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 26,570 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,28,051 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# లండన్‌లో ఖలిస్థానీ అనుకూలవాదుల దుశ్చర్య: కేసు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు

**న్యూఢిల్లీ, మార్చి 24:** ఖలిస్థానీ అనుకూల వాదులు లండన్‌లోని భారత్ హైకమిషన్ భవనంపై ఎగురవేసిన జాతీయ జెండాను కిందికి దింపి దుశ్చర్యకు తెగబడిన ఘటన తీవ్ర దుమారానికి దారితీసింది. దీనిపై శుక్రవారం ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. హై కమిషన్ వద్ద జరిగిన ఘటనపై విదేశీ మంత్రిత్వ శాఖ నుంచి నివేదిక అందిన నేపథ్యంలో దానిపై చర్యలు తీసుకోవాలని హోం శాఖ ఢిల్లీ పోలీసుల్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే వారు కేసు నమోదు చేశారు. ఖలిస్థాన్ సానుభూతిపరుడు, 'వారిస్ పంజాబ్ దే' నాయకుడు అమృత్‌పాల్ సింగ్ అరెస్టుకు భారత్‌లో ముమ్మర యత్నాలు సాగుతున్న సమయంలో పలుదేశాల్లో ఖలిస్థాన్ అనుకూలురు భారత వ్యతిరేక చర్యలకు పూనుకున్నారు. ఆదివారం బ్రిటన్ రాజధాని లండన్‌లోని భారత రాయబార కార్యాలయం వద్ద గల త్రివర్ణ పతాకాన్ని దించేయగా, అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్‌పై ఏకంగా దాడికే దిగారు. ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రాలో పార్లమెంటు ముందూ పెద్దఎత్తున నిరసన నిర్వహించారు.



లండన్‌లోని భారత రాయబార కార్యాలయం వద్ద దుశ్చర్య నేపథ్యంలో అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. విధ్వంసానికి దిగిన వారలో ఓ అనుమానిత వ్యక్తిని స్కాట్లాండ్ యార్డ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# రాహుల్‌పై వేటు, ఇది చీకటి రోజు

**న్యూఢిల్లీ, మార్చి 24:** పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం రాజకీయంగా తీవ్ర దుమారానికి దారి తీసింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని పలువురు విపక్ష పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చీకటి రోజు అని, ప్రజాస్వామ్యం మరింత పతనమైందంటూ ట్విటర్ వేదికగా మోడీ సర్కారును దుయ్యబడుతున్నారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడంపై భారతీయ రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ సిఎం కెసిఆర్ స్పందించారు. భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో నేడు చీకటిరోజు. రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటువేయడం మోడీ దురంహంకారానికి, నియంతృత్వానికి పరాకాష్ట. రాజ్యాంగ సంస్థల్ని దుర్వినియోగం చేయడమే కాకుండా అత్యున్నత ప్రజాస్వామ్య వేదికైన పార్లమెంటును సైతం తన హేయమైన చర్యల కోసం మోడీ సర్కార్ వినియోగించుకోవడం గర్హనీయం. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు చేటుకాలం దాపురించింది. మోడీ పాలన ఎమర్జెన్సీని మించిపోతోంది. ప్రతిపక్ష నేతను వేధించడం పరిపాటిగా మారింది. నేరస్తులు, దగాకోరుల కోసం ప్రతిపక్ష నేతలపై అర్హత వేటు వేసి మోడీ పతనాన్ని కొనితెచ్చుకుంటున్నారు. పార్టీల మధ్య ఉండే వైరుధ్యాలకు ఇది సందర్భం కాదు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం కోసం బిజెపి ప్రభుత్వ దుశ్చర్యను ప్రజాస్వామ్యవాదులందరూ ముక్తకంఠంతో ఖండించాలి. బిజెపి దుర్మార్గ విధానాలను ప్రతిఘటించాలి అని కెసిఆర్ విజ్ఞప్తి చేశారు. రాహుల్‌గాంధీని లోక్‌సభ నుంచి అనర్హత వేటు వేయడం విస్మయం కలిగిస్తోందని ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. దేశం చాలా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోందని, యావత్ దేశాన్ని భయాందోళనలనకు గురిచేస్తున్నారంటూ మండిపడ్డారు. అహంకారంతో వ్యవహరిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా 130 కోట్ల మంది ప్రజలు ఏకం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాహుల్‌పై అనర్హత వేటు అనేది రాజ్యాంగాన్ని తప్పుదోవ పట్టించడమే. ఈ అంశంలో చూపిన తొందరపాటు అత్యంత అప్రజాస్వామికం. దీన్ని నేను ఖండిస్తున్నాను అంటూ భారతీయ రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ అన్నారు. ప్రధాని మోడీ నవ భారతంలో బిజెపి ప్రధాన టార్గెట్ ప్రతిపక్ష నేతలే. నేర చరిత్ర కలిగిన నేతలకు కేబినెట్ పదవులిస్తూ ప్రతిపక్ష నేతలను వారి ప్రసంగాల కారణంగా అనర్హులుగా ప్రకటిస్తున్నారు. మన ప్రజాస్వామ్యం నేడు మరింత పతనమవడాన్ని మనం చూస్తున్నాం పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని చంపేడయమే. అన్ని సంస్థలు కేంద్రం ఒత్తిడితో పనిచేస్తున్నాయి. దేశాన్ని దోచు కుంటున్న దొంగను దొంగ అని పిలవడం కూడా నేరమమైంది. నియంతృత్వ పాలనకు ముగింపు పలికే సమయం ఆరంభమైంది. ఈ పోరాటానికి ఇప్పుడు ఓ దిశ అవసరం అంటూ మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ మాట్లాడుతూ కోర్టు తీర్పు వెలువడిన 24 గంటల్లోనే రాహుల్‌పై అనర్హత వేటు నిర్ణయం రావడం ఆశ్చర్యకరం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
వ్యవసాయ మార్కెటింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం. 10/2022-23/EE(AM)VJA/AEE/K.Dist, తేది: 23.03.2023
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (వ్య.మా) విజయవాడ వారిచే కృష్ణ జిల్లాలోని కె.కొత్తపాలెం మరియు వేలేరు గ్రామముల నందు పశువైద్యశాల నిర్మాణపు పనులకు టెండర్లు కోరబడుచున్నవి. వివరాలు www.eprocurement.gov.inలో 25.03.2023, మ.1.00గం.నుండి చూడవచ్చును. ఫోన్: 9182361197.
సం/-, కార్యనిర్వాహక ఇంజనీరు, వ్యవసాయ మార్కెటింగ్, విజయవాడ.
DIPR.No. 8171/CL/Advt/1/1/2022-23 తేది: 24.03.2023

## మౌళిక వసతులు కల్పిస్తాం..గృహ నిర్మాణాలు చేపట్టండి

### సబ్‌కలెక్టర్ గీతాంజలిశర్మ

**కొల్లివర,మార్చి 24 ప్రభాతవార్త:** ప్రభుత్వం జగనన్నకాలనీల్లో అనేక మౌళిక వసతులు కల్పిందని,కావున ప్రతి లబ్ధిదారుడు గృహ నిర్మాణాలను చేపట్టాలని సబ్‌కలెక్టర్ గీతాంజలిశర్మ అన్నారు. శుక్రవారం బాపట్ల జిల్లా కొల్లూరుకు చెందిన మాజీ సైనికుడు ఇళ్ళ స్థలం విషయంలో కోర్టుకు వెళ్ళటంతో కోర్టు ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్నవరంలో ఉన్న స్థలాన్ని ఆమె అధికారులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా గీతాంజలిశర్మ మాట్లాడుతూ వైఎస్సార్ జగనన్నకాలనీల్లో గృహ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.అనంతరం బొమ్ముమానిపాలెం,మున్నంగి ఇసుకరీచ్‌లను జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలను ఆమె పరిశీలించారు.కార్యక్రమంలో తహశీల్దార్ నాంచారయ్య,ఆర్ఐ శ్రీనివాసరావు,సర్వేయర్ కట్టా వరప్రసాద్,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## క్షయవ్యాధి లక్షణాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**కొల్లివర,మార్చి 24 ప్రభాతవార్త:** క్షయవ్యాధి లక్షణాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండటం మంచిదని మండల వైద్యాధికారి లక్ష్మీసుధ అన్నారు.శుక్రవారం ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని మున్నంగిలో ఆరోగ్య సిబ్బంది,వైద్యాధికారులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మీసుధ మాట్లాడుతూ క్షయవ్యాధిగ్రస్తులకు మందులు ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో వైద్యాధికారి వేముల ప్రియాంక,ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి,సిబ్బంది పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భాజపా గడ్డిబొమ్మ దహనం

**గుంటూరు విద్య, మార్చి 23, ప్రభాతవార్త :**
జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కట్టా జవహర్‌బాబు ఆధ్వర్యంలో బిజెపి గడ్డిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జవహర్‌బాబు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ మీద డిఫమేషన్ కేసు వేసి ఆ కేసులో రెండు సంవత్సరాల జైలుశిక్షను,సూరత్‌కోర్టు వెలువడించిన సందర్భంగా ఆ చర్యని ఖండిస్తూ గడ్డిబొమ్మ దగ్ధం చేసినట్లు తెలిపారు.ఇలాంటి తప్పుడు కేసులకు రాహుల్ గాంధీ కానీ కాంగ్రెస్ పార్టీ కానీ భయపడదని రానున్న రోజుల్లో మోడీ ప్రభుత్వం చేసే ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తామని యువజన కాంగ్రెస్ తరపున తెలియజేశారు.కార్యక్రమంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలీ,డిసిసి ప్రెసిడెంట్ ఈశ్వరరావు,యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సందీప్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పగడాల ప్రసాద్,పాలపాటి అనిల్,జిల్లా ఉపాధ్యక్షులు అఖిల్,పశ్చిమ అధ్యక్షులు మహమూద్,యువజన కాంగ్రెస్ జిల్లా కమిటీ జగదీష్‌నాయుడు,జయరామ్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను మోసగించిన వారు అతీగతి లేకుండా పోతారు

### : మంత్రి ఆర్కె రోజా

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:**
జగన్న చరిష్మాతో ఎంఎల్ఏలుగా ఎన్నికై శాసనమండలి ఎన్నికల్లో మోసగించిన వారంతా అతిగతి లేకుండా పోతారని మంత్రి ఆర్‌కె రోజా తీవ్రవ్యాఖ్యలు చేసారు.చంద్రబాబు నాయుడు ఇప్పటికి సిగ్గు, ఎగ్గు లేకుండా ఇంకా వైస్రాయ్ రాజకీయాలను ఇప్పటికి చేస్తు న్నారన్నారు. చంద్రబాబును జనం తరిమి,తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపు ఇస్తున్నా అన్నారు. ఎన్టీఆర్, కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంలుగా ఉన్నప్పుడు జగన్ ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు ఎమ్మెల్యేలను కొన్న వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరు ఎమ్మెల్యేలను చంద్రబాబు కొన్నార న్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో చంద్ర బాబు వచ్చే ఎన్నికల్లో రెండు ఎమ్మెల్యే సీట్లు కూడా రావన్నారు.క్రాస్ ఓటింగ్ వేసిన ఎమ్మెల్యేల భవిష్యత్తు ఏంటో త్వరలో తెలుస్తుంది. ఎమ్మెల్యే సీట్లు రాని వారు, ప్రజల మధ్యకు వెళ్లే ధైర్యంలేని వారు చంద్రబాబు ప్రలోబాలకు గురయ్యారన్నారు.చంద్రబాబు జగన్‌కు ఎంత నష్టం చేయాలని చూస్తే అం తగా నష్టపోతారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైనాట్ 175 మాటకు కట్టుబడి ఎన్నికల్లో పోటీ చేస్తామన్నారు.దమ్ముధైర్యం ఉంటే చంద్రబాబు 175 పోటీ చేయాలన్నారు.శాసనమండలికి శాసనసభనుంచి స్ధానిక సంస్ధలు, ఉపా ధ్యాయ. పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి 21 ఎంఎల్సీ స్ధానాలకు పోటీ జరిగిందన్నారు.వీటిలో 17స్ధానాలు గెలిచి తమ పార్టీ తన సత్తా చాటుకుందన్నారు.కుట్ర రాజకీయాలు,కొందరు ప్రభుత్వ వ్యతిరేక శక్తులతో కలిసి రాజకీయం చేసి చంద్రబాబు పట్టభద్రుల నియోజకవరా ్గలను గెలుచుకున్నా దన్నారు,కు ట్రలు కుతం త్రాలతో చంద్రబాబు జనాన్ని నమ్మించలేదన్నారు. మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు నీచ రాజకీ యాలను నమ్మి వెళ్లిన నలుగురికి రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు.జగన్ బలంతో మేము గెలిచామన్నారు.చంద్రబాబు నమ్మి నాడు వెళ్లిన 23 మంది పరిస్థితి ఏమైందో ఆలోచించుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో 175కు 175 స్థానాలు గెలుచుకుని తీరతామన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ బదలీ

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:**
ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టుదేవానంద్ మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయ్యారు.ఆయన బదిలీకి రాష్ట్రపతి ద్రౌపదిముర్మ ఆమోద ముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ నోటి ఫికేషన్ జారీ చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్ర చూడ్ నేతృత్వంలోని కొలిజీయం బట్టుదేవానంద్‌ను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేస్తూ ప్రభుత్వానికి సిఫారసు చేసింది.దాంతో బట్టు దేవానంద్ బదిలీ చేయడాన్ని నిరసిస్తూ హైకోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరస నకు దిగి, ర్యాలీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రోద్బలంతోనే బదిలీలు జరిగా యని ఆరోపించారు. భోజన విరామ సమయంలో హైకోర్టు వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఏపీ అడ్వొకేట్స్ ఐక్యకార్యచరణ సమితిగా ఏర్పడి పలు తీర్మానాలుచేసారు.బట్టుదేవానంద్ బదిలీని పునఃసమీక్షాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, నాటి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, హైకోర్టు చీప జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాకు వినతి పత్రాలు ఇచ్చారు. ఇది జరిగి నాలుగు నెలలవుతున్న దశలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టుదేవానంద్ బదిలీపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొలిజియం సిఫార్సును ఆమోదించారు.దాంతో దేవానంద మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయ్యారు.

## టిడిపి గెలుపు..వైఎస్సార్సీ పతనానికి నాంది

### అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు శివరామచంద్రరాజు

**రాజవొమ్మంగి, మార్చి 24, ప్రభాతవార్త :** టిడిపి ఎమ్మెల్సీ గెలుపు వైసిపి పార్టీ పతనానికి నాంది అని అరకు పార్లమెంట్ టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు దం తులూరి శివరామచంద్రరాజు అన్నారు. అల్లూరి జిల్లా రంపచోడవరం డివి జన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో శుక్రవారం టిడిపి ఎమ్మెల్సీ విజ యంపై మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అద్యక్షతన టిడిపి పార్టీ శ్రేణులు విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేసారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో శివరామచంద్రరాజు మాట్లాడుతూ వైసిపి పార్టీ గుర్తుతో నెగ్గి టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి పసుమర్తి అనురాధను గెలిపించారంటే సొంతపార్టీలో వ్యతిరేకత ఉందంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పార్టీ గెలుపు ఖాయమని ధీమాను వ్యక్తం చేసారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాల్లో టిడిపి అభ్య ర్థులు గెలుపొందారని వెల్లడించారు. మేదావి అయిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు నడ పించగలరని అన్నారు. ప్రజలు జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకో వాలన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామ చంద్రరాజు,మండల టిడిపి ప్రధానకార్యదర్శి ముప్పన కేశవ్, రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, మాజీ సర్పంచ్ లోతా లక్ష్మణ రావు,మాకాడ బుల్లమ్మ, జెట్టి మధు, పెదిరెడ్ల సత్తిబాబు, మనువర్తి రామ కృష్ణ చౌదరి, నక్కా రాజు, షేక్ బాజీ, ముప్పన సావిత్రి, కోటిలింగ వీర బాబు, మరిచెట్ల రామలక్ష్మి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యార్థి భవిష్యత్‌కు ఎన్‌సిసి శిక్షణ ప్రయోజనకరం

**తెనాలి, మార్చి 24, ప్రభాత వార్త :**
విద్యార్థుల భవితకు క్రమశిక్షణతో కూడిన ఎన్‌సిసి శిక్షణ ప్రయోజనకరమని నల్లమోతు చెంచురామానాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని పి.వి.సుధారాణి అన్నారు. శుక్రవారం స్కూల్ ప్రాంగణంలో 2020=22సంవత్సరానికి 8వ ఆంధ్ర ఎయిర్ స్వాడ్రన్ ఎన్‌సిసి ట్రూప్ నెం.13విద్యార్థులకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. ఎన్‌సిసి అధికారి పులి భాస్కరరావు ఆధ్వర్యంలో ఎన్‌సిసి క్యాడెట్లకు స్కూల్ ప్రధానోపాధ్యాయుని సుధారాణి సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్‌సిసి సర్టిఫికేట్లు విద్యార్థులకు భవిష్యత్తులో పోటీ పరీక్షల్లోను, ఉన్నత విద్య అవకాశాలు పొందేందుకు, ఉద్యోగాల్లో రిజర్వేషన్‌కు ఉపయోగపడతామని, ఎన్‌సిసి విద్యార్థులు డిఫెన్స్‌లో చేయడం ద్వారా దేశానికి సేవ చేసే అవకాశం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో 8వ ఆంధ్రా ఎన్‌సిసి టి వన్ స్టాఫ్ పిట్టురెడ్డి పాల్గొన్నారు.

## 28, 29 తేదీల్లో ఢిల్లీలో జరిగే బిసి జనగనన దీక్షకు మద్దతునివ్వండి

**తెనాలి, మార్చి 24, ప్రభాత వార్త :**
జనాభా లెక్కల సేకరణలో భాగంగా బిసి కుల జనగణన జరిపిస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో కూడా ఆ ఊసు ఎత్తకపోవడం శోచనీయమని తమ సమస్య పరిష్కారం కోసం ఈనెల 28,29తేదీల్లో జనగణన దీక్ష చేపడుతున్నట్లు ఆ దీక్షకు రాజకీయ పార్టీలు తమ మద్దతు తెలపాలని రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు విన్నవించినట్లు శుక్రవారం మీడియాకు తెలిపారు. దేశంలోనే 29 రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు, బిసి సామాజిక వర్గాల ప్రతినిదుల మద్దతు కూడగడుతున్న నేపథ్యంలో ఏపి నుండి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు తమ దీక్షకు మద్దతు తెలపాలని, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే దీక్షా కార్యక్రమంలో తెలుగుదేశం పార్లమెంట్ సభ్యులు పాల్గొని తమ వాణి వినిపించాలని బిసి సమస్యలపై జరుగుతున్న ఉద్యమానికి టిడిపి తరపున ఊతమివ్వాలని శంకరరావు టిడిపి అధినేతను కోరినట్లు తెలిపారు.



## రాహుల్ గాంధీని పార్లమెంట్ నుండి బర్తరఫ్ చేయడం పట్ల ఖండన

**తెనాలి, మార్చి 24, ప్రభాత వార్త :** కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తూ ప్రశ్నించే వారి నోరు నొక్కుతుందని, ఆ క్రమంలోనే రాహుల్ గాంధీని పార్లమెంట్ నుండి అమానుషంగా భర్తరఫ్ చేశారని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త డాక్టర్ చందు సాంబశివుడు ఆరోపించారు. గత రెండు రోజులుగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అమానుష విధానాల పట్ల డాక్టర్ చందు సాంబశివుడు శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తీవ్రంగా స్పందించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదానీ ఆస్తులు పెంచడానికే పని చేస్తుందని ఆరోపించారు. వీటిపై ప్రశ్నించే కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్‌గాంధీపై వేటు వేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తమ పార్టీ నాయకత్వం ఆదేశాలకు అనుగుణంగా ప్రజాక్షేత్రంలో అధికార బిజెపి నాయకుల ఆగడాలను ఎండగడతామన్నారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అద్యక్షులు పొన్నూరు నాగసూర్యశశిధర్, మండల పార్టీ అధ్యక్షులు కె.భుల్లయ్య, శివరామకృష్ణప్రసాద్, ఎస్సీ సెల్ నాయకులు యం.చిట్టిబాబు, పి.స్టీవెన్‌బాబు, షేక్ మాబు, సత్యనారాయణ, వీరాస్వామి, కె.కృష్ణ, శ్రీను, పృద్వీ, రామప్ప తదితరులు పాల్గొన్నారు.

## కత్తెర సురేష్‌కుమార్ సమక్షంలో టిడిపి నుండి వైసిపిలో చేరికలు

**తెనాలి, మార్చి 24, ప్రభాత వార్త :** తాడికొండ మండలం గరికపాడు గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, తాడికొండ నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ సమన్వయ కత్తెర సురేష్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులైన టిడిపి గ్రామ నాయకులు వైసిపిలోకి రావడం ఆయన స్వాగతిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## కలుపు మొక్కలను ఏరి పారెయ్యడమే సముతి లక్ష్యం

### కత్తెర సురేష్‌కుమార్

**తెనాలి, మార్చి 24, ప్రభాత వార్త :** పార్టీకి ద్రోహం చేసిన కలుపు మొక్కలను ఏరి పారెయ్యడమే సముచితమని అవకాశవాద రాజకీయాలు చేసే వారు మూల్యం చెల్లించుకోక తప్పదని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ వెల్లడించారు. శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో పర్యటిస్తున్న క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో చోటు చేసుకున్న పరిణామాలపై సురేష్‌కుమార్ స్పందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఊరు, పేరు తెలియని ఎంతో మందికి రాజకీయ భవిష్యత్ ఇవ్వడమే కాకుండా కులమతాలకు అతీతంగా అందలమెక్కించారని అన్నారు. పదువులు వచ్చాక గతం మర్చిపోయి పార్టీకి ద్రోహం చేస్తే గుర్తించలేదని అనుకోవడం అమాయకత్వం అన్నారు. కరోనా సమయంలో ప్రాణభయంతో ఉన్న వారికి భరోసా ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకుని యువతకు భవిష్యత్ ఇచ్చారని అటువంటి ముఖ్యమంత్రి నిర్ణయాన్ని సమర్థించకుండా పక్కచూపులు చూసే వారిని ఏరి పారెయ్యడం సముచితమే అన్నారు. వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడితే మూల్యం తప్పదన్నారు. గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుండి సానుకూల స్పందన లభిస్తుందని సురేష్‌కుమార్ మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు, స్ధానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, గృహసారధులు, వాలంటీర్లు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షల దృష్ట్యా ఆర్టీసి సేవల్లో పలు మార్పులు

**తెనాలి, మార్చి 24, ప్రభాత వార్త :** తెనాలి డిపో పరిధిలోని ఆర్టీసి బస్సుల్లో ఏప్రియల్ 3నుండి 18వ తేది వరకు 10వ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకుని పరీక్షా హాలుకు వివిధ ప్రాంతాల విద్యార్థులు సకాలంలో చేరుకునే విషయంలో ఆర్టీసి కండెక్టర్లకు, డ్రైవర్లకు డిపో మేనేజర్ పలు సూచనలు చేశారు. విద్యార్థుల పరీక్షా సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ఆర్టీసి డిపోకు ఎటువంటి ఫిర్యాదులు రాకుండా సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పల్లె వెలుగు సర్వీసుల్లో ఉచితంగా ఎలాంటి బస్సు పాస్ లేకపోయినా పరీక్షా హాల్‌టికెట్ చూపించిన విద్యార్థులను వారి నివాస ప్రదేశం నుండి పరీక్షా కేంద్రం వరకు అనుమతించాలని సూచించారు. చెల్లుబాటు అయ్యే బస్‌పాస్ కోసం సిబ్బంది పట్టుబట్టకూడదన్నారు. పరీక్షలు నిర్వహించే అన్ని రోజుల్లోను టెన్త్ విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అనుమతించాలన్నారు.



## పింగళి భాగ్యలక్ష్మీకి "అవగాహన ఉగాది" పురస్కారం

**గుంటూరు కల్చరల్, మార్చి 24, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సాహితీవేత్త,ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ పింగళి భాగ్యలక్ష్మీకి ఉగాది పురసా ్కరం అందజేసింది.పింగళి భాగ్యలక్ష్మీ,గిరిభూషణరావు దంపతులను సంస్థ సభ్యులు ఘనంగా దుశ్శాలువాతో సత్కరించి,జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా రచయిత్రి ఎవికె సుజాత మాట్లాడుతూ పింగళి భాగ్యలక్ష్మీ బహుముఖ ప్రజా ్ఞశాలి అని 100కిపైగా కవితలు రాశారని,ప్రముఖ కవులు,సాహితీవేత్తలు, జాతీయ నాయకుల జీవితాల గురించి సామాజిక ఆరోగ్య అంశాల గురించి 400కి పైగా ఆర్టికల్స్ రాశారని ఎన్నెన్నో మన్ననలు పొందారన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నో బహుమతులు,పురస్కారాలు అందుకున్న పింగళి అలుపెరగని సాహిత్య సేవచేస్తూన్నారన్నారు.సత్కార గ్రహీత పింగళి భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ తనభర్త గిరిభూషణరావు సహకారం,అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి,ప్రముఖకవి రావిరంగారావుల ప్రోత్సా హంతోనే వివిధ రంగాల్లో ముందుకెళుతున్నానన్నారు.కార్యక్రమంలో రచయిత్రి విజయశ్రీ,పి.ఎస్.మూర్తి తదితరులు ప్రసంగించారు.



## ఎమ్మెల్సీ అనూరాధకు అభినందన

**అద్దంకి , మార్చి, 24 ప్రభాతవార్త :** శాసనసభ్యుల కోటాలో ఎమ్మెల్సీగా తెలుగుదేశం పార్టీ



నుండి పోటీ చేసి అనూహ్యంగా విజయసాధించిన పంచుమర్తి అనురాధకు అద్దంకి పట్టణ తెలుగుదేశం పార్టీ నేతలు అభినందనలు తెలియజేశారు. శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జోన్-3 సంబంధించి టిడిపి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీగా ఎన్నికైన పి. అనురాధ హాజరు అయ్యారు. అద్ద ంకి పట్టణ తెలుగుయువత అధ్యక్షలు వద్దవల్లి పూర్ణచంద్రరరావు పంచుమర్తి అనురాధకు ఎమ్మెల్సీగా ఎన్నికైనందుకు అభినందనలు తెలియజేశారు.

## భారత్ సమాజ్ పార్టీ అధ్యక్షునిగా 'ఆదాం'

**అద్దంకి , మార్చి, 24 ప్రభాతవార్త :** బాపట్ల జిల్లా భారత్ సమాజ్ పార్టీ అధ్యక్షులుగా అద్దంకి మండలం రాళ్లపల్లి గ్రామానికి చెందిన వాడెల ఆదాంను నియమించినట్లు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు సిహెచ్ సూర్యం ఉత్తర్వులో పెర్కొన్నారు. ఈ నియామకం నేపద్యంలో ఆదాం రెండేళ్లపాటు జిల్లా పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతారు.

## ఉప్పడు రైస్ మిల్లు వద్ద మృతదేహం

**కొరిశపాడు , మార్చి, 24 ప్రభాతవార్త :** మేదరమెట్లలోని జాతీయ రహదారిని ఆనుకొని వున్న ఉప్పుడు మిల్లు సమీపంలో మృతదేహాన్ని గుర్తించారు. శుక్రవారం ఉదయం మేదరమెట్ల పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్ఐ ఎం.వి శివకుమార్ ఆ ప్రాంతానికి వెళ్లి మృత దేహం వున్నట్లు గుర్తించారు. అయితే మృతుడిది అద్దంకి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన బి. రామకోటి రెడ్డిగా గుర్తించారు. ఆమేరకు గ్రామములోని వారి బంధువులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనపై మేదరమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోలేరమ్మ ఆలయ పునఃప్రతిష్ఠాపన

**బల్లికురవ , మార్చి, 24 ప్రభాతవార్త :** మండలంలోని కొమ్మినేనివారిపాలెంలో శుక్రవారం శ్రీపోలేరమ్మగుడి పునః ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలలో అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి, శాప్‌నెట్ ఛైర్మన్ బాచిన కృష్ణచైతన్య పాల్గొన్నారు. ముందుగా ఆలయం వద్ద పూజారులు వీరికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య, మండల ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు గ్రామ నేతలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 'గొట్టిపాటి' పరామర్శ

అద్దంకి , మార్చి, 24 ప్రభాతవార్త : మండలంలోని వెంకటాపురం గ్రామములో ఇటీవల మున్నంగి వీరాచారి కుమారుడు అవేష్ మృతి చెందగా అద్దంకి శాసనసభ్యులు గొట్టి ్టపాటి రవికుమార్ వారి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి నివాళులర్పించారు. అదే విధంగా గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు సందిపాము ఆగస్టీన్ తండ్రి మాజీ సర ్పంచ్ నరసయ్య మృతి చెందగా ఆయన చిత్రపటానికి కూడ ఎమ్మెల్యే రవికుమార్ నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఆలయ ప్రతిష్ఠాపన పూజల్లో పాల్గొన్న 'గొట్టిపాటి'

**బల్లికురవ , మార్చి, 24 ప్రభాతవార్త :** మండలంలోని కొమ్మినేనివారిపాలెంలో ఆయల ప్రతిష్ట పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక పూజలలో అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. శ్రీపోలేరమ్మ నాంచారమ్మ గంగానమ్మ పోతురాజు స్వామి వార్ల శిఖర మూలవిరాట్‌ల పునః ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రవికుమార్ హాజరు అయ్యారు.

## ప్రభుత్వ వైద్యశాల దంతవైద్యుని మృతి

**అద్దంకి , మార్చి, 24 ప్రభాతవార్త :** అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలో గత 5ఏళ్లగా డెంటల్ డాక్టర్‌గా ఎన్. శ్రీనివాసరెడ్డి పనిచేస్తున్నారు. ఈయన శుక్రవారం సాయంత్రం 4గంటల ప్రాంతంలో డాక్టర్ ఎన్ శ్రీనివాసరెడ్డి (50) ఆకస్మికంగా మృతి చెందారు. అందిన వివరాలు ప్రకారం డాక్టర్ ఎన్. శ్రీనివాసరెడ్డి మధ్యాహ్నం 3గంటల వరకు విధులు నిర్వహించి, ధనలక్ష్మి లాడ్జిలో ఆయన నివాసముంటున్న గదికి చేరుకున్నట్లు సమాచారం. అయితే 4గంటల తరువాత లాడ్జివారు డాక్టర్ బెడ్‌మీద పడిపోయి వుండటాన్ని గుర్తించి వైద్యశాల సిబ్బందికి సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ధనలక్ష్మిలాడ్జిలోని రూముకు ఆసుపత్రికి సంబంధించినవారు చేరుకుని ప్రైయివేటు వాహనంలో వైద్యశాలకు తరలించారు. అప్పటికే డాక్టర్ ఎన్ శ్రీనివాసరెడ్డి మృతి చెందినట్లు డాక్టర్‌లు గుర్తించారు. ఈయన కుటుంబసభ్యులు నెల్లూరు పట్టణంలో నివాసం వుంటున్నారు. కరోనా సమయంలో రామా టాకీస్ పక్కవీధిలోని ధనలక్ష్మి లాడ్జిలో ప్రత్యేంగా రూం తీసుకొని నివాసం వుంటున్నారు. డాక్టర్ మృతితో అద్దంకి వైద్యశాలలో విషాదఛాయలు అల్లుకున్నాయి.

## పాఠశాలకు మెష్ వితరణ

**అద్దంకి , మార్చి, 24 ప్రభాతవార్త :** అద్దంకిలోని శ్రీప్రకాశం బాలకల ఉన్నత పాఠశాల రెండవ అంతస్తు మెట్లకు ఇనుపగేటును అద్దంకి పట్టణానికి చెందిన ప్రముఖ వస్త్రవ్యాపారి పట్టణ మాజీ కౌన్సిలర్ నాగసూరి శ్రీనివాసరావు బహుకరించారు. దీని విలువ సుమారు 30వేలు రూపాయాలువుంటుంది. ఆ మేరకు శుక్రవారం పాఠశాలలో గేటును ఏర్పాటు చేయగా ఇన్‌చార్జి హెచ్ఎం సుంకర శ్రీదేవి, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ పేరం సుధాకర్‌రెడ్డి నాగసూరి శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు. కుమార్తె హరిణి, ఆశీష్‌ల వివాహాన్ని పురస్కరించుకుని మెట్ల ద్వారానికి ఇనుప గేటును బహుకరించినట్లు నాగసూరి వెల్లడించారు.

## పర్వతరెడ్డికి ఉపాధ్యాయుల అభినందన

**అద్దంకి , మార్చి, 24 ప్రభాతవార్త :** తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి ఎన్నికైయ్యారు. ఈ ఎన్నికల సందర్భంగా అద్దంకి ప్రాంతంలో చంద్రశేఖరరెడ్డి తరుపున ప్రచారంతోపాటు ఆయనకు అనుకూలంగా ఓటింగ్ చేయించడంలో ఉపాధ్యాయులు కె.సాంబశివరావు, ఎం. రమణారెడ్డిలు చురుకుగా పనిచేసారు, ఆమేరకు నెల్లూరు లోని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రమణారెడ్డి, సాంబశివరావులు చంద్రశేఖరరెడ్డికి దుశాలువాతో సత్కరించి బోకే అందజేసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

## నేటి నుండి గాలికుంటు వ్యాధికి టీకాలు

**అద్దంకి , మార్చి, 24 ప్రభాతవార్త :** అద్దంకి పశువైద్యశాల పరిధిలో శనివారం నుండి వచ్చేనెల 24వ తేది వరకు గాలికుంటు వ్యాధికి టీకాల కార్యక్రమాల జరుగుతుందని అద్దంకి వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర ఎం. మోహనరావు తెలియజేశారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. శనివారం ఉదయం 9గంటలకు ఈ కార్యక్రమాన్ని స్థానిక అద ్దంకి ఏరియా పశువైద్యశాలలో ప్రారంభించనున్నట్లు ఆయన వివరించారు.

## నేడు పి.గుడిపాడులో 'గడప గడపకు మన ప్రభుత్వం'

**కొరిశపాడు , మార్చి, 24 ప్రభాతవార్త :** మండలంలోని పి.గుడిపాడు గ్రామములో శనివారం సాయంత్రం 4.30గంటలకు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్ఆర్‌సిపి అద్దంకి నియోజకవర ్గ కార్యాలయ ప్రతినిధి తెలిపారు. గ్రామంలోని ఎస్.సి. కాలనీ వద్దనుండి ఈ కార్యక్రమం ప్రారంభమౌతుందని అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి, శాప్‌నెట్ ఛైర్మన్ బాచిన కృష్ణచైతన్య ముఖ్యఅతిధిగా పాల్గొంటారని పెర్కొన్నారు.

## సిఎం ఇంటికి పంపించటానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారు

### మాజీమంత్రి ప్రత్తిపాటి



**నాదెండ్ల, మార్చి24, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపించటానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారని, పార్టీ శాసనసభ్యులే ఆయన మాట వినే పరిస్దితి లేదని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం రాత్రి నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో జరిగిన రెడ్డి పేరంటాలమ్మ తిరుణాలలో ఆయన ముఖ్య అతధిగా పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్మోహ్‌రెడ్డికి పట్టభద్రులు, ఆ పార్టీ శాసనసభ్యులు బుద్ది చెప్పారన్నారు. రేపు రాబోయే ఎన్నికలలో రాష్ట్ర ప్రజలుకూడా బుద్ది చెప్పటానికి సిద్దంగా ఉన్నారన్నారు. చంద్రబాబు నాయుడుగారు తిరిగి ముఖ్యమంత్రి కావటం ఖాయమని ప్రత్తిపాటి అన్నారు. ఈ రాష్ట్రంలో రైతాంగం కష్టాలలో ఉందని, పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం కూడా అందటంలేదని ప్రత్తిపాటి అన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనను చూసిన దేవుడు తట్టుకోలేక స్క్రిప్ట్‌ను తిరగరాసాడని ప్రత్తిపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు



**నాదెండ్ల, మార్చి24, ప్రభాతవార్త:** ప్రతి గ్రామంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా అన్నారు. శుక్రవారం నాదెండ్ల మండలం సంకురాత్రిపాడు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధిగా జాన్‌సైదా పాల్గొని 250మందికి ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ప్రతిపక్ష నాయకుడు షేక్ రవూఫ్ మాట్లాడుతూ జ్ఞానేశ్వర ఫౌండేషన్ ద్వారా జాన్‌సైదా చేస్తున్న సేవలు చాలా గొప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గొంటు శ్రీనివాసరెడ్డి, బివి రెడ్డి, బిళ్లా శివయ , సంకురాత్రిపాడు చిట్టిబాబు, మానుకొండ శేషిరెడ్డి, నకరికంటి శ్రీకాంత్, మోజెస్, కరీం, జిలాని, లాలూ, ఇమ్రాన్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాధనాన్ని దోచకున్నవారిని శిక్షించి నరేంద్రమోదీ నిజాయితి నిరూపించుకోవాలి



**చిలకలూరిపేట, మార్చి24, ప్రభాతవార్త:** కొన్ని వేలకోట్ల రూపాయిల ప్రజాధనాన్ని దోచుకొని విదేశాలకు పారిపోయిన నీరవ్‌మోడి, లలిత్ మోడీలను భారతదేశానికి రప్పించి ప్రజాధనాన్ని స్వాధీనం చేసుకొని ప్రధాని నరేంద్రమోడీ నిజాయితి నిరూపించుకోవాలని కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పులుగుజ్జు చంద్ర ఆధ్వర్యంలో రాహుల్‌గాంధి పై పెట్టిన అక్రమకేసులకు వ్యతిరేకంగా పార్టీ కార్యాలయం నుండి నరసరావు పేట సెంటర్ వరకు నాయకులు, కార్యకర్తలు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్బంగా పులుగుజ్జు చంద్ర మాట్లాడుతూ సత్యంమీద అసత్యం, న్యాయం మీద అన్యాయం చేస్తున్న దాడికి ప్రత్యక్ష నిదర్శనం రాహుల్‌గాంధి మీద పెట్టిన అక్రమకేసు, విధించిన శిక్ష అని ఇది రాహుల్‌గాందిని జైలుకు పంపాలని ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న కుట్రలు, కుతంత్రాలలో భాగమన్నారు. నిరసన ప్రదర్శన అనంతరం ప్రధాని నరేంద్రమోదీ ఫ్లెక్సిని దగ్దం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శులు గోవిందు శంకర శ్రీనివాసన్, ఉప్పుటూరి అనిల్‌కుమార్, అన్నపురెడ్డి ఈశ్వర్, స్వప్నకుమార్, షేన్ నసిరుద్దీన్, షేక్ భాషా, అల్లం సుబ్బారావు, సిరమా కళ్యాణ్, జిల్లిబోయిన అమరలింగేశ్వరరావు, పి అరుణాచలం, మాచవరపు కొండలు, చిలకా నాగరాజు, షేక్ నాజ్‌సిరాజ్, షేక్ ఉమర్‌ఆలి, కే శ్రీహరి, షేక్ సుభాని, బిగోపి తదితర నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో నగరోదయ కార్యక్రమం



**చిలకలూరిపేటటౌన్, మార్చి24, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ వారి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలోమున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్‌వాడి, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్స్‌తో కలసి నగరోదయ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా పట్టణంలోని 11వ వార్డులో ఎస్‌డిజి లో భాగంగా ఎనిమీయా లోపంతో బాధపడుతున్న గర్బిణి స్త్రీలను, మరియు 5 సంవత్సరాల వయసులోపు పిల్లలు, వయసుకు తగ్గ బరువు, ఎత్తు మరియు పౌష్టిక ఆహారం లేక భాదపడుచున్న పిల్లల ఇంటికి వెళ్లి వారితో మాట్లాడారు. అధికారులతో పాటు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొని అధికారులకు తగు సూచనలు ఇస్తూ గర్బిణి స్త్రీలు, పిల్లలు, పౌష్టిక ఆహారం లోపంలేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిదంగా ఓటర్ ఐడికి ఆధార్ అనుసంధానం, పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రతా తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్, పట్టణ ఆరోగ్యకేంద్రాలకు సంబందించిన డాక్టర్లు, అంగన్‌వాడి ఐసిడిఎస్, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనపర్రులో సచివాలయం తనిఖీ



**నాదెండ్ల, మార్చి24, ప్రభాతవార్త:** మండలంలోని కనపర్రు గ్రామంలో శుక్రవారం స్పెషల్ ఆఫీసరడే సందర్బంగా ట్రాన్స్యాక్‌వాక్ మరియు కాఫీవిత్ క్లాప్ మిత్రా కార్యక్రమాలు నిర వ్హించారు. ఎంపిడిఓ జాకీర్‌హుస్సేన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడి స్కూల్స్, చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాలు, జడ్‌పి హైస్కూల్ మరియు సచివాలయం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వి వెంకటేశ్వర్లు, ఏఈ సూర్యతేజ, ఎంఈఓ ఆంజనేయులు, సిఆర్‌పిఈ రమణారెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వారి సిబ్బంది, పంచాయితి కార్యదర్శి కాంతారావు, మరియు కనపర్రు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ పనుల గురించి వాటికి అవసరమైన వసతులను గురించి చర్చించారు.

## త్రోబాల్ పోటీలలో నేషనల్ లెవల్‌లో 3వస్థానం దక్కించుకున్న బండారు ఉమామహేశ్వరరావుకు సత్కారం

**చిలకలూరిపేట, మార్చి24, ప్రభాతవార్త:** త్రోబాల్ నేషనల్ పోటీలలో ఇండియా నుంచి పాల్గొని 3వస్దానం దక్కించుకున్న బండారు ఉమామహేశ్వరరావును ఎపి సమైక్య వడ్డెర సంక్షేమసంఘం నాయకులు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల అంజమ్మ తదితరులు శుక్రవారం సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఘనంగా సత్కరించి రూ 50వేలు నగదును అందించారు. ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు శివయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల అంజమ్మలు మాట్లాడుతూ మన వడ్డెర ముద్దుబిడ్డ ఉమామహేశ్వరరావు నేషనల్ ఇండియన్ తరుపున పాల్గొని 3వస్దానం దక్కించుకోవడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సమకూరాలని, వడ్డెర సంక్షేమసంఘం మద్దతు ఉమామహేశ్వరరావుకు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాము, ప్రధాన కార్యదర్శి బండారు సాంబశివరావు, రాష్ట్ర జనరల్ సెక్రటరి తన్నీరు సురేష్‌బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి వేములు శ్రీనివాసరావు, రాష్ట్ర గౌరవ ఉపాధ్యక్షులు దేరంగుల హనుమంతురావు, రాష్ట్ర సెక్రటరి వేమలు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం కేవలం ప్రకటన రూపంలో మాత్రమే ఉంది

### : జనసేన నాయకుడు పెంటేల బాలాజీ



**చిలకలూరిపేట, మార్చి24, ప్రభాతవార్త:** ఆకాల వర్షాలవలన పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కేవలం ప్రకటనల రూపంలో మాత్రమే ఉన్నదని, అధికారులు కానీ, నాయకులుగానీ, స్దానిక మంత్రి విడదల రజిని కానీ పంట నష్టపోయిన రైతులను పరామర్శించిన దాఖలాలు లేవని జనసేన నాయకుడు పెంటేల బాలాజీ అన్నారు. శుక్రవారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన నాయకుడు పెంటేల బాలాజీ తదితర నాయకులు నియోజకవర్గంలోని దింతెనపాడు గ్రామ పొలాలలో పర్యటించారు. ఈ సందర్బంగా మొక్కజొన్న, మిర్చి తదితర పంటపొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్బంగా రైతులు మాట్లాడుతూ 2ఎకరాలు పంట వేస్తే నల్లి తెగులు వల్ల పంట సర్వనాశనం అయిందన్నారు. అకాల వర్షాల కారణంగా మొక్కజొన్న, మిర్చి పంటలు నాశనమయ్యాయని ఇంతవరకూ నాయకులు కానీ రైతు భరోసా ఉద్యోగుల కానీ రాలేదని బాలాజీతో ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపాడు మండల ఉపాధ్యక్షులు మల్లాకోటి, గుంటూరు జిల్లా కార్యదర్శి జగదీష్, సంయుక్త కార్యదర్శి సుబ్బారావు, బొందలపాటి రాజేష్, వాసు, భాస్కరరావు, వెంకట్రావు, తాటి సాంబయ్య, బి ఆజయ్‌కుమార్, బి హరికృష్ణ, టి కృష్ణ, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రోగ్రాం కమిటి కార్యదర్శి ఆచ్చుకోల బ్రహ్మాస్వాములు, ఆచ్చుకోల అరుణ్‌కుమార్, పగడాల వెంకటేశ్వర్లు, గోవింద్ గణేష్, ఎస్‌ఆర్ టైలర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందచేత



**చిలకలూరిపేట, మార్చి24, ప్రభాతవార్త:** డిఎస్‌ఆర్ మిత్రమండలి, కావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్దుల ఆధ్వర్యంలో శుక్రవారం పసుమర్రు గ్రామంలో ఉన్న శ్రీ మద్దికామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరతగతి చదువుతున్న విద్యార్దులకు ఉచితంగా ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, షార్ప్‌నర్లు, ఎరేజర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న దామచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్దులు ముఖ్యంగా మదు విషయాలు నేర్చుకోవాలని సత్యమే పలకటం, నిజాన్ని నిర్భయంగా పలకటం, క్రమశిక్షణ కలిగిఉండలం ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాష్టర్ యాసిన్, గుంటూరు పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ రమణబాబు, హింది ఉపాధ్యాయులు ఎస్‌వి అప్పారావు, వ్యాయామ ఉపాధ్యాయులు పఠాన్ ఖాదర్‌మస్తాన్, డి ఏసన్న, జి అనసూయ, ఆర్ వెంకటేశ్వర్లు, ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు వాటి దుష్ప్రభావాలపై అవగాహన



**యడ్లపాడు, మార్చి 24, ప్రభాతవార్త** : శ్రీ మిట్టపల్లి కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ప్రత్తిపాడు మరియు కళాశాల జాతీయ సేవా సమితి సంయుక్త అధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపి కృష్ణ పర్యవేక్షణలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల అదేశాలను సారంగా శుక్రవారం మాదకద్రవ్యాలు వాటి దుష్ప్రభావాలు అనే అంశంపై కళాశాలలో విద్యార్దులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎన్ అన్నపూర్ణ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరెండెంట్, స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో గుంటూరు, మరో గౌరవ అతిధి కె మణికంఠ అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరెండెంట్ వారు విచ్చేసి ప్రసంగించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎన్ అన్నపూర్ణ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాటి దుష్ప్రభావాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విపులంగా వివరించి, మత్తు పదార్ధాలకు విద్యార్దులు బానిసలు అవకూడదని వీటి దుష్ప్రభావాలపై అవగాహన కలిగి ఉండాలని అకాంక్షిస్తూ, ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి వీటిని ఉపయోగిస్తే చట్టరిత్యా తీసుకోబోయే చర్యలు ఎన్‌డిపిఎస్ 1985చట్ట పరమైన చర్యలు వివరించటం జరిగింది. మరో గౌరవ అతిధి కె మణికంఠ మాట్లాడుతూ మత్తు పదార్దాలకు బానిసలు అవటం వల్ల మెరుగైన సమాజానికి అడ్డుకట్ట అని తద్వారా వ్యక్తిగత సమాజ పురోగతి అగిపోతుందని గుర్తుచేస్తూ మాదక ద్రవ్యాలకి దూరంగా ఉండవలసిన అవశ్యకతను, ఉన్నతలక్షణాలను వివరించారు. కళాశాల యాజమాన్యం ఎమ్‌బివి సత్యనారాయణ సెక్రటరీ మరియు వైస్ ప్రెసిడెంట్ ఎమ్ కిషోర్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ గీత సబ్‌ఇన్‌స్పెక్టర్ స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో ప్రత్తిపాడు స్టేషన్, ఎవో సిహెచ్ శ్రీనివాస్, కళాశాల జాతీయ సేవాసముతులు సమన్వయ అధికారి జయరావు మిరియాల, వివిధ విభాగాధిపతులు, విద్యార్దిని, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పులబాద తాళలేక కౌలు రైతు అత్మహత్య

**యడ్లపాడు, మార్చి 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్త సొలస గ్రామానికి చెందని కౌలు రైతు అత్మహత్యకు పూనుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై పి రాంబాబు వివరిస్తూ కొత్తసొలస గ్రామానికి చెందిన కిలారు సాంబశివరావు రైతు అని అతనికి సొంత భూమి ఒక ఎకరం ఉండాగా మిగిలిన సుమారు 9ఎకరాల వరకు కౌలుకు తీసుకొని మిరప, ప్రత్తి పంటలు సాగుచేస్తున్నాడని, అయితే పెట్టుబడుల నిమిత్తం సుమారు 15లక్షల రూపాయల వరకు అప్పులు చేయటం జరిగిందని, వాటిని తీర్చలేనేమోనన్న భయంతో అత్మహత్యకు పూనుకొని ఉంటాడని అనుమానం వ్యక్తపరిచారు. తన వెనుక నున్న అవుదూరి రామకృష్ణారెడ్డి ఖాళీ ఇంటి స్దలంలో ఉన్న వేపచెట్టుకు ఉరివేసుకొని అత్మహత్యకు పూను కున్నాడని, ఇతనికి మొదటి భార్య పద్మ సుమారు 15సంవత్సరాల క్రితం విడాకులు తీసుకొనగా తదుపరి రెండవ భార్య అనితను వివాహం అడగా అమెకు ఇరువురు పాపలు ఉన్నారని తెలిపారు. మృతుడి తండ్రి కిలారు వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు అదారంగా కేసు నమోదుచేసుకొని దర్యాప్తునిర్వహించుతున్నామని తెలిపారు.

## ప్రారంభమైన పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలు



**యడ్లపాడు, మార్చి 24, ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలు శుక్రవారం నుంచి ముస్లింలు ప్రారంభించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో గురువారం సాయంత్రం అకాశాన నెలవంక దర్శనం కావడంతో ముస్లింలు ఎంతో సంతోషంగా దువా చేసి దీక్షలు సిద్దం అయ్యారు. అదేరోజు రాత్రి రంజాన్ మాసానికే ప్రత్యేకమైన తరావిహ్ నమాజ్‌లను అన్ని మసీదుల్లో చదవడం ప్రారంభించారు. దీంతో రాత్రి 8.30 నుంచి 10.30గంటల వరకు అన్ని మసీదుల్లో మతపెద్దల బయాన్‌లు, తరావిహ్ నమాజ్‌లు కొనసాగాయి. ఏ మసీదులో చూసిన దీక్షలు చేపట్టే వారే కాకుండా ఇతర కారణాలతో దీక్షలు చేపట్టిన వారు కూడా నూతన వస్త్రాలు ధరించి తరావిహ్ నమాజ్‌కు

## కొలకలూరులో వ్యవసాయ కళాశాల విద్యార్ధినుల ర్యాలీ



**తెనాలి, మార్చి 24, ప్రభాత వార్త :** బాపట్ల వ్యవసాయ కళాశాలకు చెందిన చివరి సంవత్సరం చదివే డిగ్రీ విద్యార్థినులు కొలకలూరు గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్ ఈనెల 15వ తేది నుండి 29వ తేది వరకు నిర్వహిస్తున్న నేపద్యంలో శుక్రవారం గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ వీధులను శుభ్రం చేస్తూ స్వచ్ఛభారత్, ఆరోగ్య భారత్ అంటూ నినాదాలు చేశారు. గ్రామంలోని మసీదు బజారు నందు విద్యార్థినులు వీధులను శుభ్రం చేస్తూ చెత్తను తొలగించి పరిసరాల పరిశుభ్రంపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోని మహిళలకు పెరటి తోటల వల్ల కలిగే లాభాలను విద్యార్థినులు తెలియజేశారు. పెరటి తోటల పెంపకంలో ఎటువంటి రసాయనలు ఉపయోగించని పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలను పండిచుకోవచ్చునని మహిళలకు వివరించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రసన్నకుమారి, గ్రామ పంచాయితీ ఉద్యోగి జగదీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులు రాజ్యాధికార సాధన లక్ష్యంగా కార్యాచరణ



**మంగళగిరి, మార్చి 24, ప్రభాతవార్త :** రాజ్యాధికార సాధన లక్ష్యంగా దళిత, దళిత క్రైస్తవుల ఆత్మీయ సమావేశం ఈఎస్సార్ గార్డెన్స్ నవులూరు మంగళగిరి నందు సిఎన్‌బి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సిఎన్‌బి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విశ్రాంత డిఐజి చావల బాలస్వామి పాల్గొని మాట్లాడుతూ దళితుల సమస్యలు సామాజిక సమస్యగానే కాకుండా అవి రాజకీయ సమస్య అని కూడా తెలిపారు. అంబేద్కర్ ఆశించినట్లుగా దళితులు-దళిత క్రైస్తవులు రాజకీయ శక్తిగా మారి తమ ఓట్ల ద్వారా తమ నిజమైన ప్రజాప్రతినిధిని ఎన్నుకొని రాజ్యాధికారం పొందడం ద్వారా వారి అన్ని మౌలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. సమావేశంలో ఎస్‌జె ప్రార్ధనా మందిరం పాస్టర్ సహదేవ్ అధ్యక్షత వహించి దళిత క్రైస్తవుల సమస్యలను వివరించారు. ఈ సభలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అద్యక్షుడు న్యాయవాది రాయపూడి మణి, బాబు జగజ్జీవన్‌రామ్ కల్చరల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పచ్చిగళ్ళ దేవానందరావు, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నే యేసుదాసు, దళిత క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు రెవ. లార్డ్ వెస్లీ, మెట్రోక్యాపిటల్ పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ బి. రవిప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## పురోహితులకు సత్కారం



**మంగళగిరి, మార్చి 24, ప్రభాతవార్త :** స్థానిక శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని భగీరథ సేవా ట్రస్టు ,గంగా భగీరథ సగర సంఘం ఆధ్వర్యంలో 25 మంది పురోహితులను దుశ్శాలువాలతో సత్కరించి పంచాంగాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ పందేటి సాంబశివరావు ,పురోహితులు టి. శ్యామసుందర శాస్త్రి, నాయకులు నంగళం ప్రసాదు, శివపార్వతి, కర్నాటి శివసత్యనారాయణ, జుాటు ఏడుకొండలు, కటారి విష్ణుమూర్తి, గండికోట అచ్చయ్య, దుంపల సోములు, రెడ్డి వీరరాఘవ, నంధ్యాల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిపైకప్ప నిర్మాణానికి జవ్వాది కిరణ్‌చంద్ సాయం



**మంగళగిరి, మార్చి 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెదవడ్లపూడి గ్రామానికి చెందిన సయ్యద్ మస్తాన్‌బీ, స్థానిక కొత్తపాలెం చినకాలువ కట్టపై నివాసం ఉంటున్నారు. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి, అర్ధరాత్రి సమయంలో మస్తాన్‌బీ ఇంటిపై చెట్టు విరిగి పడి, రేకులు పగిలి ఇల్లు ధ్వంసమైంది. హోటల్లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్న మస్తాన్‌బీ కు వచ్చిన కష్టాన్ని తెలుసుకున్న రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్‌చంద్ వెంటనే స్పందించి మస్తాన్ బీ ఇంటికి పూర్తి మరమ్మత్తులు చేయించి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. కష్టం వచ్చిన వెంటనే స్పందిచి ఇంటికి పైకప్పుగా రేకులు వేయించి అండగా నిలిచిన జవ్వాది కిరణ్‌చంద్‌కు మస్తాన్ బీ మరియు స్థానికులు ధన్యవాదాలు తెలియజేశారు. నారా లోకేష్ సేవాస్ఫూర్తితో మస్తాన్‌బి కుటుంబానిన ఆదుకోవడం జరిగిందని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందని, గతంలోఇక్కడే రోడ్డు సమస్య ఉంటే లోకేష్ సహకారంతో గ్రావెల్‌రోడ్డు కూడా వేయించడం జరిందని కిరణ్ చంద్ తెలిపారు. మస్తాన్‌బీ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్, గ్రామమాజీ సర్పంచ్ చిట్టి బొమ్మ వెంకటేశ్వరరావు, గ్రామ తెలుగు యువత అధ్యక్షుడు ఎండి కరీముల్లా, షేక్ సెమివుల్లా, షేక్ నాగుల్, తదితరులు పాల్గొన్నారు.

## వాహన ప్రమాదాల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.మాలతి



**తెనాలి, మార్చి 24, ప్రభాత వార్త :** మోటారు వాహన ప్రమాదాల చట్టాల్లో చోటు చేసుకున్న సవరణల పట్ల ప్రజల్లో అవగాహన పెంచుకోవాలని 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ జి. మాలతి పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు తెనాలి మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మోటారు వాహన ప్రమాదాల చట్టంలో జరిగిన సవరణలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సు నుద్దేశించి మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్, 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి. మాలతి మాట్లాడుతూ మోటారు వాహన ప్రమాదాల కేసులో బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు త్వరితగతిన నష్టపరిహారం అందించడానికి సంబంధిత కేసులు సత్వర పరిష్కారానికి సుప్రీం కోర్టు నూతన మార్గదర్శకాలను, సివిల్ అప్పీల్ నెం.9323=2022 అనే కేసులో వెల్లడించినట్లు ఆమె తెలిపారు. మారుతున్న చట్టసవరణల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే క్రమంలోనే సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మందలపు వేణుగోపాలరావు, కె. చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాదులు ఎస్. రామకృష్ణ, సోలా శంకర్, మొవ్వా రంగారావు, షేక్ కాలేషా, ఒన్‌టౌన్, త్రీటౌన్ సిఐలు చంద్రశేఖరరావు, యు. శ్రీనివాసరావు, ఆర్టీసి డిపో మేనేజర్ రాజశేఖర్, ఎంవిఐ రాఘవరావు, భీమా సంస్థల న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో మెళకువులపై రైతులకు అవగాహన

**తెనాలి, మార్చి 24, ప్రభాత వార్త :** ప్రకృతి వ్యవసాయంలో మెళకువులపై రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో చుండూరు మండలం మోదుకూరు గ్రామంలోని రైతుల వ్యవసాయ భూముల్లో అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పిఎం, డిఎస్ యూనిట్ ఇన్‌చార్జి పుట్ల సువర్ణరావు ఆధ్వర్యంలో భూసారం పెంచేందుకు విత్తన గుళికల ప్రక్రియ ద్వారా 30రకాల విత్తనాలు జల్లే అంశంపై అవగాహన కల్పించారు. తద్వారా భూసారం పెంచడమే కాకుండా పంటకు చీడపీడల గురించి రక్షణ లభిస్తుందని, ప్రకృతి కాలుష్యాన్ని కూడా అరికడుతుందని తెలిపారు. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలని సువర్ణరావు కోరారు. ప్రకృతి వ్యవసాయంలో రసాయనిక పురుగుల మందుల అవసరం ఉండదన్నారు. డెమో ద్వారా విత్తన గుళికల నిర్వహణ అంశాన్ని ప్రదర్శించారు.

## నాటక కళాకారుడు నాగేశ్వరారవుకు ఎన్టీఆర్ పురస్కారం



**తెనాలి, మార్చి 24, ప్రభాత వార్త :** శక పురుషుని శత జయంతి మహోత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్‌లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో ప్రతి రోజు ఉచిత ఎన్టీఆర్ చిత్రాన్ని ప్రదర్శిస్తున్న క్రమంలో కెడి నెం.1 చిత్రాన్ని ప్రదర్శించారు. సత్కారాల పండుగలో భాగంగా ప్రముఖ రంగస్థల నటుడు దానబోయిన నాగేశ్వరరావుకు ఎన్టీఆర్ పురస్కారం అందజేశారు. పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు అమరావతి కాలనీకి చెందిన గోదా పద్మావతి సమేత వెంకటేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు దేవాభక్తుని ఉమామహేశ్వర రావు, తుమ్మల సత్యనారాయణ, వైఎల్ చౌదరి, శరణు వెంకటేశ్వరప్రసాద్, సిహెచ్ శ్రీనివాసరావులు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఈదర శ్రీనివాసరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, నల్లూరి శ్రీనివాస్, ఆరాధ్యుల ఆదినారాయణ, ముళ్ళపూడి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.





























BREZZA

E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP

**AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.:** (NELLORE) CALL: 9100776888. **NOVELTY REDDY & REDDY:** (BHIMAWARAM) CALL: 9948814222. **MITHRA AUTO:** CALL: 8297174444. **SANTOSH:** CALL: 9209094999. **VARUN:** CALL: 9885260333. **BHARGAVI:** (NELLORE) CALL: 9848074447. **JAYALAKSHMI:** (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. **REDDY & REDDY MOTORS:** (ELURU) CALL: 9133377574. **E-OUTLETS: VARUN:** (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. **MITHRA AUTO:** (MACHILIPATNAM) CALL: 8886063493. **JAYALAKSHMI:** (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. **BHARGAVI:** (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. **REDDY & REDDY:** (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only **Ex – Showroom Price Delhi.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14